ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ | fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-10-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 253, పేజీలు : 10+4 వెల : 6.50



ఆయిల్ కంపెనీలకు రూ. 22వేల కోట్ల ప్యాకేజి 5లో

శాశ్వత అధ్యక్ష పదవికోసం జిన్‌పింగ్ కలలు


# విద్యుత్ కొరత రానివ్వం



● ఇంధన శాఖపై సిఎం జగన్ సమీక్ష ● రూ. 95 వేల కోట్ల పెట్టుబడులతో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ● విశాఖ, కాకినాడ పోర్టుల వద్ద రూ. 20వేల కోట్లతో 'గ్రీన్' ఎనర్జీ ● విజయవాడ విటిపిఎస్ త్వరలో ప్రారంభం ● అప్పర్ సీలేరులో ప్రాజెక్టుల డిపిఆర్ పూర్తి

**విజయవాడ,అక్టోబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తుకు కొరత తలెత్తకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు అనుగుణంగా బొగ్గు నిల్వలకు ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆ దిశలో అధికారులకు ఆదేశాలు జారీ చేసామని తెలిపారు. విదేశీ బొగ్గు ధరలు మండిపోతున్న దృష్ట్యా దేశీయంగానే వీటిని సమకూర్చేకునేలా తగిన ప్రయత్నాలు అధికారులు చేయాలన్నారు. వేసవిలో విద్యుత్తు కోత సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్తు పంపిణీ అత్యంత పారదర్శకంగా, నాణ్యంగా, రైతులకు మేలుచేసేదిగా ఉండే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు పెట్టెందుకు కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. ఇప్పటికే రూ.20వేల కోట్లుకుపైగా వ్యయంతో ప్రాజెక్టులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు.

గ్రీన్ హైడ్రోజన్,గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు పెడతామని రెన్యూ కంపెనీ ప్రతిపాదనలు పంపిందన్నారు. విశాఖ పోర్టుల సమీపంలో ఈ ప్రాజెక్టల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. ఇంధన శాఖపై సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సమీక్షలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయాల అమలు ప్రగతిని అధికారులు ఆయనకు వివరించారు. విద్యుత్ డిమాండ్, కొనుగోళ్లు, మార్కెట్లో అందుబాటులో ఉన్న విద్యుత్తు వాటి ధరలు తదితర అంశాలపై డేటా అనలిటిక్స్ ఎస్ఎల్‌డీసీలో ఏర్పాటు చేసామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. విద్యుత్తు కొనుగోలు ఖర్చు తగ్గించుకునేందుకు ఇది చాలా ఉపయోగపడుతుందని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. కచ్చితమైన డిమాండ్‌ను తెలిపేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలి

≫2



బుధవారం తణుకులో అమరావతి అనుకూలవాదులు జరిపిన మహాప్రదర్శన దృశ్యం

# తణుకు ఉద్రిక్తం

అమరావతి మహాపాదయాత్రకు అనూహ్య స్పందన

మరోవైపు 3రాజధానులు ముద్దు అంటూ వైఎస్సార్సీ శ్రేణుల భారీ ప్లెక్సీలు

అమరావతి అనుకూల, వ్యతిరేక నినాదాల హోరు

**తణుకు, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాజధాని రైతులు మహాపాదయాత్ర మొక్కవోని దీక్షతో సాగుతోంది.. అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రైతులుచేపట్టిన మహాపాదయాత్ర బుదవారం 31వ రోజు తణుకు మండలం వేల్పూరు నుంచి ప్రారంభమైంది.. కాగా తణుకు నరేంద్ర కూడలికి చేరుకున్న పాదయాత్రకు స్థానికులు ఘనస్వాగతం పలికారు.. ఇదిలా ఉండా మరోవైపు వైఎస్సార్సీ నేతలు అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకునేందుకు విఫలయత్నంచేశారు. నరేంద్ర కూడలిలో

≫2

# జలదిగ్బంధంలో 'అనంత'



వర్షాల నేపథ్యంలో తాత్కాలిక పునరావాస కేంద్రాలు

కాలనీల్లోని ప్రజలందరూ పునరావాస కేంద్రాల్లోకి చేరుకోవాలి

రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

**అనంతపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త బ్యూరో:** జిల్లా కేంద్రం అయిన అనంతపురం వరద గుప్పిట్లో చిక్కుకుంది. అనంతపురం శివారు కాలనీల ప్రజలు జలదిగ్బంధంలో ఉండిపోయారు. నగరం నడిబొడ్డున ఉన్న మరువ వంక ఉధృతంగా ప్రవహిస్తోంది. మరువ వంక నిలువునా ఆక్రమనణలకి గురవటంతో వంక నీరు సరీగా వెళ్లకకు వంకకు అటు ఇటు ఉన్న రుద్రం పేట, చంద్రబాబు కొట్టాలు, రజకనగర్, 5, 6 వ రోడ్డు, రాజీవ్ కాలనీ తదితర కాలనీలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేపట్టేందుకు ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు శ్రీకారం చుట్టారు. కాగా.. భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో తాత్కాలిక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, కాలనీలోని ప్రజలందరూ పునరావాస కేంద్రాలలోకి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి హెచ్చరిక చేశారు. బుధవారం ఉదయం అనంతపురం రూరల్ మండలం, కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయితీలోని ఆదర్శనగర్, అనంతపురంపట్టణం, 47వ డివిజన్, రంగస్వామినగర్‌లో జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను, చేపడుతున్న సహాయక చర్యలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఇటీవల వర్షాలు భాగా కురిసిన నేపథ్యంలో ప్రత్యేకించి వంక ఆనుకుని ఉన్న కాలనీకి వర్షపు నీరుచేరి ఇళ్లల్లో ఐదు అడుగులపైకి నీరు చేరడం జరిగిందన్నారు. నిన్నటి అర్థరాత్రి ఒంటిగంట నుంచి పోలీసు, అగ్నిమాపక సిబ్బంది సహాయక బృందాలు, స్థానిక పంచాయితీ, రెవెన్యూ బృందాలు అందరూ కలిసి ముందుగా కాలనీలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడం జరిగిందన్నారు.

జాకీర్ కొట్టాల, ఆదర్శ కాలనీ రూరల్, పట్టణ ప్రాంతాల్లో కాలువ నీరు ఇళ్లల్లోకి రావడం జరిగిందన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత అధికారుల ద్వారా పాఠశాలల్లో, ఉన్నత పాఠశాలల్లో, ఫంక్షన్ హాళ్లలో తాత్కాలిక పురావాస కేంద్రాలలోకి చేరుకోవాలన్నారు. అక్కడ వారికి భోజన వసతి, బస చేసేందుకు వసతి ఏర్పాట్లు అన్నింటినీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ మండల జడ్పిటిసి చంద్రకుమార్; ఎంపిపి వరలక్ష్మి, స్థానిక సర్పంచు తేజశ్విని, ఆర్డిఒ మధుసూధన్, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, తహాశీల్దారు శ్రీధర్‌మూర్తి, ఫైర్, పోలీస్, రెవెన్యూ అధికారులు, ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**వర్షంలోనే కొనసాగిన పరిటాల సునీత, శ్రీరామ్‌ల పరామర్శ**

ఇష్టానుసారంగా వంకలు ఆక్రమించడం..వాటిపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం వల్లనే అనంతపురం రూరల్ పరిధిలోని పలు కాలనీలు నీట మునిగాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రుద్రంపేట వంక పొంగిపొర్లడంతో రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని సుందరయ్య

≫2



వికేంద్రీకరణతోనే ప్రాంతాల

# సర్వతోముఖాభివృద్ధి

న్యాయపరమైన చిక్కులు తొలగిన వెంటనే విశాఖ నుంచి పాలన

అమరావతి రైతుల అభివృద్ధిని కోరుకుంటున్నాం

విశాఖ గర్జనకు మా పూర్తి మద్దతు

ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్సీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

**విశాఖపట్నం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** వికేంద్రీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పష్టంచేశారు. వికేంద్రీకరణపై న్యాయపరమైన చిక్కులు తొలిగిన తక్షణం విశాఖ నుంచి పరిపాలనను ప్రారంభిస్తామని ఆయన వివరించారు. బుధవారం సాయంత్రం ప్రభుత్వ అతిథి గృహంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. విశాఖపట్నం, కర్నూల్‌తో పాటు అమరావతిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెస్తామని పేర్కొన్నారు. విశాఖ రాజధానిగా ఉండకూడదని, ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందకూడదన్న ఉద్దేశంతో ఈ ప్రాంతానికి దండయాత్రగా వస్తున్న రైతులకు శాంతియుత నిరసన తెలియజేయాలని ఈ ప్రాంత వాసులకు సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. అమరావతి శాసన రాజధానిగా వుంటుందని ఆ ప్రాంతాన్ని కూడా పూర్తిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. వికేంద్రీకరణకుమద్దతుగా నాన్‌పొలిటికల్ జెఎసిచేపడుతున్న కార్యక్రమాలకు తాము మద్దతు తెలియజేస్తు

≫2



ఎమ్మెల్సీ అనంతబాబుకు

# హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ,అక్టోబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనమండలి సభ్యుడు అనంతబాబుకు బుధవారం హైకోర్టులో చుక్కెదురైంది.తన వ్యక్తిగత డ్రైవరుగా పని చేసిన సుబ్రహ్మణం హత్యలో అనంతబాబు కీలక నిందితునిగా ఉన్నారు.ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఆయన తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు.అనంతబాబు అభ్యర్ధనను ఏపీ హైకోర్టు తిరస్కరించింది.తన కేసులో పోలీసులు నిబంధనలను అనుసరించి నిర్ణీత వ్యవధిలోగా చార్జిషీట్ పిటిషన్ వేయలేదని అనంతబాబు న్యాయవాది ద్వారా వాదించారు. పోలీసులు ఈ కేసులో అనంతబాబుపై చార్జీషీటు దాఖలను తగిన సమయంలోనే సమర్పించామని,అయితే సాంకేతిక కారణాలతో చార్జీషీటు తిప్పి పంపారని న్యాయస్థానానికి వివరించారు.ఇరు పక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు అనంతబాబు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

ఉత్తరాంధ్రకు 'బాబు'

# చేసిందేమీ లేదు..

విశాఖ ఉద్యమానికి అడ్డుపడొద్దు: మంత్రి గుడివాడ అమర్నాథ్



**విశాఖపట్నం(అల్లిపురం), అక్టోబరు 12, ప్రభాత వార్త:** ఉత్తరాంధ్ర ప్రాంతప్రజలు బాబుకు ఉపయోగపడ్డారు తప్ప, ఈ ప్రాంత ప్రజలకు చంద్రబాబు నాయుడు చేసిందేమీ లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. స్థానిక సర్క్యూట్ హౌస్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలు విశాఖను రాజధానిగా కోరుకోవడం లేదని పచ్చపార్టీ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎంత బాధ వచ్చినా బయటకు చెప్పుకోరని తమకు ఫలానాదికావలని కూడా కోరుకోరని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇక్కడ ప్రజల దుస్థితిని గమనించి ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేయడానికి విశాక పరిపాలన రాజధానిగా చేస్తున్నారని ఆయన అన్నారు. 14ఏళ్లపాటు ముఖ్యమంత్రి గా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర అభివృద్ధి మీద ఎప్పుడైనా దృష్టి సారించరా విద్యార్థులు ఉద్యోగాలు, మహిళలు తదితర వర్గాలు ఉద్యమస్ఫూర్తితో విశాఖ గర్జనకు మద్దతు తెలుపుతూ ఉంటే దాన్ని చూసి భయపడి ఉద్యమాన్ని పక్కదోవ పట్టించేందుకు చంద్రబాబునాయుడు తన అనుకూల మీడియాతో అబద్ధపు వార్తలు వండి వడ్డిస్తున్నారని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఆయన దినప్రతిక ప్రస్థానం విశాఖ నుంచి ప్రారంభమైందని అదే పత్రిక ఇప్పుడు విశాఖ అభివృద్ధి పై విషం కక్కుతోందని ఆయన అన్నారు. దీనితో ఏటం మరికొన్ని పత్రికలు కూడా ఉత్తరాంధ్ర ప్రగతికి మోకాలడ్డుతున్నాయని, దయచేసి ఈ పత్రికకులు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను దెబ్బ తీయవద్దని అమర్నాథ్ చేతులు జోడించి అభ్యర్థించారు. 14ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్ర బాబు ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పట్లేదు కానీ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలో ఏంచేశారని మమ్మల్ని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని అమర్‌నాథ్ అన్నారు. గడిచిన ఎన్నికల్లో విశాఖ ప్రజలు టిడిపికి మద్దతు తెలిపారని, ఆవిశ్వాసం కూడా లేకుండా ఆప్రాంత ప్రజల ఆకాంక్షలు దెబ్బ తీసేవిధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. దయ చేసి ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్లను హేళన చేయొద్దని చంద్రబాబుకి మంత్రి అమర్నాథ్ హితవు పలికారు. విశాఖ రాజధానిగా చేసే అంశంపై మా వాదనలు వినిపిస్తున్నాం మీ వాదనలు కూడా వినిడానికిసిద్ధంగా ఉన్నామని అమర్నాథ్ అన్నారు.






బుధవారం సిఎం జగన్‌తో భేటీ అయిన యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్

# సిఎం జగన్‌తో యుఎస్ కాన్సుల్ జనరల్ భేటీ

**విజయవాడ,అక్టోబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** యుఎస్ కాన్సుల్ జనరల్(హైదరాబాద్)గా ఇటీవల బాధ్యతలను చేపట్టిన జెన్నిఫర్‌లార్సన్ బుధవారం రాష్ట్రంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఆయన కార్యాలయంలో జెన్నిఫర్‌లార్సన్ కలుసుకున్నారు.ఏపీలో అమెరికన్ కాన్సర్ పరిశీరు బావుందని ముఖ్యమంత్రి జగన్‌తో జెన్నిఫర్‌లార్సన్ వ్యాఖ్యానించారు.కొత్త రాష్ట్రమైనా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కోవిడ్ మేనేజ్‌మెంట్ బాగా చేసారని ముఖ్యమంత్రి జగన్‌ను అభినందించారు. జిడిపి (గ్రోత్‌రేట్)లో నెంబర్‌వన్‌గా ఏపి నిలవడం హర్షణీయం అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయరంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని సిఎం జగన్ జెన్నిఫర్‌కు తెలిపారు.పెట్టుబడులకు ఏపీని వేదిక వాడుకోవాలని సీఎం జగన్ జెన్నిఫర్‌కు తెలిపారు.

# విద్యుత్ కొరత రానివ్వం

జెన్ విధానాన్ని ఉపయోగించుకుంటున్నామని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.గతంలో ఎంపిఈకు 4 నుంచి 5శాతం అంటే ఇప్పుడు రెండు శాతానికి తగ్గిందన్నారు.సీఎం జగన్ ఆదేశాల మేరకు ట్రాన్స్‌ఫార్మర్ పాడైన 24గంటల్లోపే ట్రాన్స్‌ఫార్మర్ పెడుతున్నామన్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.గడిచిన 90 రోజుల్లో 99.5శాతం ట్రాన్స్‌ఫార్మర్లను 24గంటల్లోపే రీప్లేస్ చేసామని అధికారులు తెలిపారు.అధికారులు అందించిన వివరాలతో సంతృప్తిని వ్యక్తం చేసిన సిఎం జగన్ ఈ నాటికి నూరుశాతం జరగాలన్నారు.సులియార్,మహానది కోల్‌బ్లాక్స్ నుంచి పూర్తి స్థాయిలో ప్రయోజనాలను పొందే దిశలో ఆలోచనలు చేయాలన్నారు.వ్యవసాయరంగంలో పంపు సెట్లకు మీటర్లను పెట్టేందుకు ఇప్పటికే 16,63,705 మంది రైతులు అంగీకరించారని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. రైతుల స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నందున వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. రైతులకు మీటర్లపై అధికారులు నిరంతర అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సిఎం జగన్ వ్యాఖ్యానించారు,దీని వలన కలుగుతున్న ప్రయోజనాలపై ఎప్పటికప్పుడు రైతులకు వివరాలను అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా విద్యుత్ పంపిణీ సంస్థలే మీటర్లను బిగిస్తాయన్నారు. వినియోగించుకున్న విద్యుత్తుకు అయ్యే ఖర్చును కూడా నేరుగా రైతుల ఖాతాల్లోకే పంపుతారన్నారు, దీని వల్ల విద్యుత్తు సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించడానికి వీలు చిక్కుతుందన్నారు. రాష్ట్రంలో జగనన్న కాలనీలు పూర్తయ్యే లోపుగానే విద్యుత్, మంచినీరు,డ్రైనేజీ సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన వారికి,ఎసైన్డ్ భూముల్లున్న వారికి కూడా ఏడాదికి ఎకరానికి రూ.30వేలు ప్రయోజనం కల్పించాలన్నారు. ప్రతి రెండేళ్లకు ఒక పర్యాయం 5శాతం పెంచి రైతులకు ప్రయోజనం కల్పిస్తామన్నారు. ఎన్టీపీసీ నుంచి కూడా గ్రీన్ ప్రాజెక్టు ఏర్పాట్లుకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. విశాఖ జిల్లా పూడిమడక సమీపంలో గ్రీన్ హైడ్రోజన్, ఇ-మిథనాల్, గ్రీన్ అమ్మోనియా, ఆఫ్‌షోర్ విండ పవర్, హైడ్రోజన్ ఆధారిత విద్యుత్తుకేంద్రాలపై రూ.95వేల కోట్లు పెట్టుబడుల పెడతా మన్న ప్రతిపాదనలు వచ్చాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.పోలవరం విద్యుత్తు ప్రాజెక్టుకు సంబంధించి సీఎం జగన్ అధికారులను పురోగతి నివేదికలు అడిగారు. పవర్ హౌస్‌లో కాంక్రీటు పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. అప్పర్ సీలేరులో 1350 మెగా వాట్ల ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ పూర్తయ్యిందన్నారు.ఈ సమ వేశంలో ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,ఏపీ జెన్‌కో ఎండీ బి.శ్రీధర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



బుధవారం గవర్నర్ హరిచందన్‌తో భేటీ అయిన యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్

# గవర్నర్‌తో భేటీ అయిన యుఎస్ కాన్సుల్ జనరల్

**విజయవాడ,అక్టోబర్ 12,ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ బుధవారం గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌తో భేటీ అయ్యారు. విజయవాడ రాజభవన్‌కు చేరుకున్న కాన్సులేట్ జనరల్ బృందానికి గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా స్వాగతం పలికారు. రాజ్ భవన్ దర్బార్ హాలులో దాదాపు అరగంటకు పైగా ఈ మర్యాద పూర్వక భేటీ జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతలు,రాష్ట్ర సాంఘిక,సామాజిక,రాజకీయ పరిస్థితులను వివరించారు. పర్యాటక రంగ పరంగా ఆంధ్రప్రదేశ్ పలు ఆకర్షణీయ ప్రదేశాలకు వేదికగా ఉందని, వాటిని సందర్శించాలని సూచించారు. అమరావతిలోని ఉండవల్లి గుహాలను వివిధ దేవాలయాలను గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం గురించి వివరించారు. భారతీయ విద్యార్థులు, యువత విద్యార్థన,ఉద్యోగ,వ్యాపార అవకాశాల కోసం అమెరికా వీసాల జారీ ప్రక్రియను సరళతరం చేసిందని ఈ సందర్భంగా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ గవర్నర్‌కు తెలిపారు. వీరి భేటీ నేపథ్యంలో అమెరికాను సందర్శించాల్సిందిగా జెన్నిఫర్ గవర్నర్‌ను ఆహ్వానించారు.

# స్వచ్ఛాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

## స్వచ్ఛ నగరాల కోసం అధికారులు అంకిత భావంతో పనిచేయాలి: మంత్రి ఆదిమూలపు



**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యంగా మనందరం పనిచేయాలని, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్వచ్ఛ నగరాల అభ్యున్నతిలో మన రాష్ట్రం మరింత ఖ్యాతి గడించేలా అధికారయంత్రాంగం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.. పురపాలక మరియు పట్టణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వ్యర్థాల నిర్వహణ-జాతీయ హరిత ట్రిబ్యునల్ దిశలపై రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థల కమిషన్లు, ఉన్నతాధికారులతో క్షేత్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి సురేష్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్)' కార్యక్రమం ప్రారంభించిన్నప్పటి నుంచి పురపాలక శాఖ వ్యర్థాల నిర్వహణతో కొత్త సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా లోకల్ బాడీలను ఏర్పాటు చేసి 2,253 చెత్త సేకరణ వాహనాలతో తడి,పొడి చెత్తను నిత్యం సేకరించటం జరుగుతుందన్నారు.. ప్రతి ఇంటికీ తడి, పొడి చెత్తను నిపేందుకు బుట్టలను పంపిణీ చేసి వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని తీసుకురాగలిగామ న్నారు.. డోర్ టు డోర్ చెత్త సేకరణలో నూరుశాతం లక్ష్యాలను చేరుకోవటం జరిగిందన్నారు.. తడి,పొడి చెత్తను వేరుచేయటంలో సఫలీకృతం కాగలిగామన్నారు.. వ్యర్థాలనిర్వహణలో జాతీయస్థాయిలో ఎపికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎపి పురపాలక శాఖ దక్కించుకుందన్నారు.. నగరాలు, పట్టణాల్లో పారి శుధ్య నిర్వహణపై ఎప్పటికపుడు దృశ్య మాధ్యమాల ద్వారా పర్యవేక్షణ జరుగుతోందన్నారు.. వాహనం చెత్త సేకరించినతదుపరి అది డంపింగ్ యార్డుకు చేరువరకు జిపిఎస్‌ద్వారా క్షేత్రస్థాయి పర్యవేక్షణద్వారా స్వచ్ఛ లక్ష్యాన్ని సాధించగలుగు తున్నా మన్నారు. జాతీయస్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు దక్కేలా అధికారులు మరింత కృషి చేయాలన్నారు.

# తణుకు ఉద్రిక్తం

రైతుల పాదయాత్రకు వ్యతిరేకంగా 3 రాజధానుల పేరుతో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అంతటితో ఆగకుండా సభ ఏర్పాటు చేసి నిరసన తెలుపుతూ గాల్లోకి నల్లబెల్లూరు ఎగురవేశారు. అమరావతి వద్దు.. 3 రాజధానులు ముద్దు. జైజగన్ అంటూ వైఎస్సార్సీ శ్రేణులు రోడ్డుకు ఒకవైపు నిల్చొని నినాదాలు చేశారు.

అంతేకాకుండా అమరావతి రైతులను రెచ్చగొట్టేలా కొందరు మహిళలు నిదానాలు చేశారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది.. పోలీసులు రక్షణ వలయంగా ఏర్పడి రోప్ సాయంతో వైకాపా శ్రేణులను నిలువరించారు.. నిరసనల మధ్య రైతుల పాదయాత్ర ఉండ్రాజవరం వైపు సాగింది.. పాదయాత్రకు సంఘీ భావంగా వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున రైతులు , ప్రజలు తరలిరాటంతో తణుకు పట్టణం ఒకింత జనసంద్రంగా మారింది.. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఒక దశలో అమరావతి మద్దతుదారులను పోలీసులు అడు కున్నారు.. పోలీసులు, మద్దతుదారులకు మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది..

ఇదిలా ఉండగా అమరావతి రైతుల మహాపాదయాత్ర టిడిపి, జనసేన, వామపక్షాలు, బిజెపి,కులసంఘాలు, రైతు సంఘాలు, వ్యాపారులు, ఉద్యోగుల నినాదాలతో సాగింది.. మండపాక గ్రామం మీదుగా నడిచి పైడిపర్రులో మధ్యాహ్నం భోజన విరామం తీసుకున్నారు.. అనంతరం తణుకు పట్టణంలో ప్రవేశించగానే అమరావతి రైతులకు అపూర్వ స్వాగతం లభించింది. భారీ అలంకరణలతో ర్యాలీలో మహిళలు నినాదాలతో హోరెత్తించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా పలువురు రైతుల మహాపాదయాత్రకు సంఘీభావం తెలిపారు. తణుకు మాజీ ఎమ్మెల్యే ఆర్మీల రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ పాదయాత్రకు ఎన్నో రకాల అవాంతరాలు కల్పించాలని అధికార పార్టీ నాయకులు ఎన్నో రకాల కుటిల ప్రయత్నాలు చేశారని అన్నారు.. ప్రజాభిమానం ముందు వన్నీ చిన్నబోయాయని అన్నారు. పాదయాత్ర చేసుకోవటానికి కోర్టు అనుమతించినా వ్యవస్థలపై గౌరవం లేని అధికార పార్టీకి అవేవీ పట్టవని, అందుకే పార్టీ శ్రేణులు మాత్రమే పాల్గొని గోబ్యాక్ అంటే నినాదాలు చేస్తున్నారని అన్నారు.

వారి వెనుక ప్రజలు లేరనే విషయం నిరసనలో పాల్గొన్నవారిని చూస్తే అర్థమవుతోందన్నారు. ఒక పక్క వైకాపా శ్రేణులు, గోబ్యాక్ అంటూ నినాదాలతో నల్లబెలూన్లతో అమరావతి పాదయాత్ర చేస్తున్న మహిళలకు నిరసన తెలుపుతూ నిలబడగా, వారి నినాదాలు ఏ మాత్రం పట్టించుకోకుండా అమరావతి మహా పాదయాత్ర మహిళలు జై అమరావతి అంటూ దగ్గరగా నినాదాలు చేయటంతో నరేంద్ర సెంటర్ ప్రాంగణం కేకలతో మార్మోగి పోయింది.. ఆరుమిల్లి వర్గీయులు జై అరుమిల్లి అని నినాదాలు చేస్తుంటే మాజీ ఎమ్మెల్యేయ రాధాకృష్ణ వారితో మాట్లాడుతూ, ప్రస్తుతం మనం విజయ యాత్ర చేసుకోవటం లేదని, అమరావతి మహిళలు ఎంతో బాధతోచేస్తున్న యాత్ర ఇది అన్నారు. మన విజయోత్సవాలు చేసుకునే రోజులు ముందున్నాయని అన్నారు. పాదయాత్రకు అడుగడుగునా నీరాజనాలతో ఆదరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అని అన్నారు. పాదయాత్రలో తెదేపా నేతలు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, కెఎస్ జవహర్, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరగుపల్లి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**13-10-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
చవితి రా.02-04; కృత్తిక సా.06-56
వర్జ్యం ఉ.06-18 ల 07-59
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 883994
2nd Prize Rs.7000/- 39609
3rd Prize Rs.3500/-
05600 07406 10395 37649 52587
63822 91517 91694 94308 96345
4th Prize Rs.200/-
0482 0584 1825 1896 2718 4777 5463
6089 7678 9954
5th Prize Rs.100/-
0783 2414 5017 6205 6238 6443 6552
7525 7777 9450
6th Prize Rs.50/-
0110 1731 3520 4717 5865 7608 8873
0393 1783 3680 4750 5885 7709 9170
0485 1991 3793 4757 6053 7744 9207
0524 2191 3799 4859 6116 7798 9239
0550 2308 3812 4946 6356 7822 9529
0663 2380 3873 5027 6438 7930 9634
0700 2466 3970 5106 6597 7962 9644
0714 2648 3973 5136 6630 8206 9657
0917 2687 4070 5213 6640 8249 9770
1000 2729 4228 5247 6944 8254 9917
1102 2739 4280 5250 7018 8395
1155 3128 4309 5510 7180 8398
1323 3143 4322 5740 7309 8496
1334 3237 4498 5762 7441 8663
1542 3397 4636 5814 7467 8822

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 327325
2nd Prize Rs.7000/- 27243
3rd Prize Rs.3500/-
21595 21744 24361 37808 53486
56733 61277 67480 68339 85635
4th Prize Rs.200/-
0262 0835 1043 2427 4002 4837 5673
6689 7339 8890
5th Prize Rs.100/-
1445 1553 2690 2878 3391 6779 8261
8475 9321 9895
6th Prize Rs.50/-
0100 2561 3747 5209 6978 8169 9309
0960 2697 3751 5300 7104 8294 9318
1003 3104 3780 5402 7132 8341 9444
1205 3113 3936 5476 7292 8450 9489
1251 3122 4208 5480 7302 8477 9659
1369 3130 4213 5651 7470 8606 9713
1429 3169 4276 5759 7510 8621 9762
1596 3182 4573 6168 7606 8635 9801
2021 3256 4594 6305 7643 8704 9848
2253 3287 4683 6520 7654 8832 9872
2419 3356 4756 6578 7712 8842
2420 3440 4915 6627 7747 8996
2456 3455 4975 6812 7856 9052
2473 3587 5039 6903 7931 9084
2537 3680 5144 6943 8083 9197

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 732988
2nd Prize Rs.7000/- 53907
3rd Prize Rs.3500/-
00930 07189 21021 22602 31938
36046 39442 41396 65263 67399
4th Prize Rs.200/-
0310 1574 2267 2460 4338 5030 5878
6014 7685 8514
5th Prize Rs.100/-
0389 0878 5628 6030 7331 7334 8376
8700 8836 9801
6th Prize Rs.50/-
0358 1425 2880 4939 6131 7300 8823
0414 1494 2958 4972 6187 7309 9115
0424 1515 3249 4984 6257 7318 9138
0427 1561 3455 5072 6274 7320 9499
0553 1665 3486 5119 6307 7426 9686
0605 1791 3494 5235 6466 7523 9699
0722 1827 3521 5399 6684 7593 9707
0808 2046 3559 5417 6701 7890 9765
0849 2055 3815 5495 6762 7937 9767
0906 2114 3872 5513 6818 7953 9969
0914 2402 3896 5618 6856 8001
0982 2406 3918 5756 6914 8035
1032 2437 4358 6045 6998 8261
1190 2676 4517 6075 7009 8471
1206 2740 4638 6130 7025 8556

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 615187
2nd Prize Rs.7000/- 77668
3rd Prize Rs.3500/-
01515 05799 21538 22859 28298
29414 31729 33818 54902 84340
4th Prize Rs.200/-
1827 2382 2535 2608 2668 3050 5487
6904 8977 9163
5th Prize Rs.100/-
1765 2700 3623 3821 5744 6249 6999
7607 8008 9866
6th Prize Rs.50/-
0096 1668 2903 4222 5492 7255 8628
0256 1748 2974 4316 5588 7275 8686
0299 1810 3018 4382 5613 7406 8904
0351 1887 3112 4418 5668 7544 8998
0377 1927 3116 4567 5809 7606 9190
0414 2015 3155 4575 6158 7667 9212
0422 2032 3219 4637 6222 7710 9555
0736 2281 3289 4718 6376 7727 9600
0777 2499 3373 4964 6432 7728 9769
0909 2569 3417 5145 6469 7870 9860
0980 2642 3579 5172 6561 7904
1119 2685 3605 5199 6856 8014
1164 2767 3921 5230 7000 8213
1274 2780 3985 5422 7134 8257
1327 2890 4005 5474 7248 8360

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 186249
2nd Prize Rs.7000/- 87441
3rd Prize Rs.3500/-
02084 09960 34268 48181 48586
53009 63188 77214 87326 91272
4th Prize Rs.200/-
2400 3392 3652 5377 5522 6369 7218
7580 8352 8447
5th Prize Rs.100/-
1446 2826 2878 5305 6274 6896 7292
8578 9036 9262
6th Prize Rs.50/-
0242 1506 2527 4499 5668 7380 8379
0267 1638 2679 4559 5673 7458 8796
0268 1731 2777 4592 5687 7515 8960
0341 1772 2873 4652 5711 7717 9043
0713 1895 3221 4816 6228 7747 9082
0803 1936 3400 4859 6340 7870 9329
0841 1943 3472 4883 6371 7925 9470
0852 1973 3481 4975 6384 7975 9635
0883 2035 3556 5025 6708 8040 9719
0948 2069 3609 5150 6822 8056 9825
1041 2079 3681 5225 6901 8104
1051 2203 4077 5355 7000 8122
1090 2375 4081 5562 7018 8154
1254 2388 4296 5647 7161 8182
1268 2476 4470 5650 7217 8370

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 465316
2nd Prize Rs.7000/- 83600
3rd Prize Rs.3500/-
14609 17161 23023 24726 26953
53544 62254 67285 72216 94270
4th Prize Rs.200/-
1798 2022 4060 4268 4426 4897 5667
6793 8116 8162
5th Prize Rs.100/-
0230 1889 3699 3714 3984 4252 4476
5488 7815 7995
6th Prize Rs.50/-
0169 2007 3251 5579 6950 8660 9391
0195 2028 3254 5602 6988 8662 9413
0327 2106 3352 5750 7086 8672 9453
0413 2161 3663 5874 7102 8915 9461
0730 2294 3766 5938 7226 8916 9623
0735 2304 3788 5953 7402 8974 9726
0742 2498 3808 5983 7494 9029 9797
0827 2822 4208 6573 7526 9123 9807
1051 2864 4421 6581 7529 9184 9858
1184 2926 4568 6644 7713 9230 9966
1298 2986 4577 6716 7820 9232
1392 3022 5231 6739 7871 9301
1450 3051 5357 6751 8159 9331
1882 3076 5430 6810 8429 9337
1953 3179 5506 6900 8601 9343

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 842213
2nd Prize Rs.7000/- 55909
3rd Prize Rs.3500/-
03875 06801 12862 20912 27321
29404 67808 89296 94930 95495
4th Prize Rs.200/-
0178 0193 1462 4281 5318 5703 6487
7245 7271 7443
5th Prize Rs.100/-
0676 0722 0826 4182 6053 6491 7661
8442 9051 9753
6th Prize Rs.50/-
0000 2040 3421 4636 6709 8034 9505
0111 2132 3546 4778 7013 8108 9645
0277 2181 3563 5133 7077 8180 9654
0479 2182 3564 5344 7273 8181 9666
0510 2220 3656 5354 7337 8331 9691
0543 2260 3763 5391 7461 8391 9694
0894 2417 3783 5748 7463 8434 9708
0927 2444 3792 5898 7505 8898 9731
0955 2608 3931 6035 7557 8946 9783
0992 2707 4021 6099 7748 8976 9865
1065 2874 4255 6348 7905 9035
1100 3092 4283 6368 7909 9313
1459 3099 4405 6389 7922 9406
1559 3166 4418 6393 7947 9419
1736 3408 4509 6433 7988 9457

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 528520
2nd Prize Rs.7000/- 41711
3rd Prize Rs.3500/-
13879 18443 23949 28317 41109
47790 53113 76627 87862 97223
4th Prize Rs.200/-
0128 0896 2533 5345 5828 5932 7487
7884 8574 9761
5th Prize Rs.100/-
0664 3338 4385 5215 5306 5926 7595
8196 8368 8397
6th Prize Rs.50/-
0026 1166 3230 4985 6388 7941 8910
0056 1458 3339 5010 6452 7978 9319
0076 1548 3374 5126 6613 8025 9427
0114 1573 3405 5154 6772 8027 9527
0225 1576 3453 5159 7005 8056 9572
0430 1679 3502 5160 7007 8101 9599
0447 1749 3547 5485 7363 8149 9868
0475 1881 3808 5720 7592 8163 9965
0498 2028 3976 5827 7706 8188 9975
0583 2499 4044 5839 7766 8382 9989
0599 2514 4092 5988 7786 8504
0932 2522 4686 6002 7846 8589
0986 2739 4847 6105 7847 8667
1073 2748 4916 6123 7849 8790
1145 2940 4959 6321 7866 8804

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 174931
2nd Prize Rs.7000/- 85845
3rd Prize Rs.3500/-
05164 09856 10324 30300 36890
46993 55257 65552 66468 79564
4th Prize Rs.200/-
0770 3888 4790 5987 7448 8356 8584
8724 9310 9937
5th Prize Rs.100/-
2532 3370 3455 5635 7751 8300 8433
8729 9022 9568
6th Prize Rs.50/-
0274 1309 2564 4570 6127 7730 8883
0389 1332 2610 4784 6267 7736 8981
0512 1373 2927 4932 6427 7876 9008
0540 1396 2964 5055 6533 7981 9214
0629 1545 3007 5068 6534 8260 9246
0650 1784 3017 5087 6559 8311 9728
0827 1859 3171 5203 7103 8379 9767
0852 2052 3348 5243 7250 8458 9813
0862 2094 3392 5416 7452 8608 9830
0906 2259 3652 5601 7473 8618 9910
0977 2290 3833 5671 7486 8712
0998 2297 3981 5748 7509 8741
1026 2388 4084 5908 7614 8794
1051 2454 4332 5984 7618 8802
1177 2555 4473 6104 7678 8858

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 943646
2nd Prize Rs.7000/- 54263
3rd Prize Rs.3500/-
05176 22076 27113 35507 40402
43135 45419 69159 78459 92836
4th Prize Rs.200/-
0252 0445 1703 5828 6507 7121 8966
9040 9462 9996
5th Prize Rs.100/-
0341 0770 2908 3605 3610 3680 6892
6916 8202 9466
6th Prize Rs.50/-
0142 1793 3523 4353 5359 7769 9002
0274 2161 3562 4406 5514 7812 9035
0317 2260 3579 4417 5632 7883 9160
0382 2444 3598 4569 5709 8259 9512
0451 2531 3600 4700 5729 8306 9653
0507 2661 3708 4704 6211 8308 9714
0553 2690 3745 4733 6373 8420 9787
0787 3007 3929 4815 6463 8545 9870
0819 3049 4061 4816 6686 8597 9897
1212 3119 4080 4935 6801 8736 9917
1277 3181 4104 4938 7192 8822
1488 3296 4219 4976 7212 8826
1594 3306 4280 5200 7331 8840
1599 3396 4286 5253 7340 8925
1624 3511 4287 5332 7733 8939

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:12/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 728802
2nd Prize Rs.7000/- 63850
3rd Prize Rs.3500/-
17312 28721 39639 41829 52106
52803 63248 74446 85149 96549
4th Prize Rs.200/-
0356 1778 2961 7093 7201 7350 8128
8247 8284 8711
5th Prize Rs.100/-
0487 1511 2828 3418 3836 5419 6312
7089 8931 9132
6th Prize Rs.50/-
0387 2075 3568 5213 6103 7655 9531
0408 2274 3654 5235 6243 7771 9563
0440 2350 3715 5244 6318 8000 9596
0592 2488 3844 5255 6428 8042 9603
0980 2523 4098 5375 6599 8050 9626
1134 2552 4305 5397 6616 8230 9637
1336 2730 4311 5411 6704 8305 9682
1357 2839 4410 5430 6715 8495 9834
1358 2864 4526 5452 6848 8850 9843
1419 3073 4537 5831 6953 8935 9900
1606 3101 4610 5863 6973 9076
1616 3300 4672 5913 7184 9187
1673 3364 4813 6036 7194 9225
1835 3490 4837 6038 7302 9287
1862 3504 4933 6081 7360 9474

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 527467
2nd Prize Rs.7000/- 49150
3rd Prize Rs.3500/-
16929 27204 38607 49781 51462
62484 73743 84359 84744 95619
4th Prize Rs.200/-
0601 2118 2418 5285 5883 7214 7794
8077 9044 9512
5th Prize Rs.100/-
0217 0728 2252 2881 2989 4254 5946
6316 7440 9893
6th Prize Rs.50/-
0015 1880 3169 4582 5895 7454 8608
0022 1891 3284 4748 5956 7570 8641
0085 1972 3302 4772 6050 7655 8885
0093 2164 3314 4893 6173 7677 8968
0354 2446 3405 4938 6196 7707 9148
0452 2453 3516 4986 6207 7780 9488
0544 2478 3517 5187 6281 8043 9531
0612 2678 3617 5264 6322 8154 9535
0615 2691 3775 5274 6331 8194 9701
0764 2768 4028 5554 6341 8241 9776
1172 2862 4162 5644 6893 8262
1217 2872 4519 5646 7140 8374
1271 2946 4561 5685 7176 8387
1285 2979 4570 5724 7415 8412
1453 3060 4573 5871 7446 8484

# సర్వతోముఖాభివృద్ధి

న్నామన్నారు. జెఎసి ఏ కార్యక్రమం చేపట్టినా... తాము భాగస్వామ్యమవుతామని వివరించారు. జెఎసి ముఖ్యనాయకులతో గురువారం సమావేశమవుతామని ఆయన చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజలు తమను నమ్మారని, అందువలన విశాఖ గర్జన విజయవంతమయ్యే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పారిశ్రామిక అభివృద్ధి చేశాం కబట్టి, ఈ ప్రాంత ప్రజల మద్దతును తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. అమరావతిపై కొంతమంది ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నారో ప్రజలు ఇప్పటికే గమనించారని వివరించారు. ఐదేళ్ళ పాటు అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడు అమరావతిలో శాశ్వత రాజధానిని నిర్మించలేకపోయారని, ఆర్థిక వనరులను కూడా సక్రమంగా వినియోగించుకోలేకపో యారని వివరించారు. తాత్కాలికమంటూ ఐదేళ్లూ కూడా టిడిపి కాలాయాపన చేసిందన్నారు.

# మరో రూ.500 కోట్లు అప్పు చేసిన ఎపి సర్కార్

**విజయవాడ,అక్టోబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకులో జరిగే సెక్యూరిటీ బాండ్ల వేలానికి హాజరవుతూ రుణాలు సేకరిస్తున్న ఏపీ సర్కారు ఈ మంగళవారంకూడా సెక్యూరిటీ బాండ్ల వేలానికి హాజరైంది. ఈ దఫా రూ.500 కోట్ల రుణాన్ని ఎపి ప్రభుత్వం సేకరించింది. 18 ఏళ్ల కాలానికి 7.85 శాతం వడ్డీకి రాష్ట్ర ప్రభుత్వం ఈరుణాన్ని సేకరించింది. తాజా రుణంతో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.52.108 కోట్ల రుణం తీసుకున్నట్లైంది. కేంద్రం నిర్ధేశించిన ఎఫ్‌ఆర్‌బిఎం పరిధిని ఇప్పటికే దాటేసిన ఏపీ తాజాగా మరింత రుణం తీసుకోవడం జరిగింది.


# జలదిగ్బంధంలో 'అనంత'



భారీ వర్షంలోనే ముంపు ప్రాంతాల ప్రజలను పరామర్శిస్తున్న పరిటీల సునీత, శ్రీరామ్‌లు

కాలనీ, జాకీర్ కొట్టాలు, దండోరా కాలనీ, ఆదర్శనగర్, బిఎన్ఆర్ కాలనీ, గొడుగు ముత్యాలప్ప కాలనీ తదితర ప్రాంతాల్లోని నివాస గృహాలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత హైదరాబాద్ నుంచి హుటాహుటిన అనంతపురం వచ్చారు. పరిటాల శ్రీరామ్‌తోపాటు పలువురు స్థానిక నాయకులతో కలిసి కాలనీల్లో పర్యటించి బాధితుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి ఒంటి గంట నుంచి నీరు ఇళ్లల్లోకి వచ్చి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం గడిపామని బాధతులు వాపోయారు. విద్యుత్ సరఫరా లేక ఇళ్లలోని వస్తువులన్నీ తడిచిపోయాయని, ఆకలితో ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఉదయం నుంచి టిడిపి శ్రేణులు పై కాలనీలో ఆహారాన్ని సరఫరా చేశారని సునీత, శ్రీరామ్‌లకు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులను పరామర్శిస్తుండగానే భారీ వర్షంకురిసింది. తడుస్తూనే తమ పర్యటన కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇక్కడ బాధితుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. రాత్రి నుంచి నిద్రాహారాలు మాని బిక్కుబిక్కుమంటూ గడిపారన్నారు. మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితిపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు సాయం అందించాలన్నారు. తక్షణమే కాలువకు అడ్డంకిగా ఉన్న పొదలని తొలగించి నీరు కిందికి సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఎసిఎఫ్‌ఐ ఎపి చైర్మన్‌గా లక్ష్మీవరప్రసాద్



**విజయవాడ, అక్టోబరు 12, ప్రభాతవార్త :** యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఎపి స్టేట్ విజిలెన్స్ అండ్ క్రైమ్ చైర్మన్‌గా లక్ష్మీ వరప్రసాద్ ఎన్నికైనట్లు ఏపి ప్రెసిడెంట్ షేక్ రాజిక్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా లక్ష్మీవర ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోనే కరప్షన్ ఫీల్డ్‌లో ఎసిఎఫ్ఐ నెం.1గా నిలిచిందని, దేశాభివృద్ధికి ఆటంకంగా మారుతున్న అవినీతి భూతాన్ని పారద్రోలేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎవరైనా అవినీతి పాల్పడుతున్నారని తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామ న్నారు. తనపై నమ్మకంతో ఏపి చైర్మన్ ఇచ్చినందుకు ఏపి ప్రెసిడెంట్ షేక్ రాజిక్, నేషనల్ ప్రెసిడెంట్ నరేందర్ ఆరోరా'లకు కృతజ్ఞతలు తెలిపారు.

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధన లాభ సూచనలున్నాయి.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. ప్రయాణ సూచన.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయం అమలు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**కన్య:** ధార్మిక చింతన అలవడుతుంది. ప్రారంభించిన పనులు వాయిదా పడతాయి.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. దేశాంతర ప్రయాణం చేస్తారు. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారస్తులకు సామాన్యం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**ధనుస్సు:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** విద్యార్థులకు విదేశీ ప్రయాణ సూచనలున్నాయి. పనివత్తిడి అధికం.

**కుంభం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**మీనం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 62.78 కోట్లు
మరణాలు-65.64 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2135
మరణాలు - 9

**తెలంగాణలో**
తాజా కేసులు- 83
మృతులు -0

# 'నిఘా' నీడలో తిరుమల ఘాట్‌రోడ్లు

## అలిపిరి నుంచి జిఎన్‌సి వరకు త్వరలో సిసికెమెరాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజురోజుకూ రెట్టింపవుతున్న భక్తుల సంఖ్య....ఏడుకొండల వెంకన్న ఆలయానికి కల్పించాల్సిన మరింత అదనపు భద్రత వెరసి ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన హిందూ దేవాలయం, శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండకు ఉన్న ప్రధాన ఘాట్‌రోడ్లను నిఘానీడ క్రిందకు తీసుకువచ్చే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటోంది. ఇందుకు అవసరమైన మేరకు రెండు, మొదటి ఘాట్‌రోడ్లపై నిఘానేత్రాలను ఏర్పాటుచేయడానికి చూస్తున్నారు. ఘాట్‌రోడ్లు రెండూ కూడా అటవీప్రాంతం నడుమన ఉండటం... ఈ రోడ్లపై నిత్యం రాకపోకలు సాగించే వాహనాల కదలికలతోబాటు భక్తుల భద్రతకు మరింత ప్రాధాన్యతనిచ్చేందుకు చర్చసాగుతోంది. ఘాట్ రోడ్లపై ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా.. వన్యప్రాణులు రోడ్లపైకి వచ్చినా వెంటనే గుర్తించి కనుక్కోవడానికి సులభమవుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఘాట్‌రోడ్లపై సిసికెమెరాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తూ టిటిడి నిఘాభద్రత విభాగం నివేదికలు సిద్ధంచేసింది. ఈ విషయంగా ఇటీవల ముగిసిన వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్సవాల ముందు సివిఎస్‌ఓ నరసింహాకిశోర్ ఘాట్‌రోడ్లను కూడా నిఘానీడలోనికి తీసుకువస్తామని సూచాయప్రాయంగా ప్రకటించారు. ఇప్పటికే తిరుమలక్షేత్రం ప్రాధాన్యత, భద్రత దృష్ట్యా మూడంచెల తనిఖీలు నిరంతరాయంగా జరుగుతోంది. దేవదేవుడు కొలువైన తిరుమలేశుని ఆలయంతో బాటు పరిసరాలు 24గంటలూ ప్రత్యేక భద్రత బలగాలు, ఆక్టోపస్, ఏపిఎస్‌పి,ఎస్‌పిఎఫ్ బలగాలు డేగకళ్లతో నిఘాను పర్యవేక్షిస్తున్నాయి. వీరితోబాటు అధునాతన నిఘా నేత్రాలు కూడా తిరుమల కొండంతా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు కేంద్ర కమాండ్ కంట్రోల్‌కు సమాచారం అందిస్తోంది.

వీటిని పరిశీలించేందుకు ఈకేంద్రంలో సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినా, నేరస్థులు తచ్చాడినా, ఆలయం లోపల, వెలుపల పరిసరాల్లో మరింత నిశితంగా గమనిస్తుంటాయి.అయినా తిరుమల భద్రతను మరింత బలోపేతం చేసి అనుక్షణం అప్రమత్తంగా వుండేందుకు తిరుపతి అలిపిరి వద్ద సప్తగిరి తనిఖీ కేంద్రంలో నిశిత తనిఖీలు చేస్తుంటారు.

ఆ తరువాత తిరుమల ఆలయంలోనికి ప్రవేశించే ముందు వైకుంఠమ్ 1 క్యాకాంప్లెక్స్ క్యూలైన్లలో, వైకుంఠమ్ 2 క్యాకాంప్లెక్స్ క్యూలైన్‌లోనికి ప్రవేశించే ముందు భక్తులను భద్రత సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుంది. ఇప్పటికే కలియుగవైకుంఠమ్ తిరుమల పుణ్యక్షేత్రంలో అటు లక్షలాదిమంది భక్తుల భద్రత, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ రక్షణ అంశాలకు సంబంధించి 1,679 సిసికెమెరాలు అందుబటులో ఉన్నాయి. వీటిద్వారా తిరుమలకొండపై నలుమూలలా నిఘా గమనిస్తూ పర్యవేక్షణ ఉంది. తరచూ ఆలయంలోపల హుండీ ప్రాంతం, ఆలయం వెలుపల దొంగలు, ఇతరత్రా కార్యకలాపాలకు సంబంధించి నిఘానేత్రాలు పసిగట్టి పోలీసులకు పట్టిస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.

**ఘాట్‌రోడ్లపై అవసరం ఎంతైనా..**

ప్రపంచనలుమూలల నుంచి ఏడుకొండల వెంకన్న దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతోంది. రెండేళ్ల ముందు వరకు రోజుకు సరాసరి 70వేలమంది వరకు వచ్చిన భక్తులు గత రెండు నెలలుగా ఏకంగాలక్షపైగానే చేరుతున్నారు. వస్తున్న భక్తులకు భద్రత, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పన తదితర వాటిపై టిటిడి అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత సామాన్యభక్తులకు దర్శనం, వసతి మరింత సులభతరం చేస్తున్నారు. ఇదే సమయంలో తిరుమల ఘాట్‌రోడ్లపై నిఘాను మరింత నిశితంగా పర్యవేక్షించేందుకు ఆలోచన చేస్తున్నారు.

ఇప్పటికే తిరుమలకు నిత్యం వస్తున్న విఐపిలతోబాటు వివిఐపిల పర్యటన సమయంలో భద్రత బలగాలు తుపాకులతో, తనఖీ పరికరాలతో ఘాట్‌రోడ్లను జల్లెడ పడుతుంటాయి. కొన్ని సందర్భాల్లో భారీ వర్షాలు కురిసినా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తనిఖీలు ఆగవు. ఈ నేపథ్యంలో ఇరువైపులా 18 కిలోమీటర్ల దూరం ఉన్న తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌రోడ్డు, తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌రోడ్డులపై అధునాతన సిసికెమెరాలు ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఏ మేరకు కెమెరాలు అవసరమవుతాయి, ఎంతదూరంలో ఈ కెమెరాలు అమర్చాలి, కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం, దాతల నుంచి సహకారం వంటి అన్ని కోణాల్లో యోచనచేస్తున్నారు. రానున్న పాలకమండలి సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఆచరణలోకి తీసుకురావాలని టిటిడి అధికారులు అభిప్రాయంతో ఉన్నారు. ఇది సఫలీకృతమైతే ఘాట్‌రోడ్లపై నిఘా మరింత పెంచేదిశగా అడుగులుపడతాయి.



కాణిపాకం ఆలయానికి వెండి బిందెలను విరాళంగా అందజేస్తున్న దాతలు

## కాణిపాకం ఆలయానికి రెండు వెండి బిందెలు విరాళం

**కాణిపాకం, అక్టోబరు 12 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయానికి ఓ భక్తుడు బుధవారం రెండు వెండి బిందెలను విరాళంగా అందజేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన రామాల పెద్ద అంకయ్య అనే భక్తుడు సుమారు రెండు కిలోల వెండితో 1.50 లక్షల వ్యయంతో ప్రత్యేకంగా తయారు చేయించిన రెండు బిందెలను ఆలయానికి అందజేశారు. వీటిని దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఏఅఈఓ విద్యాసాగర్‌రెడ్డికి అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్య క్రమంలో ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## తిరుమలలో బయోగ్యాస్‌ప్లాంట్

### త్వరలో ఏర్పాటుకు ఐఓసిఎల్‌తో ఎంఒయు



**తిరుమల,అక్టోబరు 12ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో నిత్యంపోగయ్యే తడి,పొడి చెత్తలో తడిచెత్తనుంచి బయోగ్యాస్ ఉత్పత్తి చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు ఇప్పటికే పాలకమండలి అనుమతితో సిద్ధంచేసిన ప్రణాళికలను అమలుచేసేందుకు తాజాగా బుధవారం టిటిడి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసిఎల్)తో పరస్పరం ఒప్పందం కుదుర్చుకున్నారు. తిరుమల అన్నమయ్యభవనంలో ఉదయం టిటిడి ఎస్‌ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి,ఐఓసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. స్వచ్ఛతిరుమలలో భాగంగా టిటిడి పాలకమండలి ఐఓసిఎల్ సహకారంతో తడిచెత్తద్వారా బయోగ్యాస్‌ప్లాంట్ ఏర్పాటుచేసే దిశగా అడుగులేస్తోంది. టిటిడి 6కోట్ల రూపాయలు, ఐఓసిఎల్ 6కోట్ల రూపాయలు మొత్తం 12కోట్లతో రెండు ఎకరాల విస్తీర్ణంలో తిరుమలలో ప్లాంట్‌ను ఏర్పాటుచేయనున్నారు. ప్రతిరోజూ 35టన్నుల వ్యర్థాలను ఇందుకోసం వినియోగించనున్నారు. తిరుమలలో రోజుకు 3.5.నుండి 4.5మెట్రిక్ టన్నుల వరకు గ్యాస్ అవసరం కాగా, 1.6మెట్రిక్‌టన్నుల గ్యాస్ ఈ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అవుతుంది. దీన్ని అన్నప్రసాదాల తయారీ కేంద్రంలో వినియోగించాలని నిర్ణయించారు. ఈ ఒప్పంద సమావేశంలో ఓఎన్‌జిసి సిజిఎం సూర్యనారాయణరాజు, జిఎం సుబ్రమణ్యం, టిటిడి ఇఇ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన తిరుమల కొండ

### వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,అక్టోబరు 12 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో పెరటాసిమాసం భక్తుల రద్దీ విపరీతంగా కొనసాగుతోంది. మూడవశనివారం పూర్తయినా సాధారణరోజుల్లో కూడా కలియుగ వైకుంఠం తిరుమల బుధవారం ఉదయానికి భక్త జనసంద్రంగా మారింది. వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనం కోసం 80వేలమంది భక్తులు కొండపై ఉన్నారు. ఈ రద్దీ సాయంత్రానికి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు క్యూలైన్లు నారాయణగిరి ఉద్యానవనాలు దాటింది. సాయంత్రం వరకు 53వేలమంది భక్తులకు సర్వదర్శనంలో మహాలఘు దర్శనం చేయించారు.

## విశాఖపై కాలకూట విషం చిమ్ముతున్నారు: ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించినప్పటి నుంచి తెలుగుదేశం అధినేత చంద్రబాబు, కులమీడియా కాలకూట విషం చిమ్ముతున్నారని వైఎస్‌ఆర్‌సిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మండిపడ్డారు. పలు అంశాలపై ఆయన సోషల్ మీడియా వేదికగా బుధవారం స్పందించారు. తెలుగుదేశం పార్టీ అనుకుల మీడియా విశాఖ నగరం సముద్రపు కోతకు గురై అదృశ్యం అవుతుందని ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖ నగరంలో భూ ఆక్రమణలంటూ పెయిడ్ ఆర్టిస్టులతో కొత్త కథలు చెబుతోందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.

చంద్రబాబు ఉత్తరాంధ్ర అభివృద్ధి కాకుడదని కేవలం ఆ అమరావతి 24 గ్రామాలే అభివృద్ధి చెందాలని బలంగా కోరుకుంటున్నారని చెప్పారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఆయన అనుకూల మీడియా ఒక అబద్ధాన్ని వెయిసార్లు చెప్పినా అబద్ధమే కాని, అని నిజం ఎప్పటికీ కాదని అన్నారు. అలా ఒక అబద్ధం నిజమౌతుందని అనుకోవడం ఒక భ్రమ అని అన్నారు. ఆ భ్రమలో బతికిన వారికి ఏమైందో చరిత్ర చెబుతోందని అన్నారు. అసలు చరిత్రనే నిషేదిద్దామని అనుకునే వారికి ఒక అర్థం కాదు అంటూ జర్మన్ హిట్లర్, జోసెఫ్ గ్లోబల్స్ ఫోటోల పక్కన చంద్రబాబు ఆయన అనుకుల మీడియా ఫోటోలను పోస్టు చేశారు.

**అవినీతి పరుల గుండెల్లో 14400...**

అనినీతిపై సులభంగా ఫిర్యాదు చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన 14400 మొబైల్ యాప్ విజయవంతమైందని చెప్పారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎసిబి అధికారులు నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ యాప్ ద్వారా 88శాతం ఫిర్యాదులను ఎసిబి పరిష్కరించిందని తెలిపారు. అలాగే కాల్ సెంటర్ ద్వారా 94శాతం ఫిర్యాదులను పరిష్కరించిం దని పేర్కొన్నారు.

## హైకోర్టుకు హాజరైన సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ



**విజయవాడ,అక్టోబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసిన సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ బుధవారం కేసు విచారణకు స్వయంగా న్యాయస్థానానికి హాజరయ్యారు.ఇప్పటికే ఈ పిటిషన్‌పై పలు పర్యాయాలు హైకోర్టు విచారించింది.లక్ష్మీనారాయణ విశాఖ ఉక్కు ఆస్తుల విలువపై కేంద్రం విడుదల చేసిన ప్రకటన తప్పులమయమని హైకోర్టుకు వివరించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ విలువ రూ.55వే కోట్లు ఉంటుందని కేంద్రం ప్రకటించిందని, వాస్తవానికి మార్కెట్ ధరను అనుసరించి ప్లాంట్ విలువ రూ.60వేల కోట్లుపైగానే ఉంటుందని లక్ష్మీనారాయణ హైకోర్టుకు వివరించారు.విశాఖ ఉక్కుకు కేంద్రం కేవలం రూ.5వేల కోట్లు వరకు సాయం చేస్తే చాలునన్నారు.వీటితో సంస్థ కష్టాల నుంచి బయటపడుతుందన్నారు.లక్ష్మీనారాయణ వాదనలను విన్న హైకోర్టు కేంద్రం తరుపున విచారణకు హాజరైన న్యాయవాదిని కౌంటర్ దాఖలు గురించి ప్రశ్నించింది.కౌంటన్ దాఖలకు కొంత గడువు కావాలని కేంద్రం తరుపు న్యాయవాది హైకోర్టుకు విజ్ఞప్తి చేసారు.దాంతో కేసు విచారణను హైకోర్టు 4 వారాలు వాయిదా వేసింది.

# మూడు రాజధానుల కుట్రతో ప్రాంతీయ చిచ్చు

## అభివృద్ధి వికేంద్రీకరణ అంటే జగన్‌రెడ్డికి అర్థం తెలుసా?: అచ్చెన్నాయుడు

**మంగళగిరి, అక్టోబరు 12, ప్రభాతవార్త :** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి అంగీకారం తెలిపిన జగన్‌రెడ్డి..పచ్చి అబద్ధాలతో ప్రజల్ని మోసం చేసి అధికారంలోనికి వచ్చాక అమరావతి కట్టే సత్తా లేక,కడితే చంద్రబాబుకు పేరొస్తుందనే కక్షతో మూడు ముక్కల ఆటతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఏపి టిడిపి అధ్యక్షులు పించారపచ్చని నాయుడు విమర్శించారు. శివరామకృష్ణన్ నివేదికను వక్రీకరిస్తుందన్నారు.నారాయణ కమీటిపై విమర్శలు చేస్తున్నారన్నారు.శివరామకృష్ణన్ కమిటీకి 52శాతం మంది విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని ఏర్పాటుకు అంగీకారం తెలిపారని,ఆ నివేదిక ప్రకారమే తెలుగుదేశం ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిందని చెప్పారు.రాజధాని నిర్మాణానికి సంబంధించి విధి విధానాలు రూపొందించేందుకు ఏర్పాటు చేసిన నారాయణ కమిటీ గురించి కనీస అవగాహన లేకుండా మంత్రులు అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని



అన్నారు.రాజధానిగా అమరావతి నిర్మాణానికి మద్దతిస్తున్నట్లు జగన్ అసెంబ్లీలో ఏకపక్షంగా ఆమోదం తెలియజేయడం నిజం కాదా? అని గుర్తుచేశారు.మూడున్నర సంవత్సరాల పాలనలో జగన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీలేదని,నవరత్నాల పేరుతో చేస్తున్న నవమోసాలపై పన్నులు,ధరల బాదుడుపై ప్రజలు తిరగబడుతున్నారని విమర్శించారు.గడపగడపకు వెళ్తున్న వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల్ని ప్రజలు తరిమితరిమి కొడుతున్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, రైల్వేజోన్, పెట్రోకెమికల్ కారిడార్,వెనుకబడిన జిల్లాల నిధుల కోసం రాజీనామా చేస్తే,ప్రజలు హర్షించేవారని అలాకాకుండా ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ రాజీనామాలు అంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవ చేశారు.జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్యమంటే ఏమాత్రమన్నా గౌరవం ఉంటే... న్యాయస్థానాలంటే గౌరవం ఉంటే...రైతుల పాదయాత్రకు ఆటంకాలు కలిగిస్తున్న అధికార పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కిడ్నీ సమస్య ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా కృష్ణాజలాలు



రామచంద్రాపురంలో సంప్‌వెల్‌ను పరిశీలిస్తున్న ఎస్ఇడిఇ, సర్పంచ్ సీతయ్య తదితరులు

**ఎ కొండూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో కిడ్నీ మహమ్మారి ప్రభావిత ప్రాంత ప్రజలకు శుద్ధి చేసిన కృష్ణా జలాలను ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు విజయవాడ ఆర్‌డబ్లుఎస్ ఎస్ఇ డి.వెంకటరమణ, తిరువూరు డిఇ వి.సత్యనారాయణ బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలోని సంప్‌వెల్‌ను మైలవరం మండలం పుల్లూరు గ్రామంలోని సంప్‌వెల్‌ను బుధవారం ఎస్ఇ వెంకట రమణ, డిఇ సత్యనారాయణ పరిశీలించారు. రామచంద్రాపురం సంప్ వెల్ నీటి సరఫరాకు కొంత ఆటంకం ఏర్పడటంతో పుల్లూరు సంప్ వెల్ నుండి కృష్ణాజలాలు సరఫరాకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు వారు తెలిపారు. మండలంలో కిడ్నీ ప్రబావిత గిరిజన (లంబాడా) తండాల్లో యుద్ధ ప్రాతిపదికన ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు, దశల వారీగా మండలంలోని అన్ని గ్రామాలకు ఈ శుద్ధి చేసిన కృష్ణాజలాల సరఫరాకు చర్యలు తీసుకుంటామన ఎస్ వెంకట రమణ, డిఇ సత్యనారాయణ తెలిపారు. వీరివెంట రామచంద్రాపురం సర్పంచ్ ముచ్చు సీతయ్య, గిరిజన రాష్ట్ర సంఘం నాయకుడు బి.గోపిరాజు, ధారవతు రంగారావు, సిపిఎం పానెం ఆనందరావు తదితరులు ఉన్నారు.

## బీహారీలకు దేహశుద్ధి.. పోలీసులకు అప్పగింత

**గంగవరం, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** గ్రామంలో అనుమానంగా తిరుగుతున్న బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులను గ్రామంలో మాటేసి గ్రామస్తులు దేహశుద్ధి చేసిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది.గ్రామస్తుల కథనం మేరకు మండలంలోని కలగటూరు గ్రామంలో బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులు బ్యాగులతో తిరుగుతుండగా గ్రామస్తులకు అనుమానం వచ్చి బీహారీలను విచారించగా వారు పొంతన లేని సమాధానం చెప్పడంతో పాటు ప్రశ్నించిన స్థానికులపై తిరగబడడంతో గ్రామస్తులు కలిసి గ్రామ సచివాలయ స్థంబానికి కట్టేసి యువకులకు దేహశుద్ధి చేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎంపిటిసి భర్త మహేష్‌కు గ్రామస్తులు తెలియజేయడంతో ఎంపిటిసి భర్త మహేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బీహారీలను విచారించి వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేస్తూ బ్యాగులో ఉన్న ద్రవ పదార్థంను వాసన చూశాడు.వాసన చూసిన వెంటనే మహేష్ అపస్మారకస్థితిలోకి వెళ్ళి కిందకు పడిపోవడంతో వెంటనే గ్రామస్తులు మహేష్‌ను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహేష్‌కు వాంతులు కావడం,స్పర్శ కోల్పోయి తీవ్ర అస్వస్థకు గురి కావడంతో ఆగ్రహించిన గ్రామస్తులు మరలా బీహారీలను చితకబాది పోలీసులకు అప్పగించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ బకాయిల కేసులపై సకాలంలో స్పందించండి

### ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్లు

**తిరుపతి,అక్టోబరు12ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ బకాయిలకు సంబంధించిన కోర్టు కేసులపై ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపిఎస్‌పిడిసిఎల్) అధికారులు సకాలంలో స్పందించి,కేసులను పరిష్కరించుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఏపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్) విఎన్ బాబు, డైరెక్టర్ (టెక్నికల్,హెచ్‌ఆర్‌డి)ఎన్‌వీఎస్ సుబ్బరాజు సూచించారు. సిఎండి కె. సంతోషరావు ఆదేశాల మేరకు సంస్థ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో బుధవారం కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై డైరెక్టర్లు సమీక్షించారు. చిత్తూరు,నెల్లూరు,కడప, కర్నూలు,అనంతపురం జిల్లాల్లో బకాయిలుకు సంబంధించిన కేసులు ఎక్కువగా నమోదైనట్లు తెలిపారు.

## ఇండియన్ నేషనల్ మెమొరీ ఛాంపియన్ షిప్ సాధించిన తండ్రీకూతుళ్లు




**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఇండియన్ మెమొరీ ఛాంపియన్ షిప్-2022లో జంగారెడ్డిగూడెం పట్టణం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలు డైరెక్టర్ కాసర సుభాష్‌రెడ్డి, ఆయన తనయి ప్రతిభ సరోజారెడ్డి (5వ తరగతి)లు సత్తా చాటారు. సుభాష్‌రెడ్డి ఓవరాల్‌చాంపియన్ సాధించగా, సరోజారెడ్డి కిడ్స్ కేటగిరిలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. తద్వారా జంగారెడ్డిగూడెం ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారిని స్కూలు యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## వైఎస్‌ఆర్ బీమా పేరుతో ప్రజలను మోసగిస్తున్న

# అంతర్‌రాష్ట్ర ముఠా వ్యక్తి అరెస్ట్

**క్యూఆర్ లింకుల ద్వారా లక్షల రూపాయలు కాజేసిన ముఠా**

**9 బ్యాంకులకు చెందిన రూ.7.34లక్షల రూపాయలు ఫ్రీజ్**

**విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్**

**కడప క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** వైఎస్‌ఆర్ బీమా పేరుతో ప్రజలను మోసం చేస్తున్న దేశ వ్యాప్త ముఠాకు చెందిన అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడు పి.వెంకటేష్‌ను కడప వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. గడిచిన 2 నెలల కాలంలో జిల్లాలో ఒక పథకం ప్రకారం కోవిడ్-19 సందర్భంగా మరణించిన వ్యక్తుల ఆధారాలు సేకరించి వారి బంధువులకు ఓటీపీలు పంపి అమాయకుల బ్యాంకు ఖాతాల నుంచి లక్షల రూపాయలు కాజేసిన ముఠా వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. స్థానిక పోలీసు కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఖాజీపేట మండలం మిడుతూరుకు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి కోవిడ్-19తో మృతి చెందిన వారి వివరాలు సేకరించి వారి బంధువులకు ఫోన్ చేసి తాము కలెక్టర్ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నామని వైఎస్‌ఆర్ బీమా పథకం ద్వారా మృతి చెందిన వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపి వారిని మభ్యపెట్టి వారి బ్యాంకు ఖాతాల నుంచి లక్షలు కాజేశారన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కడప నగరానికి చెందిన రమణారెడ్డి, నిర్మల, సునీత, ఖాజీపేటకు చెందిన నాగవేణి, పెండ్లిమర్రికి చెందిన విగ్నేశ్వరి, కృష్ణచైతన్య, ప్రొద్దుటూరుకు చెందిన జింక హరిత, బద్వేలుకు చెందిన ఆదిలక్ష్మిలు ఈ ముఠా చేతిలో సుమారు రూ.9లక్షల పైచిలుకు మోసపోయారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై కడప వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సీఐ నాగరాజును ఆదేశించడంతో బాధితుల ఫిర్యాదు మేరకు ఈనెల 6వ తేదీ కేసు నమోదు చేసి విచారణలో భాగంగా ఏఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో కడప డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ నాగరాజు, కడప సైబర్ క్రైం టీంల సహాయంతో ఈ కేసును చేధించి ఈ మోసానికి పాల్పడిన ముద్దాయి కడప-తాడిపత్రి రహదారి ఇర్కాన్ సర్కిల్‌లో అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎపోలీసుల విచారణలో అనేక విస్తుపోయే విషయాలు వెల్లడైనట్లు ఎస్పీ తెలిపారు. ముద్దాయి మరికొందరితో కలిసి ఢిల్లీలో ఓ కాల్ సెంటర్ నడుపుతూ సదరు ముఠాలో ప్రధాన వ్యక్తులకు తన సమాచారం మేరకు వివరాలు సేకరించి మోసగించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును చేదించిన సిబ్బందికి అభినందించి రివార్డులు అందజేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఏఎస్పీ, డీఎస్పీ, సిబ్బంది పాల్గొన్నారు.


డెట్స్ రికవరి ట్రిబ్యునల్ - II వారి సమక్షంలో, ఢిల్లీ,
4వ అంతస్తు, జీవన్ తారా బిల్డింగ్,
పార్లమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ-110 001.

ఓఎ నం.: 482/19 తేదీ: 01.08.2022

ఎక్స్‌పోర్ట్-ఇంపోర్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ... ఫిర్యాదుదారు

వర్సెస్

ట్యాగ్ ఆఫ్‌షోర్ లిమిటెడ్ మరియు ఒఆర్‌ఎస్. ... ప్రతివాది

టు,

డిఫెండెంట్స్

4. మెస్సర్స్ ఎస్.ఎస్. ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్
5/2-1-11 శ్రీనగర్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్- 533 003.
మరొక చిరునామా:
201, అజిత్ సింగ్ కాంప్లెక్స్ వసుంధర ఎన్‌క్లేవ్
న్యూఢిల్లీ - 110 096.

పైన పేరు ఇవ్వబడిన ఫిర్యాదుదారు **రూ. 73,68,77,917.86 (డెబ్బై మూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల పదిహేడు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే)** రికవరి కొరకు మీపై కేసు దాఖలు చేశారు. మామూలు విధానంలో మీకు నోటీసు ఇవ్వలేమనే విషయం ట్రిబ్యునల్ సంతృప్తిమేరకు చూపించడమైనది కాబట్టి, **28.10.2022న ఉదయం 10.30 గంటలకు** ట్రిబ్యునల్‌లో హాజరుకావలసిందిగా మిమ్మల్ని ఆదేశిస్తూ ఈ నోటీసు ఇవ్వడమైనది.

పైన తెలియజేసిన తేదీన ట్రిబ్యునల్‌లో హాజరుకావడంలో మీరు విఫలమైన పక్షంలో, మీ హాజరు లేకుండానే కేసు విచారించి తీర్పు వెలువరించడం జరుగుతుంది.

**ప్రస్తుతం కొనసాగుతున్న మహమ్మారి కారణంగా, వ్యవహారాలన్నీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించబడతాయి మరియు అందువలన:**

I) అడ్వొకేట్‌లు/కక్షిదారులందరూ **"సిస్కో వెబెక్స్"** అప్లికేషన్/సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ చేసుకోవాలి.

II) గౌరవ ప్రిసైడింగ్ ఆఫీసర్/రిజిస్ట్రార్ తీసుకునే విచారణార్థమైన కేసులకు **"సమావేశ ఐడి"** మరియు **పాస్‌వర్డ్** డిఆర్‌టి అధికారిక పోర్టల్ drt.gov.in లో డైలీ కాజ్ లిస్టులో ప్రదర్శించబడుతుంది.

III) ఎమర్జెన్సీ క్వా దేనిలోనైనా అడ్వొకేట్/కక్షిదారులు సంబంధిత అధికారిని **ఫోన్ నం. 23748478లో** సంప్రదించవచ్చు.

నేను 01 ఆగస్టు 2022న ఈ కింద సంతకం చేసి ట్రిబ్యునల్ సీలు వేశాను.

ట్రిబ్యునల్
అసిస్టెంట్ రిజిస్ట్రార్
డిఆర్‌టి - II, ఢిల్లీ ఉత్తర్వు మేరకు

వార్త


ప్రకృతి హక్కులనివ్వదు, బాధ్యతలను గుర్తు చేస్తుంది.

-స్మిత్

# సమగ్ర చట్టమే పరిష్కారం!


సర్వమానవులు నిత్యం జీవన పోరాటంలో ఏదోరకమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. ఎండకు ఎండని, వానకు తడవని మానవుడు ఎలా ఉండడో కోరికలు లేని మనిషి లేరనే చెప్పొచ్చు. కోరికలు పెరిగే కొద్దీ మనశ్శాంతి కరవు కాకతప్పదు. వారి వారి స్థాయిలకు, అవసరాలను బట్టి ఈ కోరికలు పెరుగుతుంటాయి. రకరకాల సమస్యలతో, కోరికలతో వ్యథలతో మనశ్శాంతి కరవైన పరిస్థితుల్లో ఆధ్యాత్మికం, భక్తి, స్వామిజీల ఉపన్యాసాలు, ప్రవచనాలతో తమతమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, కొంతైనా ప్రశాంతత లభిస్తుందనే ఆశతో స్వామిజీలను, బాబాలను ఆశ్రయిస్తుంటారు. ఎంతోమంది స్వామిజీలు, బాబాలు, గురువులు, తమ ప్రవచనాలతో భక్తిమార్గాల్లో నడిపేందుకు తమవంతు కృషి చేస్తూనే ఉన్నారు. కానీ ఇలాంటి తులసీవనంలో గంజాయి మొక్కలు కూడా మొలకెత్తడం దురదృష్టకరం. తమ సమస్యల పరిష్కారం కోసం తపనపడేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది. అయితే కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి ప్రజలను మోసం చేయడమేకాక, చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. అందరు స్వామిజీలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణశుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీలు కూడా ఉన్నారు. కానీ నకిలీ స్వాములు, బాబాలు రానురాను పెరిగిపోతున్నారు. ఇది కూడా ఒక వ్యాపారంగా మారిపోయింది. పెట్టుబడి లేకుండా కుబేరులుగా మారడానికి దీనిని దగ్గరదారిగా ఎంచుకుంటున్నారు. దీనికి కావాల్సిందల్లా ప్రజల నమ్మకం, విశ్వాసం, బలహీనతలే. అవే పెట్టుబడులు. ప్రజల బలహీనతలను, నాడీని పట్టుకొని విశ్వాసం కలిగించగలిగితే చాలు కనక వర్షం కురిసి నట్లే. దీనికి కనీస అర్హతలు అంటూ ఏమీ ఉండవు. ఇలాంటి వారిలో కొందరు చేసే వికృత చేష్టలు అమాయకుల ప్రాణాలమీదకు తెస్తున్నాయి. క్షుద్ర పూజలు, నరబలులు కూడా చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కేరళలో ఒక కుటుంబం మంచి జరగడం కోసం ఇద్దరు మహిళలను నరబలి ఇచ్చిన దారుణమైన సంఘటన వెలుగుచూసింది. యాభైఏళ్లకుపైబడిన ఇద్దరు మహిళలను ఒక కుటుంబం శ్రేయస్సు కోసం నరబలి ఇచ్చినట్లు నిందితులు అంగీకరించినట్లు కూడా పోలీసులు చెప్తున్నారు. కోచిలోని పొన్నురున్నీ సమీపంలోని పంచవాడి కాలనీకి చెందిన యాభై రెండేళ్ల మహిళను త్రిశూర్ జిల్లాకు చెందిన వడెక్కన్ చెర్రీ ప్రాంతానికి చెందిన మరో యాభైఏళ్ల మహిళను చేతబడి ప్రక్రియలో భాగంగా వారి శరీరాలను ముక్కలు ముక్కలుగా చేసి సమాధి చేసినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. ఈ నేరానికి సంబంధించి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేతబడి, క్షుద్రవిద్యలు ప్రస్తుత ప్రగతిశీల సమాజానికి శత్రువులే కాకుండా సవాల్‌గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆధునిక మానవుడు ఎంతటి విజ్ఞానాన్ని ఆర్జించినా ఎన్నెన్ని నూతన శిఖరాలను అధిరోహించినా అతనిలో ఇంకా ఆనాటి ఆదిమానవుడి ఆనవాళ్లు, మూఢనమ్మకాలు పోలేదన్న వాస్తవాన్ని ఇలాంటి సంఘటనలు గుర్తుచేస్తూనే ఉన్నాయి. ఆ మధ్య ఉత్తరప్రదేశ్‌లో తమకు సంతానం కలగడం కోసం ఏడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడి ఆ తర్వాత ఆమెను హత్య చేసి అవయవాలను దంపతులు భోంచేసిన అమానీయ సంఘటన చోటు చేసుకున్నది. శరీరంలోని ఒక్కొక్క అవయవాన్ని కత్తితో కోసి బయటకు తీసి అవి తింటే తమకు సంతానం కలుగుతుందన్న మూఢనమ్మకాలతో ఈ దారుణానికి ఒడిగట్టారు. ఇప్పటికే దేశంలో పలు ప్రాంతాల్లో తమకు గిట్టనివాళ్లకు చెడు జరగాలని దారుణ ఆలోచనలతో కొందరు నరబలులతోపాటు బాణామతి, చేతబడి, చిల్లంగి వంటి అనేక పేర్లతో క్షుద్రపూజలు సాగిస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో వారు చేసినా, చేయకపోయినా వాటి వల్లనే తమ కుటుంబీకులు ప్రాణాలు కోల్పోయారనే అనుమానంతో బాధితులు మూకుమ్మడిగా దాడులకు దిగి సజీవ దహనాలు చేస్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. అనుమానమే పెనుభూతమైన దశలో బాధిత కుటుంబాలే కాక చుట్టుపక్కల వ్యక్తులు ఉన్మాదులై మంత్రగాళ్లనే నెపంతో సాటి మానవుల ప్రాణాలు తీస్తున్న సంఘటనలపై కేంద్రప్రభుత్వం గతంలో దృష్టి సారించినా ఆ కోణంలో సమగ్రమైన చట్టం తీసుకువచ్చి నిరోధించేందుకు అడుగులు పడలేదని చెప్పొచ్చు. ఒడిశా, జార్ఖండ్, బీహార్, హర్యానా, మహారాష్ట్ర తదితర పది, పదిహేను రాష్ట్రాల్లో క్షుద్రవిద్యల జాఢ్యం దశాబ్దాల తరబడి పీడిస్తూనే ఉంది. వేలాదిమంది హత్యలకు గురవుతున్నారు. అలాగే భూతవైద్యులు, నకిలీబాబాల మాటలు నమ్మి చేయరాని ఘోరాలకు కూడా కొందరు వెనుకాడడం లేదు. మహారాష్ట్రలోని విదర్భప్రాంతంలో పుత్రసంతానం కోసం పదకొండుమంది చిన్నారులను బలి ఇవ్వాలన్న ఒక నకిలీబాబా సలహా మేరకు ఒకజంట అత్యంత కిరాతకంగా మారింది. ఆ క్రమంలో వాళ్లు అభంశుభం తెలియని ఐదుగురి పిల్లలను పొట్టన పెట్టుకోవడంతో అప్పట్లో కలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరుజిల్లా మదనపల్లిలో విద్యాధికులైన దంపతులు తమ ఇద్దరి కుమార్తెలను హత్యచేశారు. పూజలు, క్షుద్రవిద్యలతో తమ కాపురాలను చక్కబెడతారనే మూఢనమ్మకంతో ఎందరో మహిళలు అన్నివిధాలా నష్టపోతున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కేంద్రం సమగ్రమైన చట్టం తెచ్చి అమలు చేసినప్పుడే ఇలాంటి ఘోరాలు, నేరాలు అదుపు చేసే అవకాశాలు ఉంటాయి.

> పొరపాటును సమర్థించుకోవడానికంటే, దానిని సరిదిద్దుకోవడానికే తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

> పదిమందికి మన గురించి మనమే చెప్పుకోవలసిన స్థితిలో ఉన్నామంటే మనం సాధించింది ఏమీ లేదన్నమాట.



గ్రిలెక్

# ప్రజావాక్కు

## పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్రంలో రోజురోజుకు అరాచక శక్తులు పేట్రేగిపోతున్నాయి. శాంతి భద్రతలను కాపాడటం పోలీసులకు చాలా క్లిష్టంగా మారింది. రాజకీయాల్లోనేరగాళ్ల ప్రభావంపెరిగిపోవడం, వారికి నేతల అండదండలుపుష్కలంగా ఉండటంతోపోలీసులు కూడా కొంత ఒత్తిడి, పక్షపాత ధోరణితో విధులు నిర్వహించవలసిన దుస్థితి దాపురించింది. ఈ క్రమంలో ఈ సంఘవ్యతిరేక శక్తుల మధ్య వాటాల్లో తేడాలువచ్చి ఘర్షణలు, హత్యల వరకు వెళ్లిన వార్తలు వింటున్నాం. పోలీసులు ఏదోఒక వర్గంవైపు కొమ్ము కాయడం, ఆపై వారిపైనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్న వార్తలు చూస్తున్నాం. ప్రజల్లో కూడా పోలీసు వ్యవస్థపై నమ్మకంపోయింది. పోలీసులు ఇప్పటికైనా నిష్పక్షపాతంగా, నిజాయితీగా విధులు నిర్వహిస్తే వారికి, సమాజానికి కూడా మేలు జరుగుతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పేదల బియ్యం దళారులపాలు

ప్రజాపంపిణీవ్యవస్థ ద్వారా ఇంటింటికి రేషన్‌పంపిణీ చేస్తున్నా అక్రమదందాకు అడ్డుకట్ట పడడం లేదు. రాష్ట్రప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా కిలోబియ్యం రూ.1కి రాయితీపై అందిస్తుంటే కొంతమంది లబ్ధిదారులు వీటిని తీసుకున్న వెంటనే కిలో రూ.10 నుంచి రూ.12కు విక్రయిస్తున్నారు. దీంతో ప్రతినెలా రూ. కోట్లువిలువ చేసే పేదల బియ్యం పక్కదారి పడుతుంది. పౌరసరఫరాల సంస్థ డిటీల పర్యవేక్షణ కొరవడడంతో ఈ బియ్యం బేరాలన్నీ వీధుల్లోనే సాగుతున్నాయి. ఇలా కొనుగోలు చేసిన బియ్యాన్ని దళారులు, మిల్లులకు తరలిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని అమ్మినా, దళారులు కొనుగోలు చేసినా, అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేయాలి. అటువంటి వారి బియ్యం కార్డులను రద్దుచేయాలి. బియ్యం అక్రమ నిల్వలపై దాడులు చేసి రేషన్ అక్రమాలకు కళ్లెం వేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## డొక్కు బస్సులు

రాష్ట్రంలో బస్సు ప్రయాణం అంటేనే ప్రజలు హడలెత్తుతున్నారు. కాలం చెల్లిన బస్సులు, అధ్వానపు రోడ్లతో గమ్యం చేరతామో లేదో తెలియని పరిస్థితి. గమ్యం చేరే వరకు అసలు ప్రాణాలుంటాయా అన్న భయంతో ప్రయాణాలు సాగించవలసిన దుస్థితి నెలకొంది. ఎప్పుడు దుర్వార్త వినవలసి వస్తుందో అన్న భయంతో ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారనడంలో అతిశయోక్తిలేదు. ఇంతటి అసమర్థ పాలన గతంలో ఎన్నడూ చూడలేదు..

-జి. భారతీదేవి, ఏలూరుజిల్లా

## నగరాల పేర్లని మార్చండి

నిజాం పాలనకి పూర్వంనుండే తెలంగాణలోని ప్రతి నగరానికి, గ్రామానికి ఒక చారిత్రక నేపథ్యం ఉంది. మనదేశానికి స్వాతంత్ర్యంలభించిన అనంతరం దేశంలోని రాజధానుల పేర్లతోపాటు చారిత్రాత్మక ప్రాంతాల పేర్లని కూడా మార్చలన్న డిమాండ్ వచ్చింది. టిఆర్ఎస్ పేరును ఇటీవల బిఆర్ఎస్‌గా మార్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలోని జిల్లాల, నగరాలపేర్లను మాత్రం మార్చలేకపోతున్నాడు. చరిత్ర,సాంస్కృతిక ఉద్యమంతోనే తెలంగాణ సాకారం అయిందన్న విషయాన్ని నేడు ముఖ్యమంత్రి మర్చిపోవడం శోచనీయం. ఇటీవల తెలంగాణ విమోచన దినోత్సవాన్ని, స్వాతంత్ర్య వజ్రోత్సవాల్ని అధికారికంగా నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వంనిజాం పాలన నాటి నగరాల పేర్లని కూడా మార్చడంపై ఆలోచిస్తే బాగుంటుంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## అణుముప్పు తప్పదేమో?

రష్యా,ఉక్రెయిన్ యుద్ధం ఉప్పుమీద నిప్పులా రగులుతూనే ఉంది. పంతాలకు పట్టింపులకుపోయి మనవత్వాన్ని మరచినట్టున్నారు. ఆయాప్రాంతాల ప్రజలు ఆదుష్ప్రభావానికి గురవుతూనే ఉన్నారు. అమెరికా ఆధిపత్యధోరణితో తనదికాని ప్రాంతాలలో వేలు పెడుతూ తన వ్యాపారాభివృద్ధి దుగ్ధతో ఉక్రెయిన్‌కు మారణాయుధాలను సరఫరా చేస్తూ ఆ పిల్ల దేశాన్ని పిడుగులా తయారు చేస్తూ యుద్ధానికి ఆజ్యం పోస్తూ నంగనాచి మాటలతో ప్రపంచాన్నే తప్పుదోవ పట్టించడానికి చూస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకొని తన ఉనికిని కాపాడుకోవడానికి వ్యూహాత్మక అణు యుద్ధం చేయడానికి సిద్ధమవుతున్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించాడు. దీనిమూలంగా అణు యుద్ధం తప్పదేమో ననిపిస్తుంది. మేలుకొని రాజీపడకపోతే రానున్నకాలంలో ఆహారోత్పత్తి పూర్తిగా పడిపోవచ్చు.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

## అగ్ర రాజ్యంగా ఎదగాలి

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అభివృద్ధి చెంది అమెరికా లాంటిఅభివృద్ధి చెందిన అగ్రరాజ్యంగా ఎదగాలి. భారతదేశం అవినీతి, ఆధిపత్యం, అక్రమాలను విడనాడి, ప్రజాప్రతినిధులు స్వార్థ ప్రయోజనాలను మానుకుంటే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో సమస్యలను అధిగమించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. అప్పుడే దేశం అభివృద్ధి చెంది అగ్రరాజ్యంగా ఎదుగుతుంది..

-డి.చాంద్‌బాషా, కర్నూలు

# పతనం అంచున స్థానిక సంస్థలు

**ఇటీవల ఎపిలో అన్ని గ్రామపంచాయతీలకు చెందిన 14,15 ఆర్థిక సంఘ నిధులను సర్పంచ్ ప్రమేయం లేకుండానే వారి ఖాతాల నుంచి ప్రభుత్వం తన ఖాతాకు మళ్లించుకున్న తీరు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. తెలంగాణలో అధికారులది స్థానిక సంస్థలకు సమాంతర పాలన ఉంటే, ఎపిలో గతంలో జన్మభూమి కమిటీలు, నేడు సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, వలంటీర్ వ్యవస్థలు సమాంతర పాలనను కొనసాగిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం దశ నుంచి నిర్జీవంగా మారుస్తున్నాయి. వికేంద్రీకరణ ద్వారానే నిజమైన అభివృద్ధి అని మాట్లాడుతున్న ప్రభుత్వాలు అందకు భిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటు.**

**డా.ముచ్చుకోట సురేష్‌బాబు**

గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం రూపుదిద్దుకోవాలన్నా, ప్రజాస్వామ్యం విజయవంతం కావాలన్నా 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలు స్వయం పాలన దిశగా ముందుకుసాగాలి. ఆంధ్రప్రదేశ్‌లో 1983లో పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణక్రమం, రెవెన్యూ పాలనలో కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టారు. 1959లో తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి, జిల్లా పరిషత్‌ల చట్టాన్ని తొలగించి ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రణాళిక అభివృద్ధి సమీక్ష మండళ్ల చట్టం 1986ను ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడంచెల పంచాయతీరాజ్ నిర్మాణక్రమంలోని బ్లాకు పంచాయతీల స్థానంలో మండల ప్రజాపరిషత్‌లు, జిల్లాపరిషత్‌ల స్థానంలో జిల్లా ప్రజాపరిషత్‌లు ఏర్పాటు చేశారు. రుసుములు, జరిమానాల ద్వారా లభించే వనరులు, స్టాంప్ డ్యూటీపై సర్‌ఛార్జీలో వాటా, భూములపై గ్రామపంచాయతీ విధించే సెస్సుపై లెవీ వసూళ్లు, కొన్ని ప్రత్యేక పథకాల అమలుకు బ్లాక్ బడ్జెట్ నుంచి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే కొన్ని సహాయక నిధులు మండలపరిషత్‌కు ఆదాయం. గత మూడు సంవత్సరాలుగా నిధులు లేక, వచ్చిన నిధులు పక్కదారి పట్టినా అడిగే నాథుడే కరువయ్యాడు. అభివృద్ధి ప్రణాళికల తయారీ, గ్రామ పంచాయతీల పర్యవేక్షణ ఎక్కడా కనిపించడం లేదు. దేశంలో మూడంచెల ప్రభుత్వ వ్యవస్థలో కిందిస్థాయిలో కీలకంగా పాలన సాగించే పంచాయతీరాజ్ స్థానిక సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. స్థానిక పాలనను వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఆర్థిక స్థితిపై, లావాదేవీలపై లేనిపెత్తనం చెలాయిస్తున్నాయి. ఈ చర్యల కారణంగా స్థానిక సంస్థలు, ఆర్థిక, పాలన స్వేచ్ఛను కోల్పోతున్నాయి. వ్యవసాయరంగం అభివృద్ధి, గ్రామీణ అడవుల పెంపకం, ప్రాథమిక విద్య,ఆరోగ్య, పారిశుద్ధ్యం, సమాచారం మొదలైన విషయాలు సంబంధించి ప్రత్యేక పాలన బాధ్యత పూర్తిగా విస్మరించారు. 1992లో 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకుంది. వాటిలో ప్రతి ఐదేళ్లకు స్థానిక సంస్థలకు ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలని, రాష్ట్రస్థాయి ఎన్నికల సంఘం ఏర్పాటు చేయాలని, విద్యవైద్యం, సాగునీరు, తాగునీరు, రోడ్లు లాంటి 29 అంశాల్లో గ్రామస్థాయిలో పంచాయతీలకు, మండలస్థాయిలోమండల పరిషత్‌లకు, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్‌లకు, మున్సిపల్, నగర పాలక సంస్థలకు బాధ్యతలువచ్చాయి. కానీ ఆ సవరణలు తాలూకు ఫలితాలు ఆచరణలో నేటికీ అమలు కావడం లేదు. రాష్ట్రాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. 1994లో ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టం ద్వారా 2014లో రాష్ట్రవిభజన వరకు పంచాయతీరాజ్ పాలన కొనసాగింది. ఎంపిటీసీలు, జడ్పీ టీసీలు కొంత కాలంగా అధికారాలు, నిధులులేక ఉత్సవ విగ్రహాలుగా మిగిలారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో నూతన పంచాయతీరాజ్ చట్టం 2018 ఏర్పాటు అత్యంత నాటకీయంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 2020లోఆర్డినెన్స్ ద్వారా తమకు అనుకూలంగా ప్రభుత్వం చట్టసవరణ చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలను వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునేందుకు అతిగా చేస్తున్న ప్రయత్నాలుగా ఈ చట్టసవరణలు కనిపిస్తున్నాయి. స్థానికసంస్థల ఆర్థికస్థితిపై, లావాదేవీలపైప్రభుత్వం తనకులేని పెత్తనంచేస్తోంది. ఈ చర్యల కారణంగా స్థానికసంస్థలు ఆర్థిక స్వేచ్ఛతోపాటు, పాలనా సౌలభ్యాన్ని కోల్పోతున్నాయి. ప్రజాస్వామ్యంలో పరిపాలనా వికేంద్రీకరణకు నమూనాలుగా, ప్రజలకు చేరువగా ఉండే, ప్రజాప్రతినిధుల వ్యవస్థకు జీవంపోసే స్థానిక సంస్థలను రాజ్యాంగంలో చెప్పినట్లుగా స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాలి. కేంద్రప్రభుత్వం ద్వారా రాష్ట్రప్రభుత్వాలు పొందుతున్న అన్ని ప్రాధాన్యతలు, నిధులవాటాలాగే, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తన బడ్జెట్‌లో స్థానికసంస్థలకు వాటానిధులు కేటాయించాలన్న స్థానిక సంస్థల డిమాండ్ దశాబ్దాలు గడిచినా నెరవేరడం లేదు. ప్రస్తుతం స్థానిక సంస్థలు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేల పెత్తనంలో నలిగిపోతున్నాయి. దీన్ని ప్రభుత్వం, అధికారులు



నిరంతరం ప్రోత్సహిస్తు న్నారు. 73,74 రాజ్యాంగ సవరణలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తప్పనిసరిగా అమలు జరగాలన్న విధి విధానాలు రావాలి. ఇందుకోసం అవసరమైతే మరో రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరంఉంది. తద్వారా జాతీయ పంచాయతీరాజ్ చట్టం ఏర్పాటు జరిగి దేశవ్యాప్తంగా ఒకే పంచాయతీరాజ్ చట్టం అమలుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. అప్పుడే రాష్ట్రాల స్వార్థపూరిత నిర్ణయాల ద్వారా స్థానిక సంస్థల సాధికారతకు జరుగుతున్న నష్టం పూడుతుంది. అప్పుడే గ్రామాల పురోభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. రాజ్యాంగ సవరణలు అమలుకు నోచుకోకపోయినా కేంద్రప్రభుత్వం చర్యలకు పూనుకోకపోవడం దురదృష్టకరం. స్థానికసంస్థలకు కనీసం ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించడానికి, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టపడడం లేదు. గత్యంతరం లేక న్యాయస్థానాల్లో కేసులువేసి ఎన్నికలు జరుపుకోవాల్సి నదుస్థితి కొనసాగుతోంది. రాష్ట్రప్రభుత్వాల దయాదాక్షిణ్యాలతో మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. కేంద్రప్రభుత్వం విడుదల చేస్తున్న ఆర్థిక సంఘ నిధులను నిలువునా దోపిడీ చేస్తూ పక్కదారి పట్టించినా అడిగే నాథుడే లేడు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ఆయా ప్రజాప్రతినిధులు పూర్తిగా కలెక్టర్ ఆధీనంలోకి వెళ్లారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కలెక్టర్ తన కిందిఉద్యోగులుగా పరిగణించే పరిస్థితి నెలకొంది. వారిని సస్పెండ్ ,రిమూవ్ చేసే అధికారాన్ని ఈ చట్టం కలెక్టర్లకు కట్టబెట్టింది. అంతేకాకుండా నిరంతర రాజకీయాలతో, సతమతమయ్యే గ్రామాల్లో నేరుగా ప్రజల ద్వారా ఎన్నికైన సర్పంచ్ అధికారాలకు కత్తెరవేస్తూ, ఉపసర్పంచ్‌కు చెక్ పవర్‌లో జాయింట్ సంతకం కల్పించి, రాజకీయవివాదాలను సృష్టించి ప్రభుత్వం వినోదం చూస్తోంది. పారదర్శకత పేరుతో ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం ప్రజామోదంతో నేరుగా గెలిచిన సర్పంచ్ వ్యవస్థను అనుమానిస్తూ, అవమానిస్తూ, కించపరుస్తున్న తీరు అత్యంత దుర్మార్గకరం. సకాలంలో పనులు నిర్వహించాలని అధికారుల ఒత్తిడి, గ్రామంలో మొక్క చనిపోయినా సర్పంచ్‌దే బాధ్యత అని ప్రభుత్వం ఇలా ప్రజాప్రతినిధులపై వేధింపులు కొనసాగిస్తోంది. దీనికి రాజకీయం తోడై అనేక మంది సర్పంచులు నేడు తెలంగాణ రాష్ట్రంలో సస్పెన్షన్‌కు గురై మానసిక వేదన అనుభవిస్తున్నారు. పనులు చేసిన సర్పంచులకు నిధులు సకాలంలో చెల్లింపులు జరగడం లేదు. అధికారులు బిల్లులు చేయక, చేసినా అప్పులు తలకు మోపెడై రాష్ట్రంలో కొందరు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సొంత ఆస్తులను అమ్మి, అభివృద్ధి పనులు నిర్వహించి, పరువు కోసం వాటి అప్పులను తీర్చేందుకు నేడు సర్పంచులు ప్రయత్నం చేస్తున్నతీరును ప్రభుత్వాలు ఇకనైనాగుర్తించాలి. నూతన చట్టం అమలులో, ఆచరణలో ఉన్న లోపాలను సవరించడానికి సర్పంచ్ సంఘాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ప్రభుత్వాలకు చేరడం లేదు. నిధుల నిర్వహణలో పంచాయతీలకు చెందిన సాధారణ నిధులను కూడా ప్రభుత్వాలు సిఎఫ్ఎమ్ఎస్ పేరుతో తన చేతుల్లోనే ఉంచుకుంటోంది. గ్రామాల్లో అనేక అత్యవసర పనులు చేయడానికి కూడా నేడు సర్పంచులు, పాలకవర్గం అధికారులపై ఆధారపడాల్సివస్తోంది. స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక వాటా నిధులు ఆగిపోయాయి. గతంలో ఉన్నరాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు నేడు కనుమరుగైపోయాయి. ఇలా స్థానిక సంస్థల ద్వారా గ్రామాలకు జరగాల్సిన అభివృద్ధిని ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయి. అనేక రాజకీయ, ఆర్థిక ఒడిదుడుకులతో ప్రజాసేవ చేద్దామన్న కాంక్షతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్హత కలిగిన అనేక మంది యువత నేడు నిరుత్సాహంగా, నిస్తేజంగా మారడానికి ప్రభుత్వం నియంతృత్వ, అధికార వికేంద్రీకరణ చర్యలే కారణమవుతున్నాయి. దీన్ని వ్యతిరేకిస్తూ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విడివిడిగా, సంఘాలుగా ఏర్పడి ఎన్నిరకాల ఉద్యమాలు చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదు. ఇటీవల ఎపిలో అన్ని గ్రామపంచాయతీలకు చెందిన 14,15 ఆర్థిక సంఘ నిధులను సర్పంచ్ ప్రమేయం లేకుండానే వారి ఖాతాల నుంచి ప్రభుత్వం తన ఖాతాకు మళ్లించుకున్న తీరు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. తెలంగాణలో అధికారులది స్థానిక సంస్థలకు సమాంతర పాలన ఉంటే,ఎపిలో గతంలో జన్మభూమి కమిటీలు, నేడు సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, వలంటీర్ వ్యవస్థలు సమాంతర పాలనను కొనసాగిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం దశ నుంచి నిర్జీవంగా మారుస్తున్నాయి. వికేంద్రీకరణ ద్వారానే నిజమైన అభివృద్ధి అని మాట్లాడుతున్న ప్రభుత్వాలు అందకు భిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటు. ●

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం

**రామ కిష్టయ్య సంగనభట్ల**

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయి. మూడు దశాబ్దాలుగా ఐక్యరాజ్యసమితి అక్టోబరు 13నాడు ప్రకృతి విపత్తుల నివారణ దినోత్సవాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విపత్తుల ద్వారా కలిగే ఆర్థిక నష్టాలను తగ్గించుకునే అంశాన్ని నినాదంగా ఐరాస స్వీకరించింది. ఈ సందర్భంగాప్రకృతివైపరీత్యాల గురించి అవగాహన కలిగిఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతి వనరులను ధ్వంసం చేసి ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లీష్‌లో డిజాస్టర్ అంటారు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి,పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జలవైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌరజ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణుబాంబులు లాంటివి మానవ కారక విపత్తులు విపత్తుల కిందకి వస్తాయి. విపత్తుల వల్ల వరదలు 30శాతం, తుఫానులు 21శాతం కరవులు 19 శాతం,మహమ్మారి వ్యాధులు 15 శాతం, భూకంపాలు, సునామీలు 8శాతం, భూతాపాలు 4శాతం, హిమపాతాలు 11శాతం, అగ్నిపర్వతాలు 1శాతం, కీటకదాడులు 1 శాతం, నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం భారతదేశంలో సంభవించే విపత్తులవల్ల జాతీయ ఆదాయంలో యేటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్ రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటివరకు భారతదేశంలో ప్రపంచంలోనూ ఎక్కువసార్లు, సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదికపేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక కుండబద్దలు కొట్టింది. 20ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7950 కోట్ల డాలర్లు నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ దేశాలు నష్టపోయిన మొత్తంవిలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు20ఏళ్ల వ్యవధినష్టాలకంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తులవల్ల నష్టపోతున్న వారిసంఖ్య 211 మిలియన్లు. విపత్తుల భారత్‌లోఏటా 10బిలియన్ల డాలర్ల నష్టంజరుగుతోంది. మనదేశంలో భూమివరదలకు 12శాతం గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ రిపోర్టులప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలుఏడు కేంద్రపాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏదోఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపరచాల్సిన అవసరంఉంది. నష్టం అంచనాలో పౌరసమాజం,స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా గొలుసుకట్టు హరితవనాల పెంపకానికి, మడఅడువలపునరుద్ధరణకు ప్రత్యామ్నాయ నవీకరణ నిధులను సమకూర్చాలి. ●

# సమాంతర అధికారులు అవసరమా?

**బి.లలితానంద ప్రసాద్**

సమాజ సమగ్ర ప్రగతికి విద్య పునాది. దానిపైనే వర్తమానం, భవిష్యత్తు ఆధారపడేది. అలాంటి విద్యకు సంబంధించి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు, వారి స్థాయిలో మౌలిక మార్పులు తెస్తున్నాయి. వీటిలో చట్రం (స్ట్రక్చర్) దగ్గర నుండి బోధనా మాధ్యమం, పాఠ్యాంశాల వరకు ఉన్నాయి. మంచి కొరకు మార్పు ఎప్పుడైనా అవసరమే. తప్పనిసరి. అయితే అంతిమంగా అవి ఎలాంటి పరిణామాలకు, పర్యవసానాలకు దారితీస్తుందన్న విచక్షణ, వివేకాలతో జరగాలి. వీరు తెచ్చిన, చేస్తున్న ఈ మార్పులు ఇవన్నీ ఎంతవరకు వాస్తవ దృక్పథంతో, బహుముఖ సత్ఫలితాలను అందించేవిగా ఉన్నవి అన్నది సందేహాస్పదం. ఇందుకు వీటిపై జరిగిన, జరుగుతున్న వివాదాలు ప్రత్యక్ష నిదర్శనం. ఏ స్థాయిలో ఏ అంశంపై ఎవరు నిర్ణయాలైనా వారికి గల భిన్న ప్రత్యామ్నాయాలపై వాటినాణ్యతపై ఆధారపడి ఉంటుంది. ప్రత్యామ్నాయాలలో అన్ని విధాల ఉత్తమమైనది ఎంచుకోవడమే సరైన నిర్ణయం కాగలదు. ప్రత్యామ్నాయాలు వాటిలో ఉత్తమమైన వాటి ఎంపిక ప్రక్రియలో భాగస్వాములైన వారి ప్రజ్ఞపైన, ప్రజల పట్ల వారి చిత్తశుద్ధి, వృత్తిపట్ల నిబద్ధత ఉంటేనే అది సాధ్యం. వాటికి అనుగుణంగానే తదుపరి అన్ని పర్యవసానాలు, పరిణామాలు ఉంటాయి. ఇలాంటి వాటి అంచనాల్లో ఆలోచనాపరులు, పరిశీలకులు కూడా రాగద్వేషాలకు అతీతంగా ఉండి స్పందించాలి. అన్నింటా విషయం ప్రాధాన్యత ముఖ్యం. ఏకైక ప్రాధాన్యంకావాలి. సమాజ వికాసం, పురోగతిలో ప్రాథమిక విద్య కీలకం. దీని వేళ్ల పటిష్టతపైనే జాతీయ వృక్షం వికసించి పదికాలాలపాటు వర్ధిల్లుతుంది. దీనికి సంబంధించి నిరంతరం వస్తున్న మార్పులు, సామాజిక స్పృహగల వారికి భవిష్యత్‌పట్ల భయాందోళన కలిగిస్తున్నాయి. వీటిలో అనేకం తరగతుల విభజన, విలీనం, సిలబస్‌లో మార్పు, బోధనా మాధ్యమం లాంటి వాటిపై ఇప్పటికే సుదీర్ఘ వాదోపవాదనలు జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. ఈ పరంపరలో ఇటీవలరాష్ట్రంలో మండలస్థాయిలో విద్యాధికారులను రెట్టింపు చేసి బాధ్యతలు పంచాలని సరికొత్త నిర్ణయం తెరపైకి వచ్చింది. దీనికి ప్రేరేపించిన కారణాలు ఏమైనా, నేపథ్యం ఎలా ఉన్నా దీనివలన అన్ని విధాల మేలు కన్నా హానీ ఎక్కువ అనేది సర్వత్ర వినిపిస్తున్నది. వీటిపై తప్పక సంబంధిత బాధ్యులంతా దృష్టి పెట్టాలి. ఈ మండల విద్యాధికారుల రెట్టింపు కారణంగా దాదాపు 679 మంది ఎంఈఓలు అదనంగా గెజిటెడ్ అధికారులుగా నియమితులవుతారు. వీరికొరకు అదనంగా అయ్యే భారమంతా సామాన్య ప్రజలు మోయాల్సి ఉంది కదా? వీరివలన ఎలాంటి అదనపు ఉపయోగం ఉండటానికి అవకాశం లేనప్పుడు ప్రజలపై ఈ అదనపు భారం మోపడం భావ్యమేనా? ఇప్పటికే భారీ ప్రభుత్వాలని, వారి యంత్రాంగాన్ని, వాళ్ల అధికారి అనుబడే ప్రతి ఒక్కరిని అన్ని విధాలా మోసేటువంటి సామాన్యుని ఎముకలలోని మూలుగు అరిగిపోయింది. ఇక అదనంగా వీరిని కూడా భరించు శక్తి వారికి ఎక్కడిది? ఒకే ఒరలో ఇరువురు ఎలా ఇముడుతారు? ఇది కొండ నాలుక సామెత కాదా? ఈఎంఇఓల పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత లాంటి విద్యాసంస్థలు ఉంటాయి. వారి బాధ్యత ప్రాంత పరిధిలోనే పరిమితమై ఉంటుంది. అంచెలంచెల పాలన పర్యవేక్షణలో వారి అంకితభావం, సాధికారత, కార్యాచరణలో, కర్తవ్య నిర్వహణ నైపుణ్యంలో ప్రతిఫలిస్తూనే ఉంటుంది. ప్రస్తుతం వారి పనితీరును పటిష్టత కొరకు మెరుగుపరచి మంచి ప్రమాణాలు తీసుకురావడానికి అన్ని విధాలా ప్రయత్నించాలి. అందుకై తగు రీతిలో మార్పులు తీసుకురావచ్చు. ఇటీవల ప్రభుత్వ పరీక్షల ఫలితాలు, నానాటికీ సిలబస్ పెరిగి ప్రమాణాలు తగ్గటం, ప్రభుత్వ పాఠశాలల నుండి తిరిగి ప్రైవేట్ స్కూళ్లకి పిల్లలు మళ్లడం వాటి అవశ్యకతను సుస్పష్టంగా తెలుపుతున్నాయి. ఇందుకు ప్రతిగా వారికి సమాంతరంగా మరొకరిని బాధ్యతల పంపిణీ పేరుతో తీసుకురావడంలో ఏమాత్రం ఔచిత్యం కనిపించదు. ఇంతేకాక ఈ కారణంగా ఒకే వ్యవస్థలో, ఒకే రంగానికి సంబంధించి, ఒకే విద్యారంగంలో పని చేయాల్సిన వారిని సమాంతరంగా నియమించిన కారణంగా రాబోవు పరిణామాలకు ఎవరు బాధ్యులు? పలురూపాల్లో దైనందిన కార్యాచరణలో పరస్పర ఘర్షణలకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఈ కారణంగా అవకాశం కల్పించినట్లు కాదా? ఒకసారి ఏర్పడినఈ ఘర్షణ వాతావరణాన్ని ఎవరు ఎంత కాలం సరిదిద్దగలరు? అవకాశవాదులు, స్వార్థపరులు వీటిని స్వప్రయోజనాలకు వృత్తి ఔన్నత్యాన్ని బలిపెట్టి వినియోగించుకోకుండా ఉంటారా? అందువలన వాటిల్లు అరిష్టాలకు ముగింపు ఎప్పుడు? మరోవంక రెండు అధికార కేంద్రాల కారణంగా ఇప్పుడు ఏం జరుగుతున్నదో అన్నింటా నిత్యం చూస్తూనే ఉన్నాం. వాటి దుష్ఫలితాలు వివిధ రూపాల్లో ప్రతి ఒక్కరం అనుభవిస్తూనే ఉన్నాం. ఇవి, ఇలాంటివి ఇక్కడ కూడా పునరావృతం కావనే పూచీ లేదు. వాటి విపరిణామాల దుష్ప్రభావం విద్యావ్యవస్థపై అందునా భవిష్యత్తు పౌరులైన బాలబాలికలపై బహురూపాల్లో పడుతుంది. వీటిని ఆ పసిహృదయాలు ఏవిధంగా ఎదుర్కోగలవు? అది వారిదైనందిన విద్యాభ్యాసాన్ని ఆటంకపరచకుండా ఉంటుందా? ఇలాంటి అనేక బాలల శ్రేయస్సు కోరే మౌలికప్రశ్నలకు బదులేది? రాష్ట్రంలోని నాడు-నేడు పేరుతో మెరుగుపరచిన పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు నిష్పాక్షిక ఆలోచనాపరుల అందరి మన్ననలు పొందాయి. అందుకు ఇలాంటి అనుచిత నిర్ణయాలు ప్రతి బంధకం అవుతాయి. కాబట్టి తప్పక పునరాలోచించాలి. లేకప్రస్తుతం ఉన్నవారికి సహాయకులుగా నియమించి అవసరమైతే ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలి. ఇప్పటికే ఈ నిర్ణయంపట్ల ఎంఈఓలు అందరూ కక్కలేకమింగలేక ఎంతో మదనపడుతున్నారు. వారిని నిస్సహాయ అసంతృప్తి, అసహనం అంతరంగంలో నివురుగప్పి నిప్పులా రగులుతూనేఉంటుంది. అది తప్పక వారి దైనందిన కర్తవ్య నిర్వహణలో ఏదోరీతిలో ప్రతిఫలిస్తుంది. అంతిమంగా ఆక్రీనీడలు అధ్యాపక వర్గంపైన పలువిధాలా ప్రసరింపక మానవు. ఇప్పటికే రాష్ట్రంలో అధ్యాపకులు ప్రభుత్వం పరస్పరం కక్షదారులుగా పలుసందర్భాల్లో వ్యవహరించడం సర్వసాధారణం అవ్వటం విచారకరం. మండల పరిధిలోని మిగతా ఏవిభాగం రెవెన్యూ, డెవలప్‌మెంట్,వ్యవసాయ, ఇంజినీరింగ్ విభాగాల్లోలేని ఈ సమాంతర అధికారులు అవసరంఎంతో కీలకమైన ఈ విద్యాధికారుల విషయంలో ఎందుకు అవసరమైంది? ఈ నిర్ణయానికి నేపథ్యం ఏదైనా ఇవన్నీతప్పక గమనంలోకి తీసుకోవాలి. ఈరంగంలో ఉద్యోగులకు చెందినహక్కులకు సంబంధించి ఏకీకృత సర్వీసు నిబంధనల సమస్యను సహృదయంతో సానుకూలంగా పరిష్కరించాలి. తద్వారా ప్రస్తుత విద్యాప్రమాణాలు, భవిష్యత్తు విద్యావ్యవస్థ పటిష్టత,ప్రమాణాలు,బాలల భవిష్యత్తు మెరుగుపడగల అవకాశంఉంది. ప్రజ్ఞతో కూడిన సరైన ప్రత్యామ్నాయాలలో ఉత్తమమైనవి ఎంచుకొని నిర్ణయాలు తీసుకోవాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నష్టాల భర్తీకి ఆయిల్ కంపెనీలకు భారీ ప్యాకేజి

**రూ.22 వేల కోట్ల గ్రాంటుకు కేబినెట్ ఆమోదం**

**రైల్వే ఉద్యోగుల బోనస్ చెల్లింపునకు కేబినెట్ ఓకే**

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వరంగ చమురు సంస్థలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఆర్థిక సాయం ప్రకటించింది. గత రెండేళ్లలో వంటగ్యాస్ విక్రయాల్లో వచ్చిన నష్టాన్ని భర్తీ చేసేందుకు వీలుగా ఆయా సంస్థలకు పరిహారం ఇవ్వాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా చమురు మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలకు వన్‌టైం గ్రాంట్ కింద రూ.22 వేల కోట్లు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. గత రెండేళ్ల కాలంలో అంతర్జాతీయంగా వంటగ్యాస్ ధరలు దాదాపు 300 శాతం పెరిగినప్పటికీ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఈ మూడు సంస్థలు వినియోగదారులకు వంటగ్యాస్ సరఫరా చేసినట్లు తెలిపింది. అలాగే రైల్వే ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ఉత్పత్తి ఆధారిత బోనస్‌ని ప్రకటించింది. 78 రోజుల వేతనాన్ని బోనస్‌ను ఇస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం ఇందుకోసం రూ.1832.09 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపింది. పిఎల్‌బి చెల్లింపులకు గాను నెలకు రూ.7 వేల చొప్పున లెక్కించి అర్హులైన 11.27 లక్షల మంది ఉద్యోగులకు బోనస్‌గా ఇవ్వనున్నారు. దీంతో ఉద్యోగులకు గరిష్ఠంగా రూ.17,951 చొప్పున బోనస్‌గా వచ్చే అవకాశం ఉంది. ప్రయాణికులు, వస్తు రవాణా సేవలందించడంలో రైల్వే ఉద్యోగులు కీలక పాత్ర పోషించి ఆర్థిక వ్యవస్థకు ఉత్ప్రేరకంగా పనిచేశారని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రశంసించారు. లాక్‌డౌన్ సమయంలోనూ ఆహారం, ఎరువులు, బొగ్గు, ఇతర నిత్యావసర వస్తువులను నిరంతరాయంగా తరలించేందుకు సహకరించారన్నారు. మల్టీస్టేట్ కోఆపరేటివ్ సొసైటీ సవరణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. 15వ ఆర్థిక సంఘం నాలుగేళ్ల కాలానికి ప్రత్యేక అభివృద్ధి పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.



# లక్ష్మణరేఖ ఎక్కడ ఉందో మాకు తెలుసు

## నోట్ల రద్దు కేసులో కేంద్రానికి సుప్రీం చురకలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** ప్రభుత్వ విధాన నిర్ణయాల సమీక్షపై లక్ష్మణరేఖగురించి తమకు తెలుసునని అయితే ఈసమస్య కేవలం విద్యాపరమైన కసరత్తుగా మారిందా లేదా అనే నిర్ధారణకు రావాలంటే 2016 నోట్లరద్దునిర్ణయాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. రాజ్యాంగ ధర్మాసనం ముందు ఏదైనా సమస్య తలెత్తినపుడు సమాధానం చెప్పడం తన విధి అని గమనించిన జస్టిస్ ఎస్‌ఎ నజీర్‌నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులధర్మాసనం కేంద్రాన్ని భారతీయ రిజర్వుబ్యాంకులను తమ వివరణ ఇవ్వాలని ఆదేశించింది. 500 నోట్లరద్దును సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్లపై సమగ్ర అఫిడవిట్లు ఇవ్వాలని సుప్రీం ఆదేశించింది. వెయ్యినోట్ల రద్దుపై చట్టాన్ని సరైన కోణంలో సవాలుచేయనిపక్షంలో సమస్య తప్పనిసరిగా విద్యాపరంగానే ఉంటుందని అటార్నిజనరల్ ఆర్ వెంకటరమణి పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థకు హానికలిగించే అక్రమ నగదు బదిలీని అరికట్టేందుకు అధిక విలువకలిగిన బ్యాంకునోట్లను ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధిక విలువకలిగిన బ్యాంకునోట్లచట్టం 1978లో ఆమోదించామని అడ్వకేట్‌జనరల్ తెలిపారు. ఈ కసరత్తు విద్యాపరంగా ఉందా లేక అసంబంధంగా మారిందా అన్నది ప్రకటించాలంటే ఇరుపక్షాలు అంగీకరించనందున సమగ్రపరిశీలన అవసరమని పేర్కొన్నారు. లక్ష్మణరేఖ ఎక్కడ ఉందో మాకు ఎల్లప్పుడూ తెలుసని కానీ అదిచేసిన విధానాన్నే పరిశీలించాలని జస్టిస్‌లు బిఆర్ గవాయి, ఎఎస్‌బోపన్న, వి. రామ సుబ్రహ్మణియన్, బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా విద్యారంగ సమస్యలపై కోర్టుసమయాన్ని వృధా చేయకూడదని అన్నారు. పిటిషనర్ వివేక్ నారాయణ శర్మ తరపున సీనియర్ న్యాయవాది శ్యామ్‌దివాన్ మాట్లాడుతూ ఈకేసులను రాజ్యాంగ ధర్మాసనం ముందు ఉంచాలని మునుపటి బెంచ్ చెప్పినందున రాజ్యాంగ ధర్మాసనం సమయం వృధా అనే పదాలు తనను ఆశ్చర్యపరిచాయన్నారు. సీనియర్ న్యాయవాది చిదంబరం తన వాదనలు వినిపిస్తూ ఈసమస్య అకడమిక్‌గా మారలేదని, అత్యున్నత న్యాయస్థానం నిర్ణయించాల్సి ఉందన్నారు. ఈ తరహా నోట్లరద్దుకు పార్లమెంటుప్రత్యేక చట్టం అవసరయిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇపుడు ఈకేసును నవంబరు తొమ్మిదవ తేదీకి విచారణ చేస్తామని వాయిదావేసింది. 2016 డిసెంబరు 16న అప్పటి చీఫ్‌జస్టిస్ టిఎస్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసంన నిర్ణయం చెల్లుబాటు ఇతర సంబంధిత అంశాలను అధికారిక ప్రకటనకోసం ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనానికి సూచించింది. బ్యాంకు ఖాతాలలో జమచేసిన నిధులనుంచి నగదు ఉపసంహారణపై పరిమితి చట్టంలో ఎటువంటి ఆధారంలేదని, మరియు ఆర్టికల్ 14,19, 21ని ఉల్లంఘించినట్లుందా అన్నది ధర్మాసనం పరిశీలనలో ఉండాలన్నారు. 14వ అధికరణం చట్టంముందు సమానత్వాన్ని అందిస్తుందని, 19వ అధికరణం వాక్, భావప్రకటనాస్వేచ్ఛకు సంబంధించినదని, 21వ అధికరణం జీవితం వ్యక్తిగత స్వేచ్ఛను రక్షించే ప్రాథమిక హక్కుతో వ్యవహరిస్తుందని అన్నారు. ధర్మాసనం విచారణకోసం అనేక ప్రశ్నలను కూడా రూపొందించింది.

## బస్టాండ్‌లోనే విద్యార్థుల పెళ్లి చివరకు అరెస్టు చేసిన పోలీసులు

**చెన్నై, అక్టోబరు 12:** పెళ్లంటే ఆటలాడినంత ఈజీ అనుకున్నాడు ఒక యువకుడు. తనకు నచ్చిన అమ్మాయికి బస్టాండ్‌లోనే తాళి కట్టేశాడు. ఇక పెళ్లిచేసుకున్నాను కదా అని సంబరపడిపోయాడు. ఆ విద్యార్థిని కూడా ముసిముసి నవ్వులతోమురిసిపోయింది. కానీ చివరకు ఆ యువకుడు కటకటాల పాలయ్యాడు. తమిళనాడులోని కడలూరుజిల్లాకు చెందిన 17 ఏళ్లయువకుడు పాలిటెక్నిక్ చదువుతున్నాడు. తనకు తెలిసిన 16 ఏళ్ల అమ్మాయి ఇంటర్ చదువుతోంది. వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అయితే బస్టాండ్‌లోనే ఆ విద్యార్థినికి యువకుడు తాళికట్టేశాడు. ఫ్రెండ్స్ కూడా పూలు చల్లి ఆశీర్వదించారు. పెళ్లిచేసుకున్నామని ఎంతో సంతోషపడిన వారికి ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్‌కావడంతో పోలీసులు స్పందించారు. చైల్డ్ మ్యారేజ్ చట్టం కింద వారిపై పోలీసులు కేసులునమోదుచేసారు. పాలిటెక్నిక్ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ అమ్మాయికి వారి తల్లి తండ్రులకు పోలీసులు కౌన్సెలింగ్‌నిర్వహించారు. బాలల సంక్షేమ అధికారి రమ్య నేతృత్వంలో ఈఘటనపై అధికారుల బృందం విచారణ జరుపుతోంది. విద్యార్థుల పెళ్లి విడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన బాలాజీ గణేశ్‌ను కూడా అరెస్టుచేసారు.



## మీ పిల్లల్ని స్కూలుకు పంపిస్తున్నారా?

## త్రిపుర పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశ్నలు

**అగర్తలా, అక్టోబరు 12:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈశాన్య రాష్ట్రం త్రిపురలో పర్యటించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం అగర్తలా విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు గవతర్నర్ సత్యనారా యణ్ ఆర్య, సిఎం మాణిక్ సాహా, కేంద్ర సహాయ మంత్రి ప్రతిమ భౌమిక్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా నర్సింగర్ చేరుకున్న రాష్ట్రపతి ముర్ము హైకోర్టు సిజె జస్టిస్ ఇంద్రజిత్ మహంతితో కలిసి జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె దుర్గాబారి తేయాకు ఎస్టేట్‌ను సందర్శించారు. అక్కడి తేయాకు కార్మికులతో కాసేపు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిని రాష్ట్రపతి పలు ప్రశ్నలు అడిగారు. మీ పిల్లల్ని పాఠశాలలకు పంపిస్తున్నారా? మీకు ఉచిత బియ్యం, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? అని అష్టమి ముండా అనే మహిళను రాష్ట్రపతి అడిగారు. ఈ పర్యటనలో తన వెంట ఉన్న సిఎం మాణిక్ సాహా, స్థానిక ఎమ్మెల్యే కృష్ణధాన్ దాస్‌లను గుర్తుపట్టగలరా? అని కార్మికుల్ని అడగ్గా వారంతా తెలుసు అన్నట్లుగా స్పందించారు. వీళ్లు ఇక్కడివారే మీకు ఏ సమస్య ఉన్నా వారిని సంప్రదించండి అని తేయాకు కార్మికులకు రాష్ట్రపతి సూచించారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతి త్రిపుర స్టేట్ రైఫిల్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తేయాకు కార్మికులతో రాష్ట్రపతి మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే దాస్ మీడియాతో మాట్లాడారు. తొలిసారి ఒక రాష్ట్రపతి తమ తేయాకు ఎస్టేట్‌ను సందర్శించారని ఎంతో గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి రాక సందర్భంగా తేయాకు గార్డెన్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2135, మృతులు 9

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,18,533

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2135 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,18,533కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,40,63,406 మంది కోలుకోగా 26,292మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# రిటైల్ ద్రవ్యోల్బణం 7.41%

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** భారత్‌లో రిటైల్‌ద్రవ్యోల్బణం సెప్టెంబరులో 7.41శాతానికిపెరిగింది. గడచిన ఏప్రిల్‌నుంచి చూస్తే అత్యంత గరిష్టానికి చేరింది. ఆహారం, విద్యుత్ వ్యయాలుపెరగడంతో ఏప్రిల్‌నుంచి గరిష్టస్థాయిలోపెరిగినట్లు తెలుస్తోంది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన గణాంకాలనుచూస్తుంటే సిపిఐ ద్రవ్యోల్బణం ఏడాది క్రితం ధరలతరహాలోనే నమోదయింది. గత ఏడాది ఇదేనెలలో కూడా 7.41శాతంగా నమోదయింది. అదే అంతకుముందు ఆగస్టునెలలో ఏడుశాతంగా ఉంది. ధరలపెరుగుదలకారణంగా ఆర్‌బిఐ తన మానిటరీ పాలసీ కమిటీలో ద్రవ్యోల్బణం ప్రామాణికంగా వడ్డీరేట్లను మరోసారి సరవించే అవకాశాలున్నాయని నిపుణులుచెపుతున్నారు. కీలక రెపోరేట్లను మూడేళ్ల గరిష్టానికి అంటే 5.9శాతానికి పెంచింది. నాలుగుసార్లు రెపోరేట్లను పెంచింది. కేంద్ర బ్యాంకు మరింతగా పాలసీ సిరవణలకు వచ్చే అవకాశాలను ఈ ద్రవ్యోల్బణ పెరుగుదల స్పష్టంచేస్తోంది. ఆర్‌బిఐ గవర్నర్‌శక్తికాంతదాస్ గతంలోనే ద్రవ్యోల్బణం కట్టడికిచర్యలుచేపట్టాల్సి ఉందని, ఆర్థికవృద్ధిపై ఈ ప్రభావం పడకుండాచూడాలని తెలిపిన సంగతి తెలిసిందే. రిటైల్‌ద్రవ్యోల్బణంలో ఎక్కువగా ఆహార విభాగంలోనే ధరలుపెరిగాయి. నిత్యావసర పంటలు గోధుమలు, బియ్యం, పప్పుదినుసులు వంటివి గృహావసరాల బడ్జెట్‌ను పెంచుతూ పోయాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగాకూడా కొన్ని పరిణామాలు ధరలపై ప్రభావంచూపించాయి. నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు ఇప్పటికే కొవిడ్ సంబంధిత ఆర్థిక షాకులు ఎదుర్కొంటున్నది.ఆహారం, ఇంధన ధరలుపెరగడంతో సామాన్యమధ్యతరగతి ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 79 నుంచి 82 రూపాయలకు చేరింది. ఇప్పటివరకూ డాలరుతో చెలామణిచూస్తే పదిశాతం వరకూ తగ్గింది. దీనితో రిజర్వుబ్యాంకు డార్లకొనుగోలుపై దృష్టిపెట్టింది. 100 బిలియన్ డాలర్లుతో డాలర్లకొనుగోలుకు మార్కెట్ జోక్యంతో కొంతమేర కట్టడి అయింది. డాలర్‌చెలామణి పెరగడంవల్లనే భారత్ విదేశీ మారకద్రవ్యనిల్వలు అడుగంటిపోతున్నాయి.





## శాశ్వత అధ్యక్ష పదవి కోసం

# జిన్‌పింగ్ కలలు

## కమ్యూనిస్టు సమావేశాలే ఇందుకు వేదిక

**బీజింగ్, అక్టోబరు12:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం అయిన చైనా అధ్యక్షుడిగా జీజిన్‌పింగ్ మూడోసారి ఆదేశ అధ్యక్షుడగా వచ్చేందుకు తన శక్తియుక్తులన్నీ ప్రయోగిస్తున్నారు. ఈనెల 16వ తేదీ జరిగే 20వ చైనా కమ్యూనిస్టుపార్టీ మావేశాల్లో మరోసారి అధ్యక్షుడిగా కొనసాగేందుకు అవసరమైన కసరత్తులు వేగవంతంచేసారు. మావో జెడాంగ్ తర్వాత జిన్‌పింగ్ అత్యంత శక్తివంతమైన సమర్థనేతగా చైనాలోకనిపిస్తున్నట్లు రాజకీయ నిపుణుల విశ్లేషణ. ఎనిమిదవ కమ్యూనిస్టు కాంగ్రెస్‌లో కమ్యూనిస్టు ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్ కాలక్రమేణా పార్టీపై పట్టు బిగించారు. చైనాను సమిష్టి నాయకత్వ సాంప్రదాయ నుంచి బైటికి తెచ్చేందుకు కృషిచేసాడు. కొన్నిసార్లు నిస్పందేహంగా, కొన్నిసార్లు సంయమనం పాటించి అన్ని వ్యూహాలద్వారా తన ప్లాన్ చాపకిందనీరులా అమలుచేసాడు. అయితే వాటిని అమలుచేడం అంత తేలికకాదని తేలిపోయింది. 2013లో చైనా అధ్యక్ష బాధ్యతలు తర్వాత జిన్‌పింగ్ ద్రోహులు, అవినీతిపరులు, అసమర్థులని భావించే అధికారులను తొలగించాలనే నిర్ణయించారు. ఆ ఖాళీ స్థానాలను తనమిత్రపక్షాలతో భర్తీచేయడంతో జిన్‌పింగ్ అధికారాలు పటిష్టంచేసుకున్నారు. జిన్‌పింగ్ తన పదవీకాలంలో ఇప్పటివరకూ 47 లక్షలమంది అధికారులపై విచారణలు జరిపించారని అంచనా. 2013లో పదవికి వచ్చినా 2015 తర్వాత చైనా ఆర్మీపై తన పట్టును బలోపేతం చేసేందుకు కృషిచేసారు. చనిపోయేంతవరకూ చైనాకు శాశ్వత అధ్యక్షుడుగా కొనసాగాలనికలలు కంటున్న జిన్‌పింగ్ కలలకు ఆదేశ సైన్యం ప్రతిబంధకం కావచ్చు.
ముందే పసిగట్టిన జిన్‌పింగ్ అన్ని తిరుగుబాట్లను అరికట్టేందుకు 2015నుంచి సైన్యంలో విస్తృత సంస్కరణలు తొలగింపులను షురూ చేసారు. తనకు నమ్మకస్తులైన వారిని ఉన్నతస్థానాల్లో నియమించుకున్నాడు.

# సైనిక శక్తితో సెమీకండక్టర్ సంస్థలను స్వాధీనం చేసుకోలేరు

## స్పష్టం చేసిన తైవాన్ ఆర్థిక మంత్రి వాంగ్ మెయి హువా

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** తమ దేశం క్షేమంగా ఉంటేనే ప్రపంచానికి సెమీకండక్టర్ల సరఫరాలు సురక్షితంగా ఉంటాయని తైవాన్ ఆర్థిక మంత్రి వాంగ్ మెయి హువా పేర్కొన్నారు. ఆమె అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా చిప్స్ సరఫరాపై కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా ఏ మాత్రం దుందుడుకుగా వ్యవహరించినా దానికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సైనిక శక్తితో తమ సెమీకండక్టర్ సంస్థలను స్వాధీనం చేసుకోలేరన్నారు. వాంగ్ తన పర్యటనలో భాగంగా సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో మాట్లాడారు. తైవాన్ విషయంలో జోక్యం చేసుకొంటే చైనాపై ఆ ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమె పరోక్షంగా హెచ్చరించారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన చిప్స్ తయారీ కాంట్రాక్టర్ అయిన తైవాన్ సెమీకండక్టర్ మానిఫ్యాక్చరింగ్ కంపెనీని సైనిక శక్తితో స్వాధీనం చేసుకుంటే అది కార్యకలాపాలను నిలిపివేస్తుందని పేర్కొన్నారు.
తైవాన్‌కు ఏమి జరిగినా దాని ప్రతికూల ప్రభావం ప్రపంచంపై పడుతుంది అని గతంలో అమెరికా మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చేసిన వ్యాఖ్యలను వాంగ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇదే విషయాన్ని తాను మరోరకంగా చెప్పాలనుకుంటున్నట్లు వెల్లడించారు. తైవాన్ క్షేమంగా ఉంటే ప్రపంచ సెమీకండక్టర్ల సరఫరా వ్యవస్థ సురక్షితంగా ఉంటుంది. అమెరికా దాని మిత్రదేశాలతో కలిసి అత్యంత సమర్థంగా చిప్స్ ఉత్పత్తి చేయడానికి తైవాన్ అత్యంత ఆసక్తిగా ఉంది అని పేర్కొన్నారు. అమెరికా, తైవాన్ సంబంధాలు బలోపేతం చేయడంపై అమెరికా కాంగ్రెస్‌లోని రెండు వర్గాలు మద్దతునివ్వడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. అమెరికా దేశీయంగా చిప్స్ తయారీ పరిశ్రమను ప్రోత్సహించడంపై తాము ఆందోళన చెందడం లేదని వాంగ్ పేర్కొన్నారు. తైవాన్‌లో దాదాపు 40 ఏళ్లుగా నిర్మించుకొంటూ వచ్చిన సెమీకండక్టర్ పరిశ్రమ చాలా బలంగా ఉందని పేర్కొన్నారు. తైవాన్ వంటి మరో సరఫరా వ్యవస్థను సృష్టించడంగానీ, భర్తీ చేయడంకానీ చాలా కష్టమని వాంగ్ పేర్కొన్నారు.



## నరబలి కేసులో నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ

కోచి, అక్టోబరు 12: కేరళలోని పతనంతిట్టలో నరబలికి పాల్పడ్డారని అరెస్టుచేసిన నిందితులు ముగ్గురికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించారు. కడవంత్ర పోలీసులు బుధవారం ఉదయం ఎర్నాకుళంలోని జ్యుడిషియల్‌ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మహ్మద్‌షఫీ, భగవత్‌సింగ్, ఆతనిభార్య లైలాలను హాజరుపరిచారు. మృతురాలు పద్మసోదరి పళని అమ్మ ఫిర్యాదు మేరకు కేరళపోలీసులు దర్యాప్తు చేపట్టారు. లాటరీ టికెట్లు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్న పద్మ ఈ ఏడాది సెప్టెంబరు 26 నుంచి కనిపించకుండాపోయిందని ఎమ్మెల్యే పళని అమ్మ ఫిర్యాదుచేసారు. గతనెల 26న షఫీ ఆమెను వాహనంలో తీసుకెళ్లినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడు బాధితురాలిని వాహనంలో తీసుకెళుతున్న దృశ్యాలు సిసిటివి విజువల్స్ నుంచి లభించాయనిపోలీసులు అందచేసిన రిమాండ్‌రిపోర్టులో వెల్లడించారు. నిందితుడిని పోలీసు శైలిలో విచారించగా ఆరోజు పతనంతిట్ట జిల్లా ఎలంతూరులోని ఓ ఇంట్లో ఆమెను ముగ్గురుకలిసి హత్యచేసినట్లు తేలింది. ఒక అడల్ట్‌మూవీలో నటించేందుకు డబ్బులు ఇస్తానని నిందితులు ఆమెకు ఎరవేసినట్లు నివేదికలో వెల్లడించారు. రిమాండ్‌రిపోర్టుప్రకారం ఈ ఏడాదిజూన్‌లో రోస్లిన్ అనే మరో మహిళను నిందితులు హత్యచేసినట్లు దర్యాప్తులో తేలింది. హత్యకు గురైన ఇద్దరు మహిళల మృతదేహాలను ఇంటి ఆవరణలో వెలికితీసారు. ముగ్గురునిందితుల్లో సింగ్ ఆతనిభార్య లైలాలు భౌతిక శ్రేయస్సుకోసం నరబడికి కుట్రపన్నారు.



నిందితులు బాధితురాలి శరీరాన్ని 56 ముక్కలుచేసి నరబలి ఇచ్చినట్లు తేలింది. ఇందుకోసం తవ్విన గుంతల్లోనే శరీరభాగాలను పూడ్చిపెట్టినట్లు రిమాండ్‌రిపోర్టులోపేర్కొన్నారు. బాధితురాలిని తీసుకెళ్లేందుకు ఉపయోగించిన వాహనం నిందితులు ఉపయోగించిన మొబైల్ ఫోన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును మరింతగా విచారించేందుకు బాధితులకు సంబంధించిన మొత్తం వస్తువులను స్వాధీనం చేసుకునేందుకు నిందితుల కస్టడీ అవసరమని పోలీసులు కోర్టుకు నివేదించారు.



## వివిటి,ఎపి, ఐబిఎస్ గ్లోబల్ మధ్య అవగాహనా ఒప్పందం

**చెన్నై, అక్టోబరు 12 ప్రభాతవార్త :** విఐటి-ఎపి విశ్వవిద్యాలయం మరియు ఐబిఎస్ గ్లోబల్ మధ్య అవగాహనా ఒప్పందం జరిగింది. మంగళవారం జరిగిన కార ్యక్రమంలో అవగాహనా ఒప్పందాని ్న ఇరు సంస్థల ప్రతినిధులు కుదుర్చుకున్నారు. ఐబిఎస్ గ్లోబల్ ఒక పోలండ్ ఆధారిత సంస్థ. సాంకేతిక ఉత్పత్తి అభివృద్ధికి సహకరించడానికి మరియు ప్రపంచ స్థాయిలో విఐటి-ఎపి విశ్వవిద్యాలయం ఆవిష ్కరణలను ప్రోత్సహించడానికి, వివిధ కార్యక్రమాలు మరియు ఈవెంట్‌లను అమలు చేయడానికి ఐబిఎస్ గ్లోబల్ తన మద్దతును అందిస్తుంది. ఇన్నోవేటర్లు మరియు స్టార్టప్‌లకు నిధులు మంజూరు అవకాశాలను అన్వేషించడానికి అవాహానా ఒప్పందం ఉపయోగపడుతుందని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి తెలిపారు. ఐబిఎస్ గ్లోబల్‌తో అవగాహనా ఒప్పందం ద్వారా విఐటి-ఎపి విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఆచార్యులు అంకుర సంస్థల ఏర్పాటు మరియు నూతన ఆవిష్కరణలకు అవసరమైన గ్రాంట్ పొందేందుకు ఐబిఎస్ గ్లోబల్ సహాయపడుతుందని ఆ సంస్థ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రామన్ తేజ వెనిగళ్ల తెలియజేశారు.

## మనీలాండరింగ్‌కేసుల్లో పాక్‌ప్రధానికి ఊరట

## ఆధారాలు లేవని కొట్టివేసిన ఫెడరల్‌కోర్టు

**ఇస్లామాబాద్, అక్టోబరు 12:** మనీలాండరింగ్‌కేసులో పాకిస్తాన్‌ప్రధానితోపాటు ఆయన కుమారుడిని నిర్దోషిగా తేలుస్తూ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి చెందిన ప్రత్యేక న్యాయస్థానం బుధవారం తీర్పుచెప్పింది. ఈకేసులోప్రధాన మంత్రి షెహబాజ్ ఆయన కుమారుడు పంజాబ్ మాజీ సిఎం హంజా షెహబాజ్‌లకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లభించలేదని పేర్కొంటూ న్యాయమూర్తి ఇజాజ్ హసన్ తీర్పు వెల్లడించారు. అయితే ఈకేసులో ప్రధానమంత్రి చిన్నకుమారుడు సులేమాన్‌ను మాత్రం కోర్టు ఇప్పటికే నేరస్థుడిగాప్రకటించింది. 2019నుంచి పరారీలో ఉన్న ఆతడు యుకెలో ఉన్నట్లు సమాచారం. రూ.1600 కోట్ల పాకిస్థాన్ కరెన్సీకి సంబంధించి షెహబాజ్‌తోపాటు ఆయన కుమారులపై అవినీతినిరోధక చట్టం, యాంటి మనీలాండరింగ్‌చట్టలోని పలుసెక్షన్లకింద 2020 నవంబరులో కేసులునమోదయ్యాయి.
వీటిలో ఇప్పటికే షెహబాజ్ చిన్నకుమారుడు నేరస్థుడిగా నిర్ధారణకాగా ప్రధానిపై విచారణకొనసాగింది. ఇందులోభాగంగా తుదివాదనలు అక్టోబరు రెండోవారంలో మొదలయ్యాయి. ప్రధాని తరపున వాదనలు వినిపించిన న్యాయవాది అమ్జద్ పర్వేజ్ ఎఫ్ఐఎ చేసిన ఆరోపణలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని తెలిపింది.

## 62.78 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్‌కేసులు


## 65.64 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఎక్కడా తగ్గుతున్న దాఖలాలులేవు. కొత్తకేసులు స్వల్పస్థాయిలోనే ఉన్నా నమోదవుతూనే ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 62.78 కోట్లమందికికరోనాసోకి 65.64 లక్షలమంది చనిపోయారు. మరో 38,677 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.73కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.03 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,023 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 22.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.35 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.44 లక్షలమంది చనిపోయారు.

# వర్కింగ్ కమిటీకి ఎన్నికలు నిర్వహిస్తా పార్లమెంటరీబోర్డు పునరుద్ధరిస్తా

## కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైతే తాను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి కూడా ఎన్నికలు నిర్వహిస్తానని అధ్యక్ష రేసులో ఉన్న అభ్యర్థి శశిథరూర్ పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అమలుచేసిన డిక్లరేషన్‌నుపూర్తిగా అమలుచేస్తానని మేధోమధనం కీలకనిర్ణయాలన్నింటినీ అమలుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తిరువనంతపురం ఎంపి పేర్కొన్నారు. అలాగే పార్లమెంటరీ బోర్డు పునరుద్ధరణ అవసరమయితే ప్రస్తుత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీపరంగా అధి. కారాలను వికేంద్రీ కరించాలని, పార్టీలోని అట్టుడుగుస్థాయి ఆఫీస్‌బేరర్లకు నిజంగా అధి . కారాలు అవసరమేనన్నారు. కాంగ్రెస్ అధ్యక్షపదవిలో తాను ఎన్నికైతే పార్టీకోసం తన ప్రణాళికలు పూర్తిస్థాయిలో అమలు చేస్తానన్నారు. మా అంతర్గతంగా పార్టీని శక్తి వంతం చేసేందుకు వర్కింగ్‌కమిటీకి ఎన్నికలను పిలవడం ఒక ముఖ్యమైన కీలక అడుగు అని అన్నారు. అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పెంచుతామన్నారు. సిడబ్ల్యుసి ఎన్నికలు 25 ఏళ్లకాలంగా నిద్రాణంగా ఉన్న పార్లమెంటరీబోర్డు పునరుద్ధరణ ఏకగ్రీవంగా ఆమోదించిన ఉదయ్‌పూర్ డిక్లరేసన్‌కు అవసరమైన ప్రస్తుత సంస్థాగత రాజ్యాంగ క్రమాన్ని పూర్తిగా అమలుచేస్తానని శశిథరూర్ అన్నారు. 2020 డిసెంబరులో సంస్థాగత సంస్కరణలు రావాలని సోనియా గాంధీకి లేఖరాసిన 23 మందినేతల్లో శశిథరూర్‌కూడా ఉన్నారు. 50 సంవత్సరాలకంటే తక్కువ వయసు ఉన్నవారికి విస్తృత ప్రాతినిధ్యం కల్పించాలని అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకోసం పార్టీని సమాయత్తంచేయడానికి విస్తృత స్థాయి సంస్థాగత సంస్కరణలున్నాయని ఒకే వ్యక్తికి ఒకే పదవి ఒకే కుటుంబం ఒక టికెట్ వంటి నియమాలు అమలుకావాల్సిందేనన్నారు. పిసిసిలు, బ్లాక్‌కాంగ్రెస్ నేతలకు అధికారాలిచ్చి రాష్ట్రాల్లో పార్టీని బలపరచాలని తాను భావిస్తున్నట్లు తెలిపారు. మనందరం అన్న నినాదాన్ని ఇష్టపడతానని క్షేత్రస్థాయి నాయకులకు అధికారాలను అప్పగించడం, కార్య కర్తలను భాగస్వాములను చేయడం కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడమే పరిపాలన కీలకాంశాలన్నారు.



# వడ్డీలతో పెరుగుతున్న బకాయిలు

## ఆటుపోటుల మధ్య శ్రీకాళహస్తి మున్సిపాలిటి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పురపాలకసంఘానికి కొందరు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించకపోవటంతో అప్పులపై వడ్డీలకు వడ్డీలతో రానిబకాయిలు తడిసి మోపెడు లెక్కల్లో చూపుతుంది. అసలు కంటే వడ్డీల లెక్క నాలుగైదురెట్లు పెరిగింది. రాని బకాయిలు కోట్లలో చూపుతుంది. ఇక శ్రీకాళహస్తికి రావాల్సిన దేవస్థానం నుంచి మొత్తాలు వసూలు కావటం లేదు. అయితే చెల్లింపుల్లో దేవస్థానం నిర్లక్ష్యం వహించటంతో మున్సిపాలిటి అభివృద్ధిలో వెనుకబడుతుంది. అయితే అభివృద్ధి పనులు చేపట్టాలంటే పన్నులు వసూలు చేయాల్సిందే. 2016లో ఇక్కడ పని చేసిన ప్రస్తుత విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పని చేస్తున్న ఇఓ మున్సిపాలిటికి 2004 నుంచి ఇస్తున్న పార్కింగ్ ఫీజులు రూ.30లక్షలకు ఎగనామం పెడుతూ తీర్మానం రాసారు.దాంతో మున్సిపాలిటికి ప్రతి ఏడాది వచ్చే రూ.30లక్షలు అదాయం తగ్గింది. ఈ బకాయిలు వస్తాయా? శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో 18,414 అసెస్‌మెంట్లు ఉన్నాయి. వాటి నుంచి ప్రతి ఏటా పన్నుల డిమాండ్ రూ.8కోట్ల డిమాండ్ ఉ ంది. అయితే ప్రతి ఏడాది సిబ్బంది పరుగులు తీసి వసూళ్లు చేస్తే 90శాతం వసూలు అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం పరిస్థితి పరిశీలిస్తే ఇప్పటి వరకు రూ.3.60కోట్లు మాత్రమే వసూలు చేశారు. కమిషనర్ బి.బాలాజినాయక్ రోజూ కలెక్షన్ల జాబితా ముందుపెట్టుకొని తల పట్టుకుంటున్నారు. ఇక ప్రభుత్వ కార్యాలయాల నుంచి సుమారు రూ.2.5కోట్లు బకాయిలు వసూలు కావాల్సి ఉంది.అయితే ఈ మొత్తం వస్తుందా? లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇందులో ఉదాహరణకు శ్రీకాళహస్తి ఎంపిడిఓ కార్యాలయాన్ని పరిశీలిస్తే పన్ను వసూళ్ళు రూ.4లక్షలు కాగా దీనిపై వడ్డీ రూ.8లక్షలు వారు అసలు చెల్లిస్తామని చెల్లించారు. కానీ వడ్డీలపై వడ్డీలతో నడ్డి విరుస్తున్నారు. ఇదే పరిస్థితి దేవస్థానంకు అనుబంధంగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలిస్తే ఇక్కడ నుంచి కూడా సుమారు రూ.10లక్షలకు పైగా పన్నులు వసూలు కావస్తుందని తెలిసింది.ఈ కళాశాలను మూసివేసారు. దాంతో ఇక్కడ వసూళ్ళ కోసం కోర్టును ఆశ్రయించారు.ఇలా ప్రభుత్వ కార్యాలయాలకు సంబందించిన బకాయిలు వసూలు అవుతాయా? అని చర్చించుకుంటున్నారు. దేవస్థానం పేచీతో నష్టం: 2004కు పూర్వం దేవస్థానం కార్‌పార్కింగ్‌తో పాటు మున్సిపల్ పార్కింగ్ ఫీజులను వసూలు చేసే వారు. అయితే పుణ్యక్షేత్రంలో రెండు పార్కింగ్ ఫీజులు కట్టడానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారని భావించి ఒకే ఫీజు వసూలు చేయాలని అప్పటి నాయకులు తీర్మానించారు. అంతేకాకుండా ఇటు మున్సిపాలిటి, అటు దేవస్థానం టెండర్లు నిర్వహించటం కాంట్రాక్టర్లు మున్సిపాలిటికి సక్రమంగా చెల్లించక ఎగ్గొటడంతో ఒకే టెండర్ నిర్వహించాలనీ తీర్మానించారు. అయితే నిర్వహణను దేవస్థానంకు అప్పగిస్తూ ప్రతి ఏటా మున్సిపాలిటికి దేవస్థానం రూ.30లక్షలు చెల్లించాలనే ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు దేవస్థానమే ఏటా రూ.1.2కోట్లకు టటెండర్లు నిర్వహించి వారు వసూలు చేసుకుంటూ మున్సిపాలిటికి రూ.30లక్షలు చెల్లిస్తూ వచ్చారు. 2014లో మున్సిపాలిటి తమకు ఇవ్వాల్సిన వాటాను పెంచాలని వచ్చిన మొత్తంలో 40శాతం ఇవ్వాలని లేదంటే మున్సిపల్ నిర్వహణ కష్టంగా మారిందని మొరబెట్టుకున్నారు. 2016లో ఇక్కడ ఇఓగా పని చేసిన భ్రమరాంబ మున్సిపాలిటికి మేవమెందుకు ఇవ్వాలని పేచీ పెట్టారు.కాంట్రాక్టర్లు గిట్టుబాటు కాదని కోర్టుల్లో వ్యాజ్యాలు వేసారని పెండింగ్ పెట్టారు. అప్పటి నుంచి మున్సిపాలిటి దేవస్థానంతో పోరాడుతూనే ఉంది. సంవత్సరాలు గడిచి పోతున్నాయి. కానీ ఒప్పందం మాత్రం దేవస్థానం అమలు చేయటం లేదు. ప్రస్తుతం వచ్చిన కమిషనర్ బాలాజి నాయక్ ఈ అంశాన్ని స్థానిక శాసనసభ్యుని దృష్టికి కూడా తెచ్చారు. శాసనసభ్యుడు కూడా మున్సిపాలిటికి ఇవ్వాల్సిన మొత్తంను చెల్లించాలని సూచించారు.కానీ అమలు జరగలేదు. ప్రతి వారం మున్సిపల్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఆలయ ఇఓ వద్దకు వెళ్ళి బాబ్బాబు అంటూ బతిమలాడుతున్నారరు.కానీ ప్రయోజనం లేదు. దాంతో కమిషనర్ మీరెందుకు ఇవ్వలేకపోతున్నారో రాతమూలకంగా ఇవ్వమంటూ కోరుతున్నారు. రాతమూలక ఒప్పందాన్ని ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నిస్తున్నారు.ఇలా ఆదాయ వనరుల్లేక మున్సిపాలిటి ప్రగతి పడకేస్తుంది. కాలనీలు పెరుగుతున్నా అసెస్‌మెంట్లు ఎందుకు పెరగవు? శ్రీకాళహస్తి మున్సిపాలిటి గతంలో 24 చదరపు కిలో మీటర్లు ఉండేది. ప్రస్తుతం పట్టణం నాలుగువైపులా 20కిలోమీటర్లు పెరిగింది.కానీ అసెస్‌మెంట్‌లు ఎందుకు పెరగటం లేదనేది శేష ప్రశ్న.రాజీవ్‌నగర్ కాలనీలో సుమారు 10వేల ఇళ్ళు నిర్మించారు.జగనన్న కాలనీల్లో ఇళ్లు వెలుస్తున్నాయి. కానీ పన్ను విధించాలంటే సవాలక్షనిబంధనలతో పెండింగ్ పడుతుంది. అలాగే ఎస్‌డికె నగర్‌లో వేల ఇళ్లు వెలుస్తున్నాయి. మరి అసెస్ మెంట్లు ఎందుకు పెరగటం లేదు? ఇందులో లోపం ఏమిటి? అనేది అధికారులు పరిశీలించుకోవాలి.

# జల దిగ్బంధంలో గ్రామాలు



**అనంతపురం రూరల్,అక్టోబర్12ప్రభాతవార్త:** అనంతలో గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఓ వైపు అనంత నగరంతో పాటు,రూరల్ మండలంలోని గ్రామాలల్లో జలకళ సంతరించుకుని వాగులు,వంకలు,చెరువులు నిండి పొంగి పోర్లడంతో మరో వైపు నగరంలోని లోతట్టు ప్రాంతాలు సోమనాథ్‌నగర్, రజక్‌నగర్,విశ్వశాంతినగర్,అనేక డివిజన్‌లు, రూరల్ మండలంలోని కాటీగానికాల్వ, కక్కలపల్లి, ఆలమూరు, కట్టకిందపల్లి, కక్కలపల్లికాలనీ, రుద్రంపేట, కురుకుంట, వైఎస్ఆర్‌కాలనీ, కామారుపల్లి, చిన్నంపల్లి, అక్కంపల్లి, కొడిమి, రాచానపల్లి, సదావశివనగర్ గ్రామాలు జల దిగ్బందం కావడంతో అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత,రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప,మేయర్ వశీం,డిప్యూటీ మేయర్లు,ఎంపిలు తలారి రంగయ్య,గోరంట్ల మాధవ్,జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, డిఎస్పీ శ్రీనివాసులు,సిఐలు, అగ్నిమాపక సిబ్బంది,మండల అధికారులు వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సర్పంచులు, ఎంపిపిలు,డ్పటిసిలు, ఎంపిటీసిలు, నాయకులు, సచివాలయా ఉద్యోగులు,వలంర్లీ,కార్మికులను సమన్యాం చేసుకుని జలదిగ్బందంలో ఉన్న ప్రజలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి కావాలసిన సహయ సహకారాలు అందించడం జరుగుతుంది.అదే విధంగా జలదిగ్బందంలో చిక్కుకున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# సిఎం సహకారంతో గ్రంథాలయానికి సొంత భవనాలు: ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం 30 సంవత్సరాల ఏక కుటుంబపాలతో అభివృద్ధికి అమడ దూరం నిలిచిందని ఎక్కడి సమస్యలు అక్కడ తిష్టవేసి జనం సతమత మౌతున్నారని మూడేళ్ళ జగనన్న పాలనలో శ్రీకాళహస్తి అభివృద్ధికి ఏమి కోరినా లేదనకుండా, కాదనకుండా నిధులు అందిస్తున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని స్వర్ణముః తీరాన పంచాయతీరాజ్ అతిధి గృహం పక్కనే 'సరస్వతి నిలయం గ్రంధాలయం సొంత భవనాల నిర్మాణానికి'శంకు స్థాపనకార్యక్రమానికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి ముఖ్యఅతిధిగా వచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజక వర్గానికి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని వివరించారు. ఆ సంప్రదాయాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆచరిస్తున్నారని వివరించారు. నాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రైతుల్ని అదుకొనుటకు ఎస్ ఎస్ కెనాల్‌ను మంజూరు చేసారన్నారు.అలాగే తెలుగుగంగ ద్వారా శ్రీకాళహస్తి పట్టణానికి మంచినీరు అందించారని తెలిపారు.అంతేకాక రాష్ట్రంలో మరే ఇతర ప్రాంతాలకు ఇవ్వని ప్రాధాన్యతను డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అందిస్తూ ఏడువేల ఇళ్ల రాజీవ్ నగర్‌ను మంజూరు చేయటమే కాకుండా ఆయనే స్వతహాగా శంకుస్థాపన చేసారన్నారు. ముఖ్యమంత్రి సేవలు అనిర్వచనీయం: డాక్టర్‌వైయస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గం అంటే కాదనక, లేదనకనిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు.ఈ ప్రాంతంపై ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం ఇక్కడ 25వేల ఇళ్ల నిర్మాణానికి ఆయనే హాజరై శంకుస్థాపన చేసారన్నారు.ఇక ఆలయాలకు సంబంధించి ప్రత్యేక నిధులు కోరినపుడు కాదనకుండా మంజూరు చేస్తున్నారని వివరించారు. ప్రస్తు తం తాము శంకుస్థాపన చేసిన 'గ్రంథాలయానికి' నిధులు కోరిన వెంటనే రూ.1.2కోట్లు మంజూరు చేసారని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో గ్రంధాలయం 30 సంవత్సరాలు పరిపాలించిన కుటుంబం పరిపాలనలో తిరుగులేని నాయకుడుగా వెలుగొందారు. కానీ తాను ప్రాతినిధ్యం వహించే శ్రీకాళహస్తిలో గ్రంధాలయం అద్దె భవనాల్లో, ఇరుకు గదుల్లో నిర్వహిస్తుంటే పట్టించుకోలేదని కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక్క మాటతో రూ.1.2కోటి ప్రత్యేక నిధులు మంజూరు చేసారంటే ఈ ప్రాంతంపై ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు.దాంతో శాశ్వత భవనాలు నిర్మాణానికి స్థలం వివాదం ఉండేదని అందరికి అందుబాటులో ఉంటుందని విద్యార్థులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని పంచాయతీరాజ్ అతిధి గృహం పక్కనే ఏర్పాటు చేసామన్నారు. భావితరాలకుఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించి ఇక్కడ అన్ని రకాల పీరియాడికల్స్ ఏర్పాటుచేస్తున్నామని వివరించారు.పుణ్యక్షేత్రంలోని గ్రంధాలయంలో శ్రీకాళహస్తి చరిత్ర, ఆలయానికి సంబంధించిన ప్రాధ్యాత కల్గిన గ్రంధాలను అందుబాటులో ఉంచుతామని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరుజిల్లా గ్రంధాలయ చైర్మెన్ మధుబాల పాల్గొన్నారు.కార్యక్రమాల్లో గుమ్మడి బాలకృష్ణ, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, శెట్టిపల్లి సురేష్, తొట్టంబేడు నాయకుడు ఉన్నవాసు దేవనాయుడు, వడ్లతాంగళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చిట్టివేలుజయగోపాల్, గోరా తదితరులు హాజరయ్యారు.



:గ్రంధాలయానికి భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

# పలు రైళ్ల రద్దు మరికొన్ని పాక్షిక రద్దు

గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 12 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం అనుసంధాన, సాంకేతిక పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయగా మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. ఈ మార్గంలోని గజ్జెలకొండ-తర్లుపాడు స్టేషన్ల మధ్య పూర్తైన 25 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గాన్ని భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే సాంకేతిక పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల నిర్వహణకు ఈ నెల 19 వరకు అంతరాయం ఏర్పడింది. గుంటూరు-ద్రోణాచలం మధ్య తిరిగే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 19 వరకు ద్రోణాచలం-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17227ను ఈ నెల 20 వరకు రద్దు చేశారు.

# రాష్ట్ర సరిహద్దు గ్రామం ముక్త్యాలలో పీఠాధిపతులు శ్రీనారాయణతీర్థ స్వాముల పరమ పదోత్సవం

**జగ్గయ్యపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రా-తెలంగాణా రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలో బుధవారం వజినేపల్లి ధవళగిరి శ్రీబదరీనారాయణస్వామి పీఠాధిపతులు శ్రీనారాయనతీర్థ స్వాముల వారి పరమ పదోత్సవాన్ని పండితులు, అర్చకులు, భక్తులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గత నెల 30వ తేదీన శ్రీమన్నారాయణ సాయిధ్యాన్ని పొందిన సందర్భంగా శ్రీబదరినారాయణ స్వామి ఆలయ ప్రతినిధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తుబృందం గత మూడు రోజులుగా ఉత్తర క్రతువుల కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా కొనసాగించారు. తెలంగాణాలోని కోదాడ పట్టణానికి చెందిన చైతన్యస్వామి ఆధ్వర్యంలో 13 మంది పండిత బృంద పంచసూక్తులు, విష్ణు సహ స్రనామ పారాయణచేసి మహదాశీర్వచనం చేశారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు ఆలయం సమీపంలోని వారి బృందావనానికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు.



శ్రీనారాయనతీర్థ స్వాముల వారి పరమ పదోత్సవంలో పండితులు, అర్చకులు

# భావితరాలకు ఆదర్శ ప్రాయుడు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్

## - గ్రామ స్థాయి నుంచి కమ్యూనిస్టుల బలం పెరగాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్



నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

**అనంతపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త బ్యూరో:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు కమ్యునిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ భావితరాలకు ఆదర్శప్రాయుడని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గం రూరల్ పరిధిలోని సమతాగ్రామం వద్ద కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక నాయకులు నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాపఫ్‌తోపాటు సీనియర్ నాయకులు ఎమ్.వి.రమణ, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, విశాలాంధ్ర బుక్ హౌస్ మాజీ మేనేజర్ ఈశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ సదాశివన్ 50 ఏళ్ల క్రితం నడిపిన ఉద్యమ ఫలితంగానే అనంతలో పాతూరు రాణి నగర్ ఏర్పాటు జరిగిందని ఏకకాలంలో 500ల మందికి ఇళ్ల నివేధ పట్టాలు పంపిణీ చేయించారని గుర్తు చేశ్వారు. స్వాతంత్ర్య సమరయోధులు జాతిపిత మహాత్మాగాంధీ, పప్పూరు రామాచార్యులు, కల్లూరు సుబ్బారావు ప్రోద్భలంతో కామ్రేడ్ సదాశివన్ జాతీయోద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉప్పు సత్యగ్రహం సమయంలో పోలీసుల లాఠీలను సైతం లెక్క చేయకుండా బళ్ళారిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని జైలుకు సైతం వెళ్లారన్నారు. విజయవాడలో జరగనున్న సిపిఐ 24వ జాతీయ మహా సభలకు పార్టీ శ్రేణులు తరలి రావాలన్నారు. 13న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. 10వేల మంది రెడ్ షర్ట్ వాలెంటీర్లు కవాతు నిర్వహిస్తారని బహిరంగ సభకు లక్షలాది మంది హాజరు కానున్నారని తెలిపారు. ఈ నెల 14 నుంచి 18 వరకు జాతీయ మహా సభలు జరుగుతాయని దేశ విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి వందల మంది కమ్యునిస్టు నేతలు హాజరు కాబోతున్నారన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమ్యునిస్టుల బలం పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు వైఎల్ రామాంజినేయులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వన్నారెడ ఇడ, రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎస్.నాగరాజు, శ్రీకాంత్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి, రాప్తాడు మండల కార్యదర్శిలు రమేష్, రవీంద్ర, నియోజకవర్గ నాయకులు చలపతి, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ఉమా మహేష్, వెంకట్‌నారాయణ, మండల నాయకులు శ్రీరాములు, ఎర్రపోతన్న, జి.పి.ఓబులేస్, అక్కులప్ప, నరసింహులు, నల్లప్ప, ఆదెప్ప, పాండు, విజయ్, మౌలాలి, నారప్ప, రెడ్డప్ప, మహేంద్ర, సురేష్, అప్పిరెడ్డి, రవి, బాషా తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు, పెన్షన్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదు

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఎస్‌కు మెమొరాండం

## రాష్ట్ర జెఎసి అమరావతి నాయకులు బొప్పరాజు, వైవీరావు

**సచివాలయం. అక్టోబర్ 12. ప్రభాతవార్త:** ఉద్యోగులకు కనీసం జీతాలు, పెన్షన్లు కూడా ప్రతి నెల సకాలంలో కాలంలో ఇచ్చే పరిస్థితి లేదని ఏపీ జెఏసీ అమరావతి నాయకులు బొప్పరాజు మరియు వైవీరావు అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మని సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏపీ జెఏసీ నాయకులు మెమోరాండం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు రావలసిన పాత మూడు డిఏలకు ఉత్తర్వులు ఇచ్చినా నేటికి చెల్లించకపోవడం, కొత్తగా 2022 జనవరి మరియు ఏప్రిల్ డిఏలుపై నేటికి ఉత్తర్వులు ఇవ్వకపోవడం, పిఆర్‌సి ఎరియర్స్ ఇప్పటికీ చెల్లించక పోవడంతో పాటు కనీసం జీతాలు, పెన్షన్లు కూడా ప్రతి నెల సకాలంలో కాలంలో ఇచ్చే పరిస్థితి లేనందున ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీ జెఏసీ అమరావతి నాయకులు సీఎస్‌ను కోరారు. డిఏ బకాయిలు ప్రభుత్వం చెల్లించక పోగా, మాకు డిఏ ఎరియర్స్ చెల్లించినట్లే భావించి 2020-21, 2021-22 రెండు సంవత్సరాలలో వరుసగా మా నుండి ఇన్‌కంటాక్స్ వసూలు చేయడం బాధకరం అన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు 01-04-2020 నుండి 31-12-2021 వరకు ఎన్‌క్యాష్‌మెంట్ ఎరన్డ్ లీవ్ (ఈఈఎల్) డిఫరెన్స్ అమౌంట్‌ను వెంటనే చెల్లించాలన్నారు. 11వ పిఆర్‌సి రికమండేషన్ ప్రకారం ఆయా కేడర్‌ల స్కేల్స్‌ను అనవాయితీ ప్రకారం అన్ని శాఖలకు వెంటనే పంపించాలి. ఇదే విషయాన్ని మంత్రుల కమిటీ సమావేశంలో కూడా తెలియ చేసినప్పటికి నేటికి ఏ ఒక్క శాఖకు కొత్త పిఆర్‌సి ప్రకారం వారి స్కేల్ పంపలేదు. కనుక తక్షణమే అన్నీ శాఖలకు పంపాలని కోరారు. అలవెన్స్‌లపై నేటికి ఎలాంటి ఉత్తర్వులు మంజూరు చేయనందున ఉద్యోగులు అవి కోల్పేయే పరిస్థితులు వచ్చాయన్నారు. ఉద్యోగుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ జెఏసీ అమరావతి నాయకులు బొప్పరాజు మరియు వైవీరావు కోరారు. సిఎస్‌ను కలిసిన వారిలో ఏపీ జేఏసి అమరావతి రాష్ట్ర కోశాధికారి వివి మురళీకృష్ణ నాయుడు, గుంటూరు జిల్లా చైర్మన్ కె.సంగీతరావు, లేబర్ ఆఫీసర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కిషోర్ కుమార్, ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార పంపిణీలో ప్రమాణాలు పాటించాలి ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందించాలి

## రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి



**ప్రభాతవార్త, విశాఖపట్నం:** జాతీయ ఆహార భద్రత చట్టాన్ని మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేసు_ందని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కెవస్ విశ్వనాథన్‌తో కలిసి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల సంబంధిత శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార కమిషనర్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా పోషక విలువలు కలిగిన ఆహారం అందిస్తున్నామన్నారు. పేదలు, విద్యార్థులు, గర్భిణిలకు ఆహార భద్రత కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిర్ధేశించిన ప్రమాణాల మేరకు అందాలని అన్నారు. ఈ విషయమై రెండు రోజులుగా విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో పృటించి అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ గోదాములు తనిఖీ చేశామన్నారు. పిల్లల జ్ఞాపకశక్తి, ఆరోగ్యాన్ని మరింత పెంపొందించేందుకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఫోర్టిఫైడ్ రైస్ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో ఈ బియ్యాన్ని అందిస్తున్నామని, త్వరలోనే రాష్ట్రమంతా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కును అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. మొబైల్ రేషన్ వాహనాల ద్వారా అందిస్తున్న బియ్యంకు బదులుగా డబ్బు పంపిణీ వంటి అవకతవకలకు పాల్పడినట్టయితే సంబంధిత రేషన్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ అధికారులు అంగవ్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ కెవస్ విశ్వనాథన్ మాట్లాడుతూ ఆహారభద్రత చట్టం 2013 అమలుకు అధికారులు కృషి చేయాలని, కమిషన్ చైర్మన్ క్షేత్రస్థాయి తనిఖీలలో గుర్తించిన లోటుపాట్లను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే సరిచేసుకోవాలన్నారు. సమావేశంలో ఆహార కమిషన్ మెంబర్ కాంతారావు, స్టేట్ ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పి. సురేష్, విశాఖపట్నం డిఎస్ఓ సూర్యప్రకాష్‌రావు, అనకాపల్లి జిల్లా డిఎస్ఓ కెవిఎల్ ఎన్ ప్రసాద్, విశాఖ డీఈవో చంద్రకళ, అనకాపల్లి డీఈవో రామలింగేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, పౌరసరఫరాల శాఖ డిఎం., విశాఖపట్నం ఐ. రాజేశ్వరి, డిఎం అనకాపల్లి శ్రీలత, ఈడీ బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, ఎంఈఓ లు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను వీడని పక్షంలో ఉద్యమం ఉధృతం

## - రైల్వే మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** దీర్ఘకాలిక కార్మిక సమస్యల పరిష్కారం విషయంలో రైల్వే యాజమాన్యం అవలంభిస్తున్న నిర్లక్ష్యవ వ్యతిరేక ధోరణిని వీడని పక్షంలో రైల్వే కార్మిక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అఃల భారత రైల్వే కార్మిక సమాఖ్య ఇచ్చినపిలుపు మేరకు బుధవారం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం ఎదుట ఉపవాస దీక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శిలు సుదర్శనరాజు, విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్‌శర్మ, సహాయ కార్యదర్శిలు మస్తాన్‌వలీ, గౌస్, బాషా తదితరులు మాట్లాడుతూ.. నూతన పెన్షన్ పథకాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కోవిడ్-19 ని ఆసరా చేసుకుని స్తంభింపజేసిన కరువు భత్యాన్ని చెల్లించాలని, గుర్తింపు కలిగిన కార్మిక సంఘాల సమ్మతితో సెల్యూట్ విధానాన్ని ఖరారు చేయాలని, భద్రతా విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అలాగే డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై కారుణ్య నియామకాలు భర్తీ, ఇంటర్ రైల్వే రిక్వెస్ట్ బదిలీలు వంటి తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, యూనియన్ మహిళా ప్రతినిధులు అశ్విని, డివిజన్ పరిధిలోని అన్ని బ్రాంచిలో నుంచి అధిక సంఖ్యలో రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సభను ఉద్దేశించి మాట్లాడుతున్న యూనియన్ అధ్యక్ష కార్యదర్శిలు సుదర్శన రాజు, విజయ్‌కుమార్‌లు

## టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ నరేంద్ర అరెస్టును ఖండించిన పార్టీ అధినేత చంద్రబాబు

**మంగళగిరి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్రను సిఐడి పోలీసులు అరెస్టు చేయడాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. కోర్టు ఎన్నిసార్లు చీవాట్లు పెట్టినా సిఐడి పోలీసుల తీరు మారడంలేదని చంద్రబాబు మండిపడ్డారు. ఇదే కేసులో జర్నలిస్టు అంకబాబు అరెస్టును కోర్టు తప్పుపట్టిన విషయాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. పార్టీ కార్యాలయంలో పనిచేసే వారిని అరెస్టు చేసి భయపెట్టాలని సీఎం జగన్ వైఖరిని ఖండించారు. ఇటువంటి కేసుల్లో 41 ఏ నోటీసు ఇవ్వాలని నిబంధనలు స్పష్టంగా చెపుతున్నా...పోలీసులు అందుకు భిన్నంగా వ్యవహరించడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. నోటీసులు ఇవ్వకుండా రాత్రిపూట చేస్తున్న అరెస్టులు కోర్టుల్లో నిలబడవని చంద్రబాబు అన్నారు. అక్రమ అరెస్టులపై పోలీసులను కోర్టు పోశాక్ అడిగినా వారి తీరు మారకపోవడాన్ని తప్పుపట్టారు. దీనికి అధికారులు తగిన మూల్యం చెల్లించవలసి వుంటుందని హెచ్చరించారు. వెంటనే పార్టీ నేత నరేంద్రను విడుదల చేయాలని పార్టీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ నరేంద్ర అరెస్టుపై డిజిపికి లేఖ రాసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు.



తనభర్తను సిఐడివారు అన్యాయంగా అరెస్టుచేశారంటూ మీడియాకు వివరిస్తున్న నరేంద్ర భార్య

## రైతులను ముంచిన నకిలీ వరి విత్తనాలు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ వరి విత్తనాలు పలువురు రైతులను నిండాముంచాయి. రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం తదితర జిల్లాల్లో నకిలీ వరి విత్తనాలతో పంటలు దెబ్బతిని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎంటియు రకాలకి చెందిన వరి విత్తనాలు పలుజిల్లాల్లో సాగు చేయగా, ఇప్పుడు అవి దిగుబడి రావడంలేదని పలువురు రైతులు వాపోతున్నారు. ఈవిధంగానే వరంగల్ జిల్లా దోర్నకల్ మండలంలోని పలువురు రైతులు ఎంటియు 1156రకం వరి విత్తనాలను సాగు చేయగా అవి దిగుబడి రావడం లేదని రైతులు గుర్తించారు. 20 మంది రైతులు 50ఎకరాల్లో ఈరకం వరి విత్తనాలను సాగుచేసి నష్టపోయినట్లు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇప్పటివరకూ ఎకరానికి 25వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. వరి పిలక దశకు రావడంతో కంకులు రాకుండా పోయాయి. ఈ నేపథ్యంలో ఎకరానికి 10బస్తాలు కూడా ధాన్యం అయ్యే పరిస్థితి లేకుండాపోయిందని పలువురు రైతులు చెబుతున్నారు.

## లంపి స్కిన్‌తో 19 పశువులు మృతి

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణలో పశువులకు లంపి స్కిన్ వ్యాపించడంతో 19 పశువులు మృతి చెందాయి. రాష్ట్రంలోని 5 జిల్లాల్లో ఈ పశువులుచనిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా 537 గ్రామాల్లోకి లంపి స్కిన్ వైరస్ వ్యాపించినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ మొత్తంగా 4,564 లంపిస్కిన్ వైరస్ కేసులు నమోదు కాగా, వీటికి సంబంధించి 288 పరీక్షలు నిర్వహించగా, 46 కేసులు పాజిటివ్‌గా తేలాయి. వీటిలో భువనగిరి జిల్లాలో 8కేసులు, నాగర్‌కర్నూలులో 6, గద్వాలలో 3, నల్లగొండలో 1 కేసు,జనగామ జిల్లాలో 1 కేసు నిర్ధారణ అయింది. మరోపక్క స్కిన్ వైరస్‌ను ఎదుర్కొనేందుకు 3,90 లక్షల గోట్‌ఫ్యాక్స్ వ్యాక్సిన్‌ను పశువులకు వేశారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) అన్ని చర్యలు తీసుకుంటోంది. ఈ నెల 16న నిర్వహించనున్న ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలతో కలిసి టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్ బి జనార్ధన్‌రెడ్డి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించగా బుధవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతోపాటు రాష్ట్రంలో ప్రిలిమినరీ పరీక్షను నిర్వహిస్తున్న 1019 పరీక్షా కేంద్రాల చీఫ్‌సూపరింటెండెంట్లతో టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. టీఎస్‌పీఎస్‌సీ చేపట్టే నియామకాల్లో గ్రూప్-1నియామకాలు ఎంతో ప్రతిష్టాత్మకమైవన్నారు. ఇందుకు సంబంధించిన నియామకాల్లో భాగంగా ఈ నెల 16న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రాష్ట్రవ్యాప్తంగా 1019 కేంద్రాల్లో నిర్వహిస్తున్నందున అధికారులు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషన్ ఛైర్మన్ ఆదేశించారు. పరీక్షకు ముందు చేపట్టాల్సిన పనులతోపాటు పరీక్ష నిర్వహణ రోజు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. పరీక్ష ముగిసిన అనంతరం చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతోపాటు రెవెన్యూ అధికారులకు సూచించారు. కమిషనర్ కార్యదర్శి అనితా రామచంద్రన్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడుతూ వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషన్ సభ్యులు రమావత్ ధన్‌సింగ్, కారెం రవీందర్‌రెడ్డి, ప్రొఫెసర్ బి లింగారెడ్డి, కోట్ల అరుణ కుమారి, సుమిత్ర ఆనంద్ తనోబా, డాక్టర్ ఆరవెల్లి చంద్రశేఖరరావు, ఆర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ యతిరాజులు, వర్రె వెంకటేశ్వర్లు, దుశ్చర్ల సత్యనారాయణ తదితరులు

## సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో వజ్రాయుధం

### అవగాహన సదస్సులో వక్తలు

**హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభాతవార్త :** సమాచార హక్కుచట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని పలువురు వక్తలకు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం సమాచార హక్కుచట్టం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అవగాహన సదస్సును నిర్వహించారు. దీనికి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గురుగుపల్లి యతిరాజులు, ఆర్టీఐ మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఐఏఎస్ దాసరి శ్రీనివాసులు, జలసాధన సమితి అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ తదితరులు హాజరై సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో సమాచార హక్కు చట్టం సామన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని అది అధికారులకు సామాన్యుడికి మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. ఈచట్టం వచ్చిన తర్వాత సమాచార సేకరణతోపాటు అధికారుల అలసత్వాన్ని నిరోధించడానికి ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ప్రజలు పూర్తిస్తాయిలో ఈచట్టాన్ని వినియోగించుకున్నట్లయితే అవినీతి రహిత పాలన అందించిన వారమవుతామన్నారు. ఈకార్యక్రమంలో రచయిత కొండవీటి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్‌కు దరఖాస్తు గడువు 28 వరకు పెంపు

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లో ఈ విద్యాసంవత్సరంలో 8వ తరగతి చదివే విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎగ్జామినేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఎకృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్ కోసం ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## జోడో యాత్రకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు: ఎస్పీ

**డి.హిరేహాళ్ అక్టోబరు 12 ప్రభాతవార్త:** జాతీయ రైతు సేవా విభాగం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జాతీయనేత రాహుల్‌గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర ఈ నెల 14న ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాలో కర్నాటక సరిహద్దుననున్న డి.హిరేహాళ్ మండలంకు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో బుధవార ం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి కర్నాటక బళ్ళారి జిల్లా సిఆర్‌పిఎఫ్ ఎస్పీ అరవింద్‌ఆనంద్, అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. విశ్వనాథయ్య, అడిషినల్ ఎస్పీ ఇ.నాగేంద్రుడు, కల్యాణదుర్గం ఇన్‌ఛార్జ్ డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, కల్యాణదుర్గం రెవెన్యూ డివిజినల్ అధికారి నిశాంత్‌రెడ్డిలతో కలిసి డ్రి.హిరేహాళ్ పోలీస్టేషన్లో భద్రతా ఏర్పాట్లుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం పోలీస్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ ఆయన భద్రతకు ఎలాంటి డోకాలేకుండా జెడ్‌ప్లస్, సిఆర్‌పిఎఫ్, ఆలిండియా ఈఎస్‌ఎల్ పరిధిలోనున్న విఐపిలకు సరిపడే విదంగా బందోబస్తు ఏర్పాటు చేయువిషయమై ఇరు రాష్ట్రాల అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా పోలీసులే కాకుండా శ్రీ సత్యసాయి జిల్లా ప్రత్యేక పోలీసులు బలగాలు, ఆర్మీరిజర్వడ్ పోలీసులతో ఈ విఐపిలకు పటిష్టమైన బందోబస్తు కోసం ఒక ఎస్పీ, నలుగురు డీఎస్పీలు, సిఐలు, ఎస్.ఐ.లతో కలిపి దాదాపు 600ల మందిని నియమించడమైనదని ఎస్పీ తెలిపారు. చిత్రదుర్గం జిల్లా రాంపుర నుండి అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మీదుగా 12 కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం తిరిగి సరహద్దున ఉన్న బళ్ళారి జిల్లాలోకి ఈ జోడో పాదయాత్ర చేరుకుంటుందని అక్కడిదాకా ఈ పాదయాత్రకు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లులో బాగంగా ఈ చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్పీ చెప్పారు. పబ్లిక్‌కు ఇబ్బంది కలుగకుండ ప్రత్యేక ఏర్పాట్లు, వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని, ఎమర్జెన్సీకి తీసుకోవాల్సిన జాగ్రత్తులు, అత్యవసర వాహనాలు 108 లాంటివి కూడా ఏర్పాటుచేహామని, అక్కడక్క అత్యవసర డైవర్షన్ రహదారుల సౌకర్యం కల్పించడం జరిగిందని ఎస్పీ చెప్పారు. విలేకరుల సమావేశం అనంతరం కర్నాటక చిత్రదుర్గం జిల్లా సరిహద్దు నుండి బళ్ళారి జిల్లా సరిహద్దు వరకు ఆంధ్రప్రదేశ్‌లోని 12 కిలోమీటర్ల రహదారిని ఆయా శాఖల అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఫైర్ సి.ఐ. జిల్లా ఎపిడమిక్ సెల్ అధికారి వేణుగోపాల్, డి.హిరేహాళ్ ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి, వైద్యాధకారి శ్రవణ్‌కుమార్, ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ హనుమంతరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు దాదాగాంధీ, నంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాఫ్‌రెడ్డి పాల్గొన్నారు.



భద్రతా ఏర్పాట్ల సమావేశంలో ఎస్పీ కాగినెల్లి పక్కీరప్ప

## ఎన్‌ఎంఎంఎస్‌కు దరఖాస్తు గడువు 28 వరకు పెంపు

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లో ఈ విద్యాసంవత్సరంలో 8వ తరగతి చదివే విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎగ్జామినేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఎకృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కల్మషంలేని మహోన్నత వ్యక్తి మహమూద్ అలీ : పోచారం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 12 ప్రభాతవార్త :** తాను ఎంత ఎదిగినా ఒదిగివుంటే గొప్ప మనస్తత్వం, మనస్సులో ఎలాంటి కల్మషంలేని మహోన్నతవ్యక్తి మహ్మూద్‌అలీ అని, తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర హోంశాఖమంత్రి మహ్మూద్‌అలీకి మహాత్మాగాంధీ శాంతిస్ఫూర్తి పురస్కారమందించడం ఎంతో సబబుగా ఉందని యావత్ తెలంగాణ రాష్ట్రప్రజలు గర్వించదగ్గ మహోన్నతమైనదని స్పష్టం చేస్తూ ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతిపిత పూజ్య బాపూజీ కన్నకలలు నిజంచేసేందుకు గాంధీజీ సత్యధర్మ శాంతి అహింస మార్గాలలో పయనిస్తూ తెలంగాణ శాంతి భద్రతలను కాపాడుతూ తెలంగాణ రాష్ట్రానికి మణికిరీటంగా వెలుగొందుతున్న అజా తశత్రువు, స్నేహశీలి రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్ అలీని శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్, తిరుమల బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ శాసనసభ తొలిసభాపతి సిరికొండ మధుసూదనాచారి సభాధ్యక్షతన బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి విశిష్ట అతిథులు కోలేటి దామోదర్‌గుప్తా, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి బండారు సుబ్బారావు, శృతిలయ ఛైర్మన్ డా. బి.భీమ్‌రెడ్డి, తిరుమల బ్యాంక్ ఛైర్మన్ నంగునూరి చంద్రశేఖర్, శిరోమణి వంశీరామరాజు, వసీముల్లాఖాన్, ఎంఎ రహీమ్, సీనియర్ పాత్రికేయుడు మహ్మద్‌రఫీ, డా. కుసుమ భోగరాజు, ఎం.శివకుమార్, ప్రముఖ గాయని, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని తదితరులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి మహ్మూద్ అలీని ఘనంగా సత్కరించి మహాత్మాగాంధీ శాంతి స్ఫూర్తి పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం సీల్‌వెల్ సినీసుస్వరాలు 2సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా పది రోజుల్లో 100 నవరసగీతాలను రికార్డు చేయించి వివిధసంస్థల ద్వారా 11 ప్రపంచరికార్డులు సాధించిన సోమ విజయప్రకాష్‌కు శృతిలయ సీల్‌వెల్ సంస్థలు ప్రత్యేక అభినందన సత్కారం గావించి కళాసేవా ప్రపూర్ణ బిరుదు ప్రదానం చేశారు. ముందుగా సీల్‌వెల్ బండారు సుబ్బారావు స్వాగతోపన్యాసంలో పురస్కారాల నేపథ్యాన్ని వివ రించారు.

మహ్మూద్‌అలీ మాట్లాడుతూ తన స్పందనలో తెలంగాణ మహాత్మ సిఎం కెసిఆర్ అని, ఆయన శిష్యుడైన నేను అహింసామార్గంలో శాంతి యుతంగా పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన భారత జాతిపిత మహాత్మా గాంధీ శాంతి స్ఫూర్తి పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, అందించిన సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

జీవితాంతం మహాత్మా గాంధీ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తానని వాగ్దానం చేశారు.



మహాత్మాగాంధీ శాంతిస్ఫూర్తి పురస్కారంతో మహ్మూద్‌అలీని సత్కరిస్తున్న శ్రీనివాసరెడ్డి, మధుసూదనాచారి, బండారు సుబ్బారావు, ఆమని, దామోదర్ గుప్తా, మహ్మద్‌రఫీ, భీంరెడ్డి తదితర అతిథులు

## భారత్ జోడోయాత్రపై కామెంట్ చేసే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదు

### ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రపై కామెంట్ చేసే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్‌కు, టిఆర్‌ఎస్ నేతలకు పదవులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ బిక్ష అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు దేశ వ్యాప్తంగా అనూహ్య స్పందన వస్తుం దన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర భారత్ దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతుంది. ఈనెల 24న తెలంగాణలో భారత జోడో యాత్ర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ నుంచి రంగారెడ్డి జిల్లా శంషాబాద్, షాద్‌నగర్, జోగిపేట, మద్నూర్ మీదుగా మహారాష్ట్రలోకి ఎంట్రీ అవుతుందన్నారు. తెలంగాణలో 13 నుంచి 15 రోజులు పాటు 330 నుంచి 350కిలోమీటర్ల మేర సాగుతుం దన్నారు. రాహుల్‌యాత్రకు భారీ స్పందన ఉంటుందన్నారు. ప్రజలంతా యాత్రకోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఏఐసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ తెలంగాణలో భారత్ జోడో యాత్రపై గాంధీభవన్‌లో గురువారం సమీక్షి స్తారన్నారు.



## పోచారం, గత్తా రాజ్యాంగ పదవుల్లో ఉంటూ టిఆర్‌ఎస్‌కు కొమ్ముకాస్తున్నారు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి టిఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని చెప్పడం బాధకరం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గుత్తా రాజ్యాంగపరమైన పదవిలో ఉన్న విషయాన్ని మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రచారం చేయాలంటే ముందు చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లోకసభ, రాజ్యసభ చైర్మన్ పదవులు, శాసనసభ స్పీకర్ పదవులు, గవర్నర్ పదవులు రాజ్యాంగ పరమైన పదవులుఅన్నారు. పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేసిన తరువాత ఈ పదవులు చేపడతారు అన్నారు. అలాంటి రాజ్యాంగ పదవుల్లో కూర్చుని ఒక పార్టీకికొమ్ముకాయడం ఏమిటన్నారు. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎంపికయ్యే ముందు పార్టీకి రాజీనామా చేశారన్నారు. కానీ రాష్ట్రంలో టిఆర్‌ఎస్, బిజెపి పాలన వచ్చిన తరువాత రాజ్యాంగ పదవులకు విలువ లేకుండా పోయిందన్నారు. పోచారం, గుత్తా రాజ్యాంగ పదవుల్లో ఉంటూ టిఆర్‌ఎస్‌కు కొమ్ముకాస్తున్నారన్నారు. రాజ్యాంగ పదవుల విలువలు కాపాడాలని, వెంటనే గుత్తా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి రాంచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

## నిజాం షుగర్స్ తక్షణమే తెరవాలి, పసుపు బోర్డును ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రైతు వేదిక అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టిపిసిసి సెక్రటరీ, రైతు ఐక్యవేదిక అధ్యక్షులు శేర్‌నర్సా రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు,ప్రజాప్రతినిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకునివెళ్లి వాటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా ఉద్యమ కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే పునరుద్దరణ చేయాలని, పసుపు బోర్డును ఏర్పాటుచేసి, పసుపు పంటను కేంద్ర మద్దతు ధరల జాబితాలో చేర్చి రూ.15వేల రూపాయల మద్దతు ధరను కల్పిం చాలని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో అకాల వర్షాల కారణంగా పంటలను నష్టపోయిన రైతులందరికి వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.

## చెరువులోకి దూకి విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్(దుండిగల్), అక్టోబర్12 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు మందలించారని మనస్థాపానికి గురై ఓ కుమారుడు చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కండ్లకోయ మల్లన్న కాలనీకి చెందిన బాలమాశన్న, అరుణల కుమారుడు ప్రభాజన్(21) బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు. గత కొంతకాలంగా ప్రభాజన్ రాత్రి వేళలో చాలా లేటుగా ఇంటికి రావడం, ఉదయం పొద్దపోయిన తరువాత లేవడం గమనించిన తల్లిదండ్రులు పద్ధతి మార్చుకొని బద్దిగా ఉండాలని మందలించారు. తల్లిదండ్రులు తిట్టారని కోపంతో తన ద్విచక్రవాహనంపై బయటకు వెళ్ళి తిరిగిరాలేదు. ప్రభాజన్‌కు తల్లిదండ్రులు పలుమార్లు ఫోన్ చేసినా లిప్ట్ చేయకపోవడంతో కోపం తగ్గాక ఇంటికి తిరిగి వస్తాడని తల్లిదండ్రులు భావించారు. అర్ధరాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు, చుట్టపక్కల గాలించినా ఫలితం లభించలేదు. తమ కుమారుడు కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఉదయం దుండిగల్ చెరువు సమీపంలో బైకు, చెప్పులు గమనించిన పోలీసులు ప్రభాజన్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని ఆ వస్తువులు తమ కుమారుడివేనని నిర్ధారించారు. వెంటనే పోలీసులు ఈతగాళ్ళ సహాయంతో చెరువులో గాలించగా ప్రభాజన్ మృతదేహంలభించింది. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కరీంనగర్‌లోనూ నుమాయిష్!

### హైదరాబాద్ తరహాలో నిర్వహణకు సన్నాహాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్12:** తెలంగాణతో పాటు యావత్ దేశంలో పేరెన్నికగన్న హైదరాబాద్ నుమాయిష్ కరీంనగర్‌లో తొలిసారిగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. బుధవారం ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్,రాష్ట్ర ప్రణాళికా బోర్డ్ వైస్ చైర్మన్‌బోయినపల్లి వినోద్‌కుమార్ మినిస్టర్ క్వార్టర్స్‌లో కలిసి నుమాయిష్ ఏర్పాటుపై చర్చించారు. చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్ వెలుపల ఈ ఎగ్జిబిషన్‌ను కరీంనగర్‌లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తీగల వంతెన,మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్స్ వంటి అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కరీంనగర్‌లో నిర్వహించాలని గతంలో నుమాయిష్ సభ్యులను మంత్రి గంగుల కోరారు. ఈ మేరకు బుధవారం నుమాయిష్ సభ్యులు మంత్రిని,ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ కలిసి కరీంనగర్‌లో ఎగ్జిబిషన్ నిర్వహణపై చర్చించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ అశ్విన్ మార్గం, ఫార్మర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభాశంకర్, సెక్రటరీ సాయినాథ్ దయాకర్,సభ్యులు వి.జయరాజ్ పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయం వద్ద ఎడతెగని వర్షాలతో ఘాట్‌రోడ్డు మూసివేత



ఆలయ ఇవోకు వీల్ చైర్‌లు బహుకరిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గమ్మకు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం లెక్కింపు ప్రారంభించారు. మొదటి రోజు లెక్కింపుల్లో రూ.3,95,06,500/లు నగదుగా, 532 గ్రాములు బంగారం రూపకంగా, 13 కేజీల 680 గ్రాములు వెండి రూపకంగాను భక్తులు కానుకలుగా సమర్పించగా, రెండవ రోజు లెక్కింపుల్లో రు.1కోటి 96లక్షల 61వేల 317ల నగదుతో పాటు బంగారం 245 గ్రాములు, వెండి 8కేజీల 375 గ్రాములు వున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ ధర్భముళ్ళ భ్రమరాంబ తెలిపారు. రక్షణాధికారుల సమక్షంలో హుండీల లెకింపును ఇఓ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 13వ తేదీ కూడా హుండీ లెక్కింపులు జరుపుతామన్నారు. దేవస్థానానికి 4 వీల్‌చైర్ల విరాళం : విజయవాడకు చెందిన టాప్‌స్టార్స్ సంస్థకు చెందిన తాతినేని శ్రీనివాస్ దంపతులు ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబకు 4 వీల్ చైర్లను విరాళముగా అందచేశారు. వీరికి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితుల ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదము అందచేయడం జరిగినది. - ఎడతెగని వర్షాలవల్ల ఘాట్‌రోడ్డు మూసివేత : ఎడతెగని వర్షాలవల్ల ఘాట్‌రోడ్డులో రాళ్లు దొర్లిపడే అవకాశము ఉన్నందున, వర్షాభావం తగ్గిపోయే వరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా ఘాట్‌రోడ్డును మూసివేస్తున్నట్లు ఇఒ డి భ్రమరాంబ తెలిపారు. అమ్మవారి దర్శనమునకు భక్తులు కనకదుర్గా నగర్ మార్గమును వినియోగించుకోవలసినదిగా ఈవో తెలిపారు.

## బంజారాహిల్స్‌లో రూ.2కోట్ల హవాలా సొమ్ము స్వాధీనం



**హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభాతవార్త:** హైదరాబాద్ భారీలో మొత్తంలో హవాలా సొమ్ము పట్టుబడింది. బుధవారం ఉదయం టాస్క్‌ఫోర్స్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 12లో ఓవాహనంలో తరలిస్తున్న రూ.2కోట్ల నగదు బయటపడింది. డబ్బును తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అందుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు నగదును సీజ్ చేశారు.డబ్బుతోపాటు నింధితులను బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు. డబ్బుతో పట్టుబడ్డ కారు గుజరాత్‌కు చెందిన వ్యాపారి వ్యాస్ నవీచంద్ర భోగిలాల్‌దిగా గుర్తించారు. మార్వేల్ మెడోస్ అపార్ట్‌మెంట్, రామ్‌కోఠిव అడ్రస్‌తో కారు రిజిస్ట్రర్ అయ్యినట్లు పోలీసులు చెప్పారు. నిందితులు బిజినెస్ నిమిత్తం ఈడబ్బును తీసుకెళ్తున్నట్లు చెప్పినా అందుకు తగ్గ సాక్ష్యాధారాలు చూకపోవడంతో నగదు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నగరంతో గత 10రోజుల వ్యవధిలో భారీ మొత్తంలో హవాలా సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పట్టుబడుతున్న నగదు మునుగోడు ఉప ఎన్నికకోసమే చేతులు మారుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో టాస్కు ఫోర్సు పోలీసులు మరింత నిఘా పెంచారు.

## ముగ్గురు ఉగ్రవాదులకు ఆరు రోజుల కస్టడీకి నాంపల్లి కోర్టు ఆదేశం

**హైదరాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** దసరా పండగ సందర్భంగా జంట నగరాలలో వరుస బాంబు పేలుళ్లకు కుట్ర పన్నిన కేసులో అరెస్టయిన జాహెద్, సమీయు ద్దీన్, మజాన్‌లను మరింతగా విచారించేందుకు ఆరు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇచ్చేందుకు నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఈ ఉగ్రవాదులను పది రోజుల కస్టడీకి ఇవ్వాలని సిట్ పోలీసులు కోర్టులో గత సోమవారం నాడు పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై బుధవారం వాదనలు ముగిసిన తరువాత ముగ్గురు ఉగ్రవాదులను పది రోజులు కాకుండా ఆరు రోజుల కస్టడీ ఇచ్చేందుకు కోర్టు అంగీకరించింది. గురువారం నుంచి ఆరు రోజుల పాటు వీరి విచారణ జరగనుంది. అనంతరం తిరిగి వీరి ని చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు. కాగా ఈ ఉగ్రవాదులకు పాకిస్తాన్‌లో తలదాచుకున్న నలుగురు హైదరాబాద్ ఉగ్రవాదులతో పాటు ఆ దేశానికి చెందిన ఐఎస్ఐ తీవ్రవాదులతో సంబంధాలున్నాయని, ఈ క్రమంలో ముగ్గురిని మరింతగా విచారించేంకు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరడం తెలిసిందే. తమ వినతికి కోర్టు అంగీకరించడంతో వీరిని విచారించి హైదరాబాద్‌లో ఉగ్ర కుట్ర కేసుల్లో మరిన్నివిషయాలు వెలికితీయాలని పోలీసులు భావిస్తున్నారు.

## పోడు భూములపై కమిటీ పేరుతో మరోసారి సిఎం మోసగిస్తున్నాడు

### మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** పోడు భూముల పరిష్కారం కోసం మరో కమిటీ అని సిఎం కెసిఆర్‌మోసం చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ధ్వజమెత్తారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈనెల 15వ తేదిన గాంధీభవన్‌లో పోడు భూములపై అన్ని పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మునుగోడు ఎన్నిక, రాహుల్ టూర్ అయిపోయిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా బస్‌యాత్ర ఉంటుందన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు యాత్ర చేపడతామన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దున్నుకున్న వాడిని భూ యజమానిగా గుర్తించాలన్నారు. అటవీ భూములను సాగుచేసుకుంటున్న వారికి పట్టాలిచ్చి రైతు బంధుకల్పించాలన్నారు. సర్కార్ స్పందించకుంటే బస్‌యాత్రతో ఆగదని తరువాత ఛలో హైదరాబాద్ ఉంటుందన్నారు.

# కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే 'కాంతారా'

హోంబలే ఫిల్మ్ సంస్థ తీస్తున్న సినిమాల్లో ఎక్కువగా పాన్‌ఇండియా రేంజ్ సినిమాలే ఉండటం గమనార్హం.. యశ్, ప్రశాంత్‌నీల్‌తో కేజీఎఫ్ సినిమా తీసి బ్లాక్ బస్టర్ హిట్‌ను సొంతం చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎంతోపేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. హోంబలే ఫిల్మ్ సంస్థ ఆ తర్వాత కేజీఎఫ్2 కూడ సంచలన విజయం సాధించింది.. ప్రస్తుతం ఈసంస్థ రిషబ్ శెట్టి కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం కాంతారా.. రిషబ్‌శెట్టి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో కిశోర్ కుమార్, అచ్యుత్‌కుమార్, సప్తమి గౌడ, ప్రమోద్‌శెట్టి , ప్రకాష్ తదితరులు నటించారు. ఈచిత్రాన్ని విజయ్ కిరగందూర్ నిర్మించారు. ఈసినిమా నుంచి విడుదలైన టీజర్ ,ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. కన్నడలో సెప్టెంబర్ 30న



ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఈచిత్రంలో భారీ స్పందన రాబట్టింది.. తాజాగా ఇతర భాషల్లో కూడ డబ్‌చేసి రిలీజ్ చేస్తున్నారు.. తెలుగు రైట్స్‌ను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సొంతం చేసుకుని గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా రిలీజ్ చేయనున్నారు.. కాంతారా అంటే సంస్కృత భాషలోఎ అడవి ప్రేమ చూపిస్తే.. అంతకుమించిన ప్రేమను, విధ్వంసం సృష్టిస్తే అంతకంటే ఎక్కువ విధ్వంసాన్ని రిటర్న్ గిఫ్ట్‌ఆ ఇవ్వటం అడవి తల్లి నైజం.. ప్రేమ భావోద్వేగాలు, గ్రామీణ వాతావరణాన్నిఆహ్లాదంగా చూపించిన ఈచిత్రం ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. ఈచిత్రం ఈనెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. అల్లు అరవింద్ మాట్లాడుతూ, డిఫరెంట్ ఫిల్మ్ కావాలనుకునేవారికి కాంతారా కచ్చితంగా నచ్చుతుందన్నారు. రిషబ్‌శెట్టి డైరెక్టు చేయటమే కాకుండా అద్భుతంగా యాక్ట్‌చేశాడని అన్నారు.. హీరో, డైరెక్టర్ రిషబ్‌శెట్టి మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ భారత పరిశ్రమలో అగ్రస్థానంలో ఉందన్నారు. యూనివర్సల్ కథతో వస్తున్న ఈచిత్రం అందరికీ నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ సప్తమి గౌడ, లిరిసిస్ట్ రాంబాబు గోశాల తదితరులు మాట్లాడారు.

# 'ఓరి దేవుడా' నుంచి బ్యూటిఫుల్ సాంగ్

గుండెల్లోన గుండెల్లోన నిన్ను దాచేసి.. జాగ్రత్తగా చూసుకుంటాను.. అని తన ప్రేయసి బుజ్జమ్మకి చెబుతున్నాడు హీరో విశ్వక్‌సేన్. ఇంతకీ ఆ బుజ్జమ్మ ఎవరు,..ఆమెను విశ్వక్‌సేన్ ఎందుకు ప్రేమించాడు. అనే విషయాలు తెలియాలంటే ఓరి దేవుడా సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్. విశ్వక్‌సేన్ , మిథిలా పాల్కర్ , ఆశాభట్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ఓరి దేవుడా... ప్రముఖ నిర్మాణ సంస్థ పివిపి బ్యానర్స్ ప్రసాద్ వి.పొట్లూరి నిర్మాతగా అశ్వత్ మారి ముత్తు



ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. స్టార్ హీరో వెంకటేష్ ఇందులో దేవడు పాత్రలో కన్పించబో తున్నారు. ఈసినిమాను దీపావళి కానుగా అక్టోబర్ 21న విడుదల చేస్తున్నారు. రీసెంట్‌గా ఈ రొమాంటిక్ కామెడీ నుంచి విడుదలైన ట్రైలర్‌నుచూసిన వారందరూ ఎక్స్‌ట్రార్డినరీ అంటూ అప్రీషి యేట్ చేస్తున్నారు. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈనేపథ్యంలో యూనిట్ ఈచిత్రం నుంచి గుండెల్లోన.. అనే బ్యూటిఫుల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. కోలీవుడ్ సంగీత దర్శకుడు అనిరుధ్ సంగీతం అందించారు.. అనిరుధ్ తనదైన వాయిస్‌తో ఈ పాటను పాడి దానికి మరింత అందాన్ని తీసుకొచ్చారు.. స్టార్ హీరో వెంకటేష్ ఈచిత్రంలో స్టైలిష్ దేవుడిగా కన్పించనున్నారు.. దీపావళి సందర్భంగా ఈచిత్రం అక్టోబర్ 21న విడుదల కానుంది.

# సాయితేజ్ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం

సుప్రీమ్ హీరో సాయితేజ్ నటిస్తున్న నూతన చిత్రానికి పాన్‌ఇండియా సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల విక్రాంత్ రోణ , కాంతారా చిత్రాలకు సంగీతం అందించిన ఆయన ఇపుడు సాయితేజ్ చేస్తున్న మిస్టికల్ థ్రిల్లర్‌కు అద్భుతమైన స్వరాలు, నేపథ్య





సంగీతం అందించబోతున్నారు.. భారీ బడ్జెట్ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న శ్రీ వెంకటేశ్వర సినీచిత్రం ఎల్‌ఎల్‌పి వైవిధ్యమైన సినిమాలకు కేరాఫ్‌గా నిలిచే సుకు మార్ రైటింగ్ సంస్థల సంయుక్త నిర్మాణంలో ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్‌ఇండియా దర్శకుడు సుకుమార్ వద్ద రచన విభాగంలో పనిచేసిన కార్తిక్ దండు ఈచిత్రానికి దర్శకుడు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలోఉంది.. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# 'దోస్తాన్' ఫస్ట్‌లుక్ పోస్టర్

శ్రీసూర్య మూవీస్ క్రియేషన్స్ పతాకంపై సిద్ స్వరూప్, కార్తికేయరెడ్డి ఇందుప్రియ, ప్రియపల్లవి నటీనటులుగా సూర్యనారాయణ అక్కమ్మ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దోస్తాన్.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకుని సెన్సార్‌కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈసందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను తెలంగాణ మంత్రి హరీష్ రావు చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే మంచి కాన్సెప్ట్ ఉన్న కథను ఎంచుకుని చేసుకుని తీశారని అన్పిస్తోందన్నారు. మంచి కథను సెలక్ట్ చేసుకుని తెరకెక్కించిన దర్శక, నిర్మాత సూర్యనారాయణకు ఈసినిమా బిగ్‌హిట్ ఇవ్వాలన్నారు. అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శక, నిర్మాత సూర్యనారాయణ మాట్లాడుతూ, కథ నచ్చటంతో ఈసినిమా చేసినట్టు తెలిపారు. అందరి సహకారంతో సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తుందని, అందరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు. నటుడు సిద్ స్వరూప్ తదితరులు మాట్లాడారు.






# 'తగ్గేదే లే' జానపద గీతం

భద్ర ప్రొడక్షన్స్ బ్యానర్ నుంచి రూపొందిన న్యూఏజ్ క్రైమ్ థ్రిల్లర్ 'తగ్గేదే లే'.. యువ హీరో నవీన్ చంద్ర లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని శ్రీనివాస్ రాజు తెరకెక్కిస్తున్నారు... ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఇంట్రెస్టింగ్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇపుడు మేకర్స్ ఈసినిమా నుంచి తగ్గేదే లే.. అనే స్పెషల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటనుమరో యంగ్ హీరో రాజ్‌తరుణ్ విడుదల చేశారు.. ఈ మాసివ్ జానపద పాటలోమాస్ బీట్‌కు నైనా గంగూలీ ఆకట్టుకునే డ్యాన్స్ చూసిన ప్రతి ఒక్కరికీ ఓ ట్రాన్స్‌లోకి తీసుకెళ్తుంది.. ప్రోమోలో అద్భుతమైన డాన్స్ మూమెంట్స్ కన్పిస్తుండగా, లిరికల్ వీడియోలోఇంకా ఏదో కొత్త ఉంటుందనే ఓ అభిప్రాయం కల్గిస్తోంది.. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. మాసివ్ బీట్‌కు నైనా గంగూలీ చేసిన డాన్స్ అందరినీ మెప్పిస్తుంది.. దివ్యా పిళ్లై, అనన్య సేన్ గుప్తా హీరోయిన్లుగా నటిస్తున్నారు. త్వరలోనే ఈసినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# దేవిశ్రీ 'ఓ పరి' తెలుగు వెర్షన్‌లాంచ్

టీసిరీస్ అధినేత భూషణ్‌కుమార్, రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్‌ను సరి కొత్తగా చూపించేశారు. ఓ సరి అంటూ ప్రైవేట్ అల్బమ్‌ను హిందీ లో రిలీజ్ చేశారు. ఈపాటకు రణ్ వీర్ సింగ్ విడుదల చేయగా, ఆడి యెన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది.. ఇక ఇపుడు ఈ పాటను తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేశారు. తెలుగులో కింగ్ నాగార్జున ఈ పాటను విడుదల చేశారు. తమిళంలో కమల్‌హాసన్ రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ బిగ్‌బాస్ స్టేజ్ మీద దేవిశ్రీ ప్రసాద్ చేసిన ఈ పాటను



రిలీజ్ చేసి అభినందించారు. అనంతరం నాగార్జున మాట్లాడారు. దేవిశ్రీ రాసి, పాడి, కంపోజ్ చేసిన ఓ పరి పాట హిందీలో అద్భుతమైన విజయం సాధించిందన్నారు.. ఇపుడు ఈపాటను తెలుగులోనూ రిలీజ్ చేశారని, మన తెలుగువారికి కూడ ఈ పాట కచ్చితంగా నచ్చుతుంద న్నారు. దేవిశ్రీ ప్రతిభను చూస్తే నాకు ముచ్చటేస్తుందన్నారు. ఇంత మంచి పాటను కంపోజ్ చేసినందుకు దేవిశ్రీకి కంగ్రాట్స్ అని తెలిపారు. దేవిశ్రీప్రసాద్ మాట్లా డుతూ, నాగార్జున్, కమల్‌సార్‌లకు ధన్యవాదాలు అని తెలిపారు. నా ఈ కష్టంలో వారి సాయం ఎంతో విలువైందన్నారు. ఇంటర్నేషనల్ సాంగ్ చేయాలనే నా ఆలోచనను ముందు కమల్‌హాసన్ గారితోనే పంచుకున్నానని అన్నారు. ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలతోనే ఈపాటను పూర్తిచేయ గలిగానని అన్నారు. ఓ పరి పాటకు హిందీలో మంచి స్పందన వచ్చిందన్నారు.

# సెన్సేషనల్ హిట్ రీరిలీజ్



ప్రస్తుతం టాలీవుడ్‌లో మరో కొత్త ట్రెండ్ నడుస్తోందనే చెప్పాలి.. స్టార్‌హీరోలకు సంబంధించి అనేక సినిమాలు మళ్లీ విడుదలై ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తున్నాయి..తాజాగా మాస్ మహారాజా రవితేజ సెన్సేషనల్ హిట్ మూవీ విక్రమార్కుడు చిత్రం తన బర్త్‌డే కానుకగా 4కె వెర్షనల్‌లో రిలీజ్ కానుందని తెలుస్తోంది.. వచ్చే ఏడాది జనవరి 26న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు మరోసారిరాబోతోందని సమాచారం. పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

అభిరామ్ వర్మ, సాత్వికా రాజ్ హీరోహీరోయిన్లుగా డైరెక్టర్ బాలు శర్మ దర్శకత్వం వహించిన చిత్రం నీతో.. పృధ్వి క్రియేషన్స్ మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది.. ఎవిఆర్ స్వామి, కీర్తన, స్నేహల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. అక్టోబర్ 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా సాత్వికా రాజ్ ఈచిత్రం గురించి మాట్లాడారు.




## రెగ్యులర్ లవ్‌స్టోరీగా ఉండదు:

ఈచిత్రంలో నా పాత్ర. పెద్దగా ప్రాబ్లమ్స్ అంటూఏమీ లేని ఒక బిజినెస్ ఫ్యామిలీకి చెందిన అమ్మాయిగా కన్పిస్తాను. ఒక ఎంగేజ్మెంట్ అయిన అమ్మాయికి కొన్ని అనుకోని పరిస్థితుల వల్ల ఎటువంటి ప్రాబ్లమ్స్ వచ్చాయి.. వాటిని ఎలా ఫేస్ చేసింది అనేదే కథ.. పూర్తిగా చెప్పాలంటే ఇదొక లైట్ లవ్‌స్టోరీ జర్నీ.. కానీ రెగ్యులర్ లవ్‌స్టోరీగా కాకుండా డిఫరెంట్‌గా ఉంటుంది. వెడ్డింగ్ ఇన్స్యూరెన్స్ అనే థీమ్‌తో ఈసినిమా సాగుతుంది.. వివేక్‌సాగర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆయన తో అంతగా ఇంటరాక్షన్ లేదు..కానీ మా సినిమాకు మంచి మ్యూజిక్ ఇచ్చారు.. సాంగ్స్ అన్నీచాలా బాగుంటాయి.. కథకు ఏం కావాలి.. అది తన మ్యూజిక్ ద్వారా వివేక్ సాగర్ అందించారు.అభిరామ్ చక్కటి కోస్టార్.. ఆయనతో వర్క్‌చేయటం చాలా ఆనందంగా ఉంది.. అభిరామ్ మంచి సపోర్టివ్ యాక్టర్.. కొన్ని సీన్స్ తీసినపుడు కానీ షాట్స్‌లో రియాక్షన్స్ లో డైలాగులు విషయంలో చాలా మంచి హెల్ప్ చేశాడు.. ఈచిత్రం కచ్చితంగా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

# షూటింగ్ తుది దశలో కళ్యాణ్‌రామ్ మూవీ

వైవిధ్యమైన పాత్రలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న నంద మూరి కథానాయకుడు, డైనమిక్ స్టార్ నందమూరి కళ్యాణ్‌రామ్, రీసెంట్‌గా విడుదలైన బింబిసారతో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ సాధించిన ఆయన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొం దుతున్న సంగతి తెలిసిందే.. నందమూరి కళ్యాణ్‌రామ్ 19వ చిత్రమిది.. రాజేంద్రరెడ్డి



దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మిస్తున్నారు.. కళ్యాణ్‌రామ్‌సరసన ఆషిక రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. రీసెంట్‌గా జరిగిన గోవా షెడ్యూల్‌తో దాదాపు సినిమా పూర్తయ్యింది. చివరి షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కానుంది. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.. త్వరలో ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# టొవినో థామస్ త్రిపాత్రాభినయం

స్టార్ హీరో టొవినో థామస్ తన కెరీర్‌లో తొలిసారిగా త్రిపాత్రాభినయం చేస్తున్న పాన్ ఇండియా చిత్రం 'అజయంతే రందం మోషణం'. ఈచిత్రానికి నూతన దర్శకుడు జితిన్‌లాల్ దర్శకత్వం వహిస్తున్నారు. మూడు యుగాల కథాంశంతో తెరకెక్కుతున్న ఈచిత్రంలో టొవినో మూడు పాత్రల్లో కన్పించనున్నారు.. టైటిల్ క్యారెక్టర్స్ మణియన్, అజయన్, కుంజికే పాత్రలు పోషించ



నున్నారు.. సుజిత్ నంబియార్ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. తాజాగా ఈచిత్రం పూజాకార్యక్రమాలు ఘనంగా జరిగాయి.. అజయంతే రందం మోషణం పాన్ ఇండియన్ చిత్రంగా రూపొందుతోంది. ఈచిత్రం 3డిలో విడుదల కానుంది.. కృతిశెట్టి,. ఐశ్వర్యరాజేష్, సురభి లక్ష్మి కథానాయికలుగా నటిస్తున్నారు.. సౌత్‌ఇండియన్ సెన్సేషన్ కృతిశెట్టికి ఇది తొలి మలయాళ చిత్రం.. యూజిఎం ప్రొడక్షన్స్ సంస్థ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. మేజిక్ ఫ్రేమ్స్ కూడ నిర్మాణంలో పాల్పంచుకోనుంది.. ఈసినిమా కథలో కేరళలోని కలరి అనే మార్షల్ ఆర్ట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఉంది.. ఈచిత్రానికి తమిళ హిట్ మ్యూజిక్ డైరెక్టర్ దీపు నైనాన్ థామస్ సంగీతం అందిస్తున్నారు. యాక్షన్ సీన్స్ ఉన్నందున టొవినో ఇటీవల కలరి విద్యలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.

**మంచి స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటూ, విభిన్న సినిమాలు రూపొందించే నిర్మాత కెకె రాధామోహన్. హీరో ఆది సాయికుమార్ హీరోగా శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌లో ఫణికృష్ణ సిరికి దర్శకత్వంలో ఆయన నిర్మించిన యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ క్రేజీ ఫెలో.. దిగంగన సూర్యవంశీ, మిర్నా మీనన్ హీరోయిన్లు.. అక్టోబర్ 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత కెకె రాధామోహన్ మీడియాతో మాట్లాడారు.**



## అందరూ ఎంజాయ్ చేసే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్:

**ఈచిత్రం దసరా, దీపావళికి మధ్యలో విడుదల అవుతోంది కదా.. ఇది ఎలాంటి సమయం అనుకుంటున్నారు?**

కోవిడ్ కారణంగా ఆగిన చిత్రాలు గత మూడు నెలలుగా వరుసగా రిలీజ్ అవుతున్నాయి.. సెప్టెంబర్‌లో విడుదల చేద్దామని అనుకున్నాం. కానీ చాలా సినిమాలు వరుసలోఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్టోబర్ 14న మంచి డేట్ అన్పించింది.. నవంబర్, డిసెంబర్‌లో కూడ వరుసగా సినిమాలు ఉన్నాయి.. అయితే ప్రస్తుతం ఆడియెన్స్‌ను థియేటర్స్‌కు రప్పించటం పెద్ద సవాల్.. క్రేజీ ఫెలో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. ట్రైలర్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు వైవిధ్యమైన ప్రమోషన్స్ చేస్తున్నాం.. రెండు వెహికిల్స్ తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతున్నాయి.. ప్రతి చోటా ట్రైలర్, సాంగ్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేశాం.. దీంతోపాటు టివి కమర్షియల్, పోస్టరన్స, గూగుల్ యాడ్స్, అన్నిరకాలుగా కూడ జోరుగా ప్రచారం చేస్తున్నాం.. క్రేజీఫెలో మంచి వినోదం ఉన్న చిత్రం.. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తారనే నమ్మకం ఉంది..

**కథలో మీకు నచ్చిన అంశాలు?**

క్రేజీ ఫెలో కథ చాలా బాగుంటుంది.. నేను కథనే బలంగా నమ్ముతాను.. బలమైన కథ ఇది.. నూతన దర్శకుడు ఫణికృష్ణ చెప్పినట్టే చక్కగా తీశారు.. అదికి సరిపడే కథ ఇది. ఆది లుక్ డిఫరెంట్‌గా ఫ్రెష్‌గా ఉంటుంది. ఆది క్యారెక్టర్ చాలా క్రేజీగా కొత్తగా ఉంటుంది.. కథలో చాలా క్యూరియాసిటీ ఉంటుంది. చాలా క్లీన్ సినిమా... యూత్, ఫ్యామిలీ, ఇలా అన్నివర్గాల ప్రేక్షకులు చూసి రెండున్నర గంటపాలు హాయిగా ఎంజాయ్ చేసే సినిమా క్రేజీఫెలో..

**మీ నిర్మాణంలో తృప్తినిచ్చిన చిత్రాలు?**

కథ పరంగా అధినేత నాకు చాలా తృప్తినిఇచ్చింది.. ఏమైయింది ఈ వేళ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. మారుతి లాంటి దర్శకులు ఆ సినిమాతోనే స్ఫూర్తి పొంది సినిమాలు చేశామని చెబుతుంటారు. పంతం సినిమాలో ఇచ్చిన సందేశం కూడ నచ్చుతుంది.. కమర్షియల్‌గా మంచి గుర్తింపు తెచ్చిన చిత్రం. రవితేజ బెంగాల్ టైగర్, బెంగాల్ టైగర్ నిర్మాత అనే గుర్తింపు తెచ్చింది..


**సంగీతం గురించి?**

ఆర్‌ఆర్ ధ్రువన్ ఆప్ కమింగ్ మ్యూజిక్ డైరెక్టర్. చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. 5 పాటలు డిఫరెంట్ వేరియేషన్స్‌లో చేశాడు.. ఆర్‌ఆర్‌ని కూడ చాలా బ్రిలియంట్‌గా చేశాడు.. మ్యూజిక్ విషయంలో తృప్తిగా ఉంది.

**కొత్తగా చేయబోయే చిత్రాలు?**

ప్రస్తుతం ఆయుష్ శర్మతో ఒక హిందీ ప్రాజెక్టు చేస్తున్నాను. ఇంకో రెండు ప్రాజెక్టులు ఫైనల్ చేశాం.. త్వరలోనే వివరాలు తెలియజేస్తాం.

# భర్తకు బుద్ధిచెప్పటానికి చేసిన పోరాటం



సింహా కీలకపాత్రలోనటించిన తాజా చిత్రం 'అమ్ము'.. ఐశ్వర్యలక్ష్మి, నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటించారు.. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటిటిలో ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ట్రైలర్‌ను విడుదల చేశారు.. మంచి భర్త దొరకాలని, అతనితో సంతోకరమైన జీవితాన్ని గడపాలని కలలు గనే మధ్యతరగతి అమ్మాయి అమ్ము... పోలీసు ఆఫీసర్ అయిన రవి (నవీన్ చంద్ర)ను వివాహం చేసుకుంది.. వివాహం అనేది ఒక అద్భుత కత అని నమ్మిన అమ్ము లైఫ్‌లో ఏదీ సరిగ్గా జరగటం లేదు. కొన్నాళ్లపాటు అన్యోన్యంగా కాపురం చేసినప్పటికీ కోపిష్టి పోలీసైన రవికారణంగా గొడవలు స్టార్ట్ అవుతాయి. తన భర్తకు గుణపాఠం చెప్పఆనికి పోలీసు శాఖను ఉపయోగిస్తుంది అమ్ము. అక్టోబర్ 19న అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

# గొప్ప ఉపకారవేతనం అందుకొన్న విద్యార్థిని



ఏడులక్షలమంది పోటీపడ్డ ఎరాస్మస్ మండస్ సెరెనా ఉపకారవేతనాన్ని మనదేశం నుంచి అందుకున్న ఏకైక విద్యార్థిగా ప్రశంసలు అందుకుంటోంది చల్లమల్ల ఇక్షిత.

చిన్నతనం నుంచీ నాకు అణు పరిజ్ఞానం అంటే చాలా ఇష్టం. అబ్దుల్ కలాం కూడా న్యూక్లియర్ ఫిజిక్స్ చదివే అంతటి గొప్పవ్యక్తి అయ్యారని చిన్నతనంలో అనుకొనే దాన్ని. నేను పుట్టి, పెరిగింది హైదరాబాద్‌లోనే. నాన్న వెంకటేశ్వర్లు. ఉస్మానియా యూనివర్సిటీ, పొలిటికల్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్. అమ్మ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రిసెర్చ్ సెంటర్‌లో రిసెర్చ్ అసిస్టెంట్. సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్‌లో చదివేటప్పుడే నాకు సైన్స్‌పై ఇష్టం పెరిగింది. అందుకే ఇంటర్‌తర్వాత.. నోయిడాలోని అమిటీ యూనివర్సిటీలో న్యూక్లియర్ సైన్స్ అండ్ టెక్నాలజీలో బిటెక్ చేశా. 'ఆడపిల్లలని అంత దూరం పంపించడ అవసరమా? ప్రైవేట్ యూనివర్సిటీ అంటే ఖర్చు కదా అన్నారు' తెలిసినవాళ్లు, బంధువులు. కానీ నా ప్రణాళిక నాకుంది. విదేశాల్లో న్యూక్లియర్ ఫిజిక్స్ చదావలన్నా, ఇలాంటి ఉపకారవేతనాలు అందుకోవాలన్నా.. అణు పరిజ్ఞానానికి సంబంధించి ఎంతోకొంత అనుభవం ఉండాలి. అందుకే ఇందులో చేరి రెండో సంవత్సరం నుంచే ఆటమ్స్ ఫర్ పీస్ క్లబ్‌కి ప్రెసిడెంట్‌గా పనిచేశా. చాలామందికి న్యూక్లియర్ ఎనర్జీపైన అపోహలున్నాయి. అది వినాశనానికి దారి తీస్తుందనుకుంటారు. కానీ సంప్రదాయ ఇంధన వనరులు అయిపోతే అణుశక్తినే మనం నమ్ముకోవాలి. దీంతో వైద్యరంగంలోనూ ఎన్నో ప్రయోజనాలు పొందొచ్చు. వీటిపై స్కూల్ పిల్లలకి అవగాహన కలిగిస్తూ ఉండేదాన్ని. గత డిసెంబర్‌లో ఎరాస్మస్ మండస్ ఉపకారవేతనానికి దరఖాస్తు చేసుకున్నా. ప్రపంచవ్యాప్తంగా ఏడు లక్షల మంది న్యూక్లియర్ విభాగంలో పోటీపడ్డారు. ఫిబ్రవరిలో ఇంటర్వ్యూ అయ్యింది. క్లబ్ ప్రెసిడెంట్‌గా నా అనుభవం ఉపయోగపడింది. అలా ఐరోపాలో న్యూక్లియర్ సైన్స్‌లో పిజి చేయడానికి రూ.50లక్షల ఉపకారవేతనం అందింది. ఫ్రాన్స్, ఫిన్లాండ్, స్పెయిన్, ఇటలీ స్లొవేనియా.. దేశాల్లో ఒక్కో సెమిస్టర్ చదువుకొనే అవకాశమూ ఉంది. నచ్చిన అంశంపై ప్రణాళిక ప్రకారం చదవడంవల్లనే ఈ ఉపకారవేతనం అందుకొన్నా. ఈ మొత్తం ప్రణాళికని బిటెక్‌లో చేరడానికంటే ముందే అమ్మానాన్నలకు చెప్పా. దాంతో వాళ్లు కూడా మరోమాట అనకుండా ఓకె చెప్పారు. ఎవరేమన్నా 'మా అమ్మాయికి మేమిచ్చే ఆస్తి డిగ్రీలే' అనేవారు వాళ్లిచ్చిన ధైర్యంతోనే ఈ విజయాన్ని సాధించా. ❑

'అమ్మాయిని అంత దూరం పంపించి చదివించడం అవసరమా? ఆ డబ్బుతో ఘనంగా పెళ్లిచేయొచ్చు!' అన్నారు తెలిసినవాళ్లు. బంధువులు. కానీ న్యూక్లియర్ ఫిజిక్స్‌పై ఆ అమ్మాయికి ఉన్న ఇష్టం అమ్మానాన్నలూ ప్రోత్సహించేలా చేసింది. ఫలితమే ప్రపంచవ్యాప్తంగా

# మర్దనతో మరిన్ని లాభాలు..



**గోరువెచ్చని నూనెతో మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ!** ఈ విధంగా మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా జుట్టు ఎదుగుదల కూడా బాగుంటుంది. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ఇతర లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవడం కూడా తప్పనిసరి. లేదంటే జుట్టు ఎదగడం కాదు కదా.. ఉన్న జుట్టు కూడా వూడిపోతుంది. అందుకే ఆ విలువైన సమాచారం తెలుసుకుందాం..

**కుదుళ్లకు పోషణ అందిస్తూ.** మాడుకు మర్దన చేసేటప్పుడు ఉపయోగించే నూనె జుట్టుకు పోషణనందించే జోజోబా లేదా బాదం వంటిదైతే మంచిది. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు ఎదుగుదల బాగుంటుంది.

**కురులు మెరిసేలా..** నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. చివుర్లు చిట్లడం వంటి సమస్యలను సైతం దూరంగా ఉంచడంలోనూ మసాజ్ ఉపయోగపడుతుంది.

**చుండ్రు రానీయకుండా..** తరచూ మర్దన చేసుకోవడం ద్వారా తలలో చుండ్రు చేరకుండా జాగ్రత్తపడచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా మెరుస్తుంటాయి.

**ముఖం ప్రకాశవంతంగా...** ఏంటీ? తలకు మర్దన చేస్తే ముఖం ఎందుకు ప్రకాశవంతంగా కనిపిస్తుందాని ఆశ్చర్యపోతున్నారా? మాడుకు మృదువుగా మర్దన చేయడం వల్ల ఒత్తిడి తగ్గ రక్తప్రసరణ సక్రమంగా ఉంటుందని చెప్పుకున్నాం కదా! అలాగే తలకు మర్దన చేయడం వల్ల ముఖానికి కూడా రక్తప్రసరణ సవ్యంగా జరిగి మోము కాంతివంతంగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు ..**
- మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనె ఉపయోగించి, ఆ తర్వాత సరిగా శుభ్రం చేసుకోకపోతే తల జిడ్డుగా మారడమే కాదు. కేశ సంబంధిత సమస్యలను కూడా కొనితెచ్చుకున్నట్లు అవుతుంది.
- మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది.
- చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్లు లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే అవి మాడుకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది.

తలకు మర్దన చేసుకున్న తర్వాత ముఖానికి కూడా కాస్త మృదువుగా మసాజ్ చేసుకుంటే మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చు. ❑

# గోడపై మొక్కలు

మొక్కలు పెంచుకోవాలన్నా స్థలాభావం చాలామంది సమస్య! అలాంటి వారు ఎంచుకుంటున్న మార్గం గోడకే మొక్కల్ని పెంచేయడం. వారికి ఉపయోగపడేలా సంస్థలూ గోడకే అత్తుకునేలా వివిధ అమరికల్ని తయారు చేస్తున్నారు. తక్కువ నిర్వహన అవసరమయ్యే మొక్కల్ని వీటిలో పెంచుకోవచ్చు. అనవసర ఖర్చు అనుకుంటే ప్లాస్టిక్ వ్యర్థాలు, వాడని సీసాల్ని అయినా ఇలా వేలాడదీసుకోవచ్చు. గోడకీ అందం, మనకూ మొక్కల్ని పెంచుకునే వీలు. బాగుంది కదూ!















# కాకరతో.. రక్తహీనత దూరం !



కాకరకాయ పేరు చెబితే చాలు కొందరు ముఖం వెగటుగా పెట్టేస్తారు. కానీ దాని వల్ల ఒకగూరే లాభాల గురించి తెలిస్తే ఆశ్చర్యంతో బుగ్గలు నొక్కుకోవాల్సిందే! ఇంటిల్లిపాది ఆరోగ్యాన్నీ సంరక్షిఒంచే ఇల్లాలు వాటి మీద కాస్తంత మక్కువ పెంచుకుంటే ఆ చేదైన కాయలతోనే రుచకరమైన వంటలు చేయొచ్చు. ఇంతకీ అందులో ఉన్న సుగుణాలేంటో చూద్దాం.

- కాకరకాయలో విటమిన్లు, ఐరన్, జింక్, పొటాషియం, కొవ్వు, పీచు, పిండిపదార్థాం అధికంగా ఉన్నందున మంచి పోషకాహారం. అధిక బరువుతో బాధపడే మహిళల పాలిట కాకరకాయ వరం. కొద్ది రోజుల పాటు కాకరకాయ రసం ఒక చెంచా సేవించినట్లయితే బరువు తగ్గుతారు.
- అందచందాలకు మూలం చర్మం. అది ముడతలు పడకుండా, నిగారింపుతో ఉంటే ముప్పావు మార్కులు సంపాదించినట్టే. కాకరకాయ తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా, తేటగా ఉంటుంది. దేశంలో 40 శాతం స్త్రీలు ఎనీమియాతో బాధపడుతున్నట్టు సర్వేల్లో తేలింది. కాకరకాయ తినడం వల్ల హిమోగ్లోబిన్ వృద్ధి చెందుతుంది.
- కాకరకాయలోని యాంటీమైక్రోబియల్, యాంటీ వైరల్ గుణాలు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. పేగుల్లో చేరిన మలినాలు తొలగుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు జీవప్రక్రియ సమయంలో విడుదలయ్యే ఫ్రీ రాడికల్స్‌ను ఇతర ప్రమాదకర సమ్మేళనాలను ఎలాంటి సైడ్ ఎఫెక్టలూ లేకుండా నాశనం చేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.
- . కాలేయానికి మంచిది. మూత్రపిండాల్లో ఉన్న ఇన్‌ఫెక్షన్లు, ఇతర సమస్యలు తొలుగుతాయి. శరీరం డీహైడ్రేట్ కాదు. ఇందులో ఉండే పాలిపెప్టయిడ్-పి, విసైన్ రక్తంలో ఉన్న గ్లూకోజ్ స్థాయిని తగ్గించడంలో దోహదం చేస్తాయి. తరచుగా కాకరకాయ తినడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుంది.
- ఇది యాంటీ హిస్టామిన్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. ఉబ్బసం, బ్రాంకైటిస్, ముక్కులో మంట లాంటి ఇబ్బందులను తొలగిస్తుంది. ఇందులో ఉన్న ఎ-విటమిన్ కళ్లకు మంచిది. చర్మ వ్యాధులు ఉన్నవారికి ఇది దివ్య ఔషధం. గజ్జితో సహా అనేక చర్మ సంబంధ రుగ్మతలను నివారించినట్లుగా పరిశోధనలు తెలియజేస్తున్నాయి. క్యాన్సర్‌కు వ్యతిరేకంగానూ పోరాడుతుంది. ❑

**చెలి చిట్కా**

సన్నగా తరిగిన క్యాలీఫ్లవర్, క్యారెట్ ముక్కల్ని ఉప్పు కలిపిన నిమ్మరసంలో నాన బెట్టండి. కావాలనుకున్నప్పుడు పెరుగన్నంతో పాటు తినచ్చు.



# కురులకు షుగర్, రోజ్‌వాటర్..



ఒత్తిడి, కాలుష్యం కారణంగా బలహీనమైన కురులను దృఢంగా మార్చుకునేందుకు షాంపూ వాడతాం. అయితే వంటింట్లో లభించే చక్కె, తేనె, నిమ్మరసం లేదా రోజ్‌వాటర్‌ను షాంపూలో కొద్దిగా కలిపి తలస్నానం చేస్తే వెంట్రుకలు దృఢంగా, ఆరోగ్యంగా మారతాయి. అదెలాగంటే..

**షుగర్:** షాంపూ చక్కెర మిశ్రమం వెంట్రుకలకు మృదుత్వాన్ని, మెరపును ఇస్తుంది. మాడు మీద మృత కణాలు, మురికి తొలగిస్తుంది. షాంపూలో టీ స్పూన్ షుగర్ వేసి బాగా కలిపి కేశాలకు నెమ్మదిగా మసాజ్ చేసుకోవాలి. తరువాత నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

**రోజ్‌వాటర్ :** షాంపూలో కొద్ది రోజ్‌వాటర్ కలిపి తలస్నానం చేస్తే శిరోజాలు ఆరోగ్యంగా, వేగంగా పెరుగుతాయి. రోజ్‌వాటర్ మాడు పీహెచ్‌ను స్థిరంగా ఉంచి చుండ్రును వదిలిస్తుంది. దాంతో మాడు తాజాగా ఉంటుంది.

# విడాకులు కాదు చికిత్సే పరిష్కారం

**వ్యథ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



ప్రశ్న: నా కోడలు ప్రవర్తన అర్థం కావడం లేదు. నా కొడుకు మీద లేని పోని ఆరోపణలు చేస్తున్నది. అతను ఎవరెవరో అమ్మాయిలతో మాట్లాడుతుంటాడని చెపుతుంది. తాను దగ్గరికి పోగానే ఫోన్ ఆపేసి పక్కకు పోతాడని అంటున్నది. అమ్మాయిలకు వాట్సాప్ మెసేజ్‌లు చేసి తరువాత డిలీట్ చేసేస్తాడని చెప్పింది. అలాగే కొందరు అమ్మాయిలకు ఫోన్ పే ద్వారా డబ్బు పంపుతుంటాడని పలు సార్లు ఆరోపణలు చేసింది. నేను దీనిపై మా అబ్బాయిని వివరణ కోరితే తన భార్య చెప్పేది అన్నీ అబద్ధాలని అంటున్నాడు. కావాల్సి వస్తే తన ఫోన్ కాల్ రికార్డు పరిశీలించుకోమని చెప్పాడు. తన భార్యకు తొలి నుంచి తనపై అనుమానమేనని, రోజు ఏదో ఒకటి ఆరా తీసి వేధిస్తుందని చెప్పాడు. మా అబ్బాయి చెప్పే మాటల్లో నిజం ఉందనిపించి, కోడలిని సున్నితంగా మందలించాను. దీంతో ఆమె అలిగి పుట్టింటికి వెళ్లిపోయింది. పోతూ, పోతూ ఆరు నెలల పసిబిడ్డను తనతోనే తీసుకెళ్లింది. ఆ పాప ఏడవ నెలలోనే బరువు తక్కువగా పుట్టింది. చాలా డబ్బు ఖర్చుపెట్టి బిడ్డను బతికించుకున్నాము. తల్లివద్ద పాలు రావడం లేదు. దీంతో డబ్బాపాలపై ఆధారపడవలసి వస్తోంది. పుట్టింటిలో బిడ్డను సరిగా చూసుకుంటుందో లేదో అన్న భయం కలుగుతున్నది. ఆ విషయం ఫోన్ చేసి మా అబ్బాయి మామకు చెపితే ఆయన చాలా చులకనగా మాట్లాడారు. భార్యా పిల్లలను సరిగా చూసుకోలేని చవటదద్దమ్మ అంటూ మా అబ్బాయిని హేళనగా మాట్లాడారు. మీ మీద పోలీసుస్టేషన్‌లో కేసు పెడతామని భయపెడుతున్నారు. దీంతో మాకు విసుగువచ్చి విడాకులు ఇచ్చేస్తే మంచిదని భావిస్తున్నాము. మా అబ్బాయి ఎం.టెక్ చదివాడు. వయస్సు 28 సంవత్సరాలు. మా కోడలికి 24 ఏళ్లు, బి.టెక్ చదివింది. మా వాడు ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. మా కోడలు ఇంటిలోనే ఉంటుంది. బరువు 35 కిలోలు ఉంది. చాలా తక్కువగా అన్నం తింటుంది. పెళ్లిచూపులప్పుడు ఆ అమ్మాయిని చూసి వద్దన్నాను. అయితే మా వాడు అలా సన్నగా ఉండటమే అందమని వెర్రిమాటలు చెప్పాడు. గర్భం దాల్చినప్పుడు గైనకాలజిస్టు పరీక్షంచి మంచి బలవర్ధక ఆహారం తీసుకోమని సలహా ఇచ్చింది. లేకపోతే కడుపులో పెరిగే బిడ్డ ఆరోగ్యంగా ఉండదని హెచ్చరించింది. అయినా మా కోడలి ఆహారపు అలవాటు, ప్రవర్తనలో మార్పు రాలేదు. దీనివల్లనే నెల తక్కువ బరువు తక్కువ బిడ్డ పుట్టిందని నా భావన. ఆ మాట చెపితే మా వియ్యపువారు వినడం లేదు. పైగా మాపైనే నిందలు వేసి కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. ఈ దశలో ఆమెను మార్చి బాగుచేసి సంసారం కొనసాగించే అవకాశం ఉందంటారా? లేక జీవన భృతి ఇచ్చేసి విడాకులు ఇచ్చి వదిలించుకోవడం మేలంటారా? తెలపండి. **- ఒక సోదరి, గుంటూరు**

**జవాబు:** అమ్మా మీ సమస్య అర్థమయ్యింది. మీ కోడలు శారీరక, మానసిక సమస్యలతో బాధపడుతున్నదని భావించక తప్పదు. సహజంగా 18 ఏళ్ళ దాటిన అబ్బాయిలు అమ్మాయిలు 45 కిలోల కంటే తక్కువ ఉండరు. మీ కోడలు ఈ వయస్సులో 35 కిలోల బరువు ఉందంటే శారీరకంగా బాగలేదనే చెప్పాలి. ఇలా బరువు తక్కువగా ఉన్నవారిలో రక్తహీనత ఉంటుంది. అలసట నీరసం తప్పదు. రుతక్రమంలో తేడాలు ఉంటాయి. గర్భవతుల యితే నెల తక్కువ పిల్లలు పుట్టే అవకాశం ఎక్కువ. అలాగే కోపం, ఆంధోళన, అనుమానం లాంటి మానసిక సమస్యలు తలెత్తవచ్చు. కాగా తక్కువ బరువు ఉండటానికి పలు కారణాలు ఉంటాయి. జన్యు సమస్యలు, జీవ రసాయన చర్యల్లో సమస్యలు ఆహార లేమి లాంటి వాటిని చెప్పవచ్చు. అయితే ఎక్కువ మందిలో అనరొక్సియా నర్వోసా అన్న సమస్య ప్రధాన కారణంగా ఉంటుంది. ఈ సమస్యతో బాధపడేవారు చాల తక్కవగా తింటుంటారు. సన్నగా, బలహీనంగా ఉంటారు. కాబట్టి మీరు అందించిన వివరాలను బట్టి ఆమె తక్కువ బరువు సమస్యతో బాధపడుతున్నదని చెప్పవచ్చు దీనికి సరైన కారణాలు తెలుసుకుని చికిత్స చేయిస్తే సరిపోతుంది. అంతే తప్ప సమస్యపై అవగాహన లేకుండా, చికిత్స చేయించకుండా కేసులు, విడాకులు గూర్చి ఆలోచించడం మంచిది కాదు. మీ రెండు కుటుంబాలకు సన్నిహితుల ద్వారా అమ్మాయి తల్లిదండ్రులను ఒప్పించి ముందు సైకాలజిస్ట్ ద్వారా కౌన్సెలింగ్ చేయించడి. అతను వివిధ పద్ధతుల ద్వారా ఆమెలో సమస్య పట్ల అవగాహన కల్పిస్తారు. దృక్పథం, ప్రవర్తనలో మార్పు తీసుకుని వస్తారు. అలాగే డాక్టరుకు చూపించి శారీరక సమస్యలకు చికిత్స చేయించండి. కౌన్సెలింగ్, చికిత్సతోపాటు చక్కని వ్యాయామాలు లేదా యోగ సాధన చేయించండి. పోషక విలువలుకల ఆహారం సమకూర్చండి. భార్యా భర్తలు అన్యోన్నంగా ఉండే పరిస్థితులను కల్పించండి. విసుక్కోకుండా ఆమెపట్ల ప్రేమ ఆదరణ చూపండి. ఈ సమస్య నుంచి బయటపడి ఆరోగ్యం మెరుగు పడటానికి ఆరు నెలల నుంచి ఏడాది కూడా పట్టవచ్చు. అప్పటి వరకు ఓర్పుగా ఆమెకు చికిత్స కొనసాగించండి. తప్పకుండా మార్పు వస్తుంది. ❑

# ప్రాపంచికమా? ఆధ్యాత్మికమా ?

**ఆధ్యాత్మికం**

**కుటుంబంలో ఒకరు సాయి భక్తులైతే చాలు,** రక్షణ ఆ కుటుంబానికి ఉంటుంది. కాక సాహెబ్ షిరిడీకి వెళ్లి సాయిని దర్శించాడు. పూవును విడిచి తుమ్మెద బయటకురానట్లు కాకా ఇంక బయట ప్రపంచం మరచాడు. ఫకీరు వలలో పడ్డాడని బొంబాయిలో పెద్ద సంచలనం. కాకా సాహెబ్ దీక్షిత్ కనిష్ఠ సోదరుడు సదాశివరావ్ దీక్షిత్. అతను కూడా అన్నవలె న్యాయ శాస్త్ర పట్టభద్రుడు. ప్రాక్టీసు కూడా ప్రారంభించాడు. అతడు 1912లో ఖాండ్వాలో ప్రాక్టీసు చేస్తున్నాడు. అన్న షిరిడీలో ఉన్నాడని తెలిసి, ముంబాయికి వెళ్లి మరల ప్రాక్టీసు పెట్టించేటట్లు చేద్దామని షిరిడీకి వచ్చాడు జనవరి 20, 1912న. అన్నగారిని తిరిగి ప్రాక్టీస్ చేయమని పరిపరి విధముల ప్రాధేయపడినను కాకా సాహెబ్ దీక్షిత్ తమ్ముని మాటలను పెడచెవిని పెట్టాడు. ఇక సదాశివుడు సరాసరి బాబా వద్దకే వెళ్లి అన్ని విషయాలు చెప్పాడు. సాయిబాబా కాకా ఇష్టానికే వదిలి వేశాడు షిరిడీలో ఉండటమా? మానటమా? అనే విషయాన్ని కాక సాహెబ్ సాయి సన్నిధిలో మహత్తును గుర్తించాడు. ఇది ఇలా జరుగుతున్న సమయంలోనే దాదా సాహెబ్ కపర్దే అనే న్యాయవాది పెళ్ళాం బిడ్డలతో షిరిడీకి వచ్చాడు. కాకసాహెబ్‌కు కపర్దేకు అనేక పోలికలున్నాయి. వారిద్దరి వృత్తి ఒక్కటే. ఇద్దరి ఆదాయం నెలకు నాలుగు అంకెలకు పైనే ఉండేది. కపర్దే బాట గంగాధరునికి హితుడు. అదే శాపమైంది. కపర్దేను శిక్షించాలని ప్రభుత్వం కుట్రలు పన్నుతుంటే అతని కుటుంబానికి బాబా రక్షణ ఇచ్చాడు. కాని కపర్దే సాయి నుంచి ఆధ్యాత్మిక శిక్షణను ఎక్కువగా గ్రహించలేక పోయాడు. కారణం ఏ మాత్రం అవకాశం వచ్చినా సాయి నుండి అనుమతి పొంది తిరిగి అమరావతి వెళ్లి తన వృత్తిని కొనసాగించాలని భావించేవాడు. అదే సమయంలో అతనిని ఉచ్చులో బిగించటానికి ఒక సిఐడి షిరిడి వచ్చాడని పర్దేకు తెలియదు. సాయికి తెలుసు. సాయి ఇచ్చే అధ్మాత్మిక సంపదను బళ్లలో తరలింప చేసుకుందామని కాకా సాహెబ్ కోరిక తనను బొంబాయికి తీసుకుపోవటానికి వచ్చిన సదాశి దీక్షిత్ విఫలుడయ్యాడు. తిరిగి ఖాండ్యా పోదామనుకుని సాయిని అనుమతి కోరాడు. 21 జనవరి, 1912న. మరుసటి రోజు పొమ్మన్నారు సాయి. అలాగే చేశాడు జనవరి 22న. సాయి అనుమతితోనే షిరిడీ ప్రవేశం అని తేలింది. సాయి అనుమతితోనే షిరిడీలో ఉండటం గాని, వెళ్లటం గాని జరుగుతుంది. నూటికి నూరు పాళ్లు. ధనానికై తాపత్రయం వద్దు అనే సూచన లభిస్తుంది.



**- యం.పి.సాయినాథ్**




### మన్కడింగ్ ఇకపై రనౌట్

# నిర్లక్ష్యంచూపిస్తే పెనాల్టీలు

## టి20 వరల్డ్‌కప్‌కు ఐసిసి రూల్స్

**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియాలో ఈనెల 16నుంచి టి20 ప్రపంచకప్ ప్రారంభం అవుతున్న తరునంలో ఐసిసి అన్ని జట్లకూ హెచ్చరికలుజారీచేసింది. క్రికెట్‌ప్లేయింగ్ నిబంధనల్లో ఇటీవల మార్పులుజరిపినట్లు గుర్తుచేసింది. మ్యాచ్‌లు ఆడే సమయంలో జట్లు ఆ రూల్స్‌ను గుర్తుంచుకోవాలనిసూచించింది. భారత మహిళాక్రికెటర్ దీప్తిశర్మ చేసిన మన్కడింగ్ వివాదమే ఇందుకు కారణం. రూల్స్‌కు అనుగునంగానే ఇంగ్లండ్ బ్యాటర్‌ను దీప్తి మన్కడింగ్ చేసినా క్రికెటర్లు అసహనం వ్యక్తంచేసారు. దీప్తికి ఐసిసితోపాటు భారత క్రికెటర్లుకూడా అండగానిలిచారు. మన్కడింగ్‌లో బౌలర్ బంతిని విసరకముందే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని బ్యాటర్‌క్రీజును వదిలితే బ్యాటర్‌ను రనౌట్‌చేసేందుక బౌలర్‌కు అధికారం ఉంది. ఇదేమి రూల్స్ క్రీడాస్ఫూర్తికి విరుద్ధం కానేకాదని ఐసిసి స్పష్టంచేసింది. ఇప్పటివరకూ మన్కడింగ్‌గా పరిగణించిన ఈ ఔట్‌చేయడాన్ని ఇకపై రనౌట్‌గా పరిగణిస్తారు. బౌలింగ్‌టీమ్ కేటాయించిన సమయంలోపు నిర్ణీత ఓవర్లను పూర్తిచేయాలి. కానీ బౌలర్లతో చర్చలు, ఫీల్డింగ్ కూర్పుకోసం కెప్టెన్లు ఎక్కువసమయం తీసుకుంటున్నారు. దాంతో మ్యాచ్ టైమ్ వేస్ట్ అవుతోంది. ఈనేపథ్యంలో స్లో ఓవర్‌రేట్ తప్పిదాలకింద జరిమానాలు ఎక్కువయ్యాయి. కానీ జట్లు మారడంలేదు. దాంతోకొత్తరూల్ తెచ్చింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత స్లోఓవర్‌రేట్ తప్పిదాన్ని గుర్తించి శిక్షవేసేవారు. ఇపుడు మ్యాచ్‌ని చివరి ఓవర్‌టైమ్‌కే టీమ్ స్లో ఓవర్‌రేట్ తప్పిదానికి పాల్పడినట్లు తేలితే 30 యార్డ్ సిర్కల్ వెలుపల లాస్ట్ ఓవర్‌లో ఒక ఫీల్డర్‌ను తగ్గిస్తారు. ఇది ఫీల్డింగ్ టీమ్‌కి చివరిలో ఇబ్బంది అవుతుంది. మ్యాచ్ ఏసమయంలో అయినా ఏపరిస్థితుల్లో అయినా కొత్తగా క్రీజులోకి వచ్చే బ్యాటర్‌స్ట్రైక్ తీసుకోవాలి. ఫీల్డర్ క్యాచ్‌పట్టకముందే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని బ్యాటర్ స్ట్రైక్ ఎండ్ బ్యాటర్‌ని పిచ్‌మధ్యలోక్రాస్‌చేసినా సరే కొత్తగా వచ్చే బ్యాటరే స్ట్రైక్‌తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఫీల్డర్ అసందర్భంగా కదిలితే జరిమానా వేస్తారు. బంతినివిసిరేందుకు రన్నప్‌తో వస్తే మైదానంలో ఏఫీల్డర్‌కూడా కదలకూడదు. అలా కదిలినట్లు తేలితే ఫీల్డింగ్ టీమ్‌కు ఐదు పరుగుల పెనాల్టీ విధించి ఆ పరుగులు బ్యాటింగ్ టీమ్ స్కోరుకు కలుపుతారు. బ్యాటర్ ఏవైపునైనా షాట్ ఆడేందుకు బంతిరాకముందే ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తే దానికి తగినట్లుగా ఫీల్డర్ కదలవచ్చు. స్పిన్నర్ బౌలింగ్‌లో బ్యాటర్ స్వీప్ ఆడేందుకు ఆఫ్‌స్టంప్‌లైన్‌పై వెళితే అప్పుడు ఫైన్‌లెగ్‌లోని ఫీల్డర్‌కదిలే వెసులుబాటు ఉంటుంది. అంతే తప్ప అసందర్భంగా కదిలితేమాత్రం పెనాల్టీతప్పదు.

# ఆస్ట్రేలియా టి20 వరల్డ్‌కప్‌కు ముగ్గురుపేసర్లు!



**ముంబయి:** టి20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇప్పటికే మేజర్ టోర్నీకి దూరం కాగా రిజర్వు బౌలర్ దీపక్ చాహర్‌సైతం పొట్టిఫార్మాట్‌లో జరగనున్న ప్రపంచకప్‌కు దూరం అయ్యాడు. భారత్ దక్షిణాఫ్రికా మధ్య వన్డేసిరీస్‌కు ముందు చాహర్ గాయపడ్డాడు. దీనితో ఆతడిస్థానంలో వన్డేసిరీస్‌కు వాషింగ్టన్ సుందర్‌ను ఎంపికచేసారు. చాహర్ గాయపడటంతో ఆతనిస్థానంలో శార్దూల్‌ఠాకూర్‌ను రిజర్వు ఆటగాడిగా ఎంపికచేసారు. బుమ్రాస్థానంలో మహ్మద్‌సిరాజ్, మహ్మద్ షమీల్లో ఒకరుచోటు దక్కించుకోవచ్చని భావిస్తుండగా ఠాకూర్‌తోపాటు వారిద్దరూ గురువారం ఆస్ట్రేలియా బయలుదేరి వెళుతున్నారు. బుమ్రా స్థానంలో షమీని ఎంపిక చేయడం దాదాపుగా ఖాయమైందనిభావించారు. కొవిడ్‌కారణంగా షమీ ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌కు దూరం కాగా దక్షిణాఫ్రికాతో వన్డేసిరీస్‌లో అద్భుత ప్రనదర్శనతో ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచిన హైదరాబాద్‌పేసర్ సిరాజ్ అనూహ్యంగా రేసులోకి వచ్చాడు. దీనితో వీరిద్దరిలో ఒకరిని టి20 ప్రపంచకప్‌కోసం ఎంపికచేయడం కష్టంగా మారింది. ఈనెల 23న పాకిస్థాన్‌తో పోటీపడటంద్వారా టీమిండియా తన టి20 ప్రపంచకప్ జర్నీని ప్రారంభిస్తోంది. అంతకుముందు వెస్ట్రన్ ఆస్ట్రేలియాతో మరోప్రాక్టీస్‌మ్యాచ్‌తోపాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో వామప్‌మ్యాచ్‌లు కూడా ఆడుతుంది.



# 11మందితో బౌలింగ్ చేయించిన జింబాబ్వే కెప్టెన్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌ముంగిట బుమ్రా గాయపడటంతో ఆతని స్థానంలో ఎవరిని ఆడించాలో భారత్ మల్లగుల్లాలుపడుతుంటే టి20 ప్రపంచకప్ కు ముందు జింబాబ్వే జట్టు 11 మంది ఆటగాళ్లతో బౌలింగ్‌చేయించి అందరినీ విస్తుపోయేలాచేసింది. మంగళవారం శ్రీలంకతోజరిగిన వార్మప్‌మ్యాచ్‌లో జింబాబ్వే కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లకు భిన్నంగా ప్రాక్టీస్ మ్యాచ్‌లు సాగుతాయి. వార్మప్ మ్యాచ్‌ల్లో అవసరమైతే బెంచ్‌మీదున్న ఆటగాళ్లుసైతం బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేయవచ్చు. ఈ వెసులుబాటును ఉపయోగించుకున్న ఇర్విన్ 11 మందితో బౌలింగ్‌చేయించాడు. శ్రీలంకతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో జింబాబ్వే కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్, వికెట్‌కీపర్ రెజిస్ చకబవ, టోనీ మున్యోగ, క్లైవ్ మదండే మాత్రమే బౌలింగ్‌చేయలేదు.

మరోవైపు శ్రీలంక జట్టుమాత్రం తమ అత్యుత్తమ ఆటగాళ్లను వార్మప్‌మ్యాచ్‌లో ఆడించింది. 11మందితో బౌలింగ్‌చేయించినా శ్రీలంక బ్యాట్స్‌మాన్‌ను కట్టడిచేయడానికి జింబాబ్వే కష్టపడింది. అంతర్జాతీయ టి20ల్లో అత్యధికమందితో బౌలింగ్‌చేయించిన రికార్డు పపువాన్యూగునియా పేరిట ఉంది. 2019లో బెర్ముడాతోజరిగిన మ్యాచ్‌లో ఆజట్టు 9 మందితో బౌలర్లను ఉపయోగించింది. మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లోజరిగిన ఈ వార్మప్‌మ్యాచ్‌లో శ్రీలంకజట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 188 పరుగులుచేసింది. ఆరుఫోర్లు, మూడు సిక్సులు బాదిన కుశాల్‌మెండిస్ 29 బంతుల్లోనే 54 పరుగులుచేయగా దసన్ షనక 16 నాటౌట్‌గా నిలిచింది. వనిందు హసరంగ 37 నాటౌట్‌గానిలిచాడు. జింబాబ్వేజట్టు గురువారం నమీబియాతోమరోప్రాక్టీస్‌మ్యాచ్ ఆడుతుంది. 17న ఐర్లాండ్‌తో తొలి క్వాలిఫయర్‌మ్యాచ్‌లో ఆఫ్రికన్‌జట్టు తలపడనుంది.

## వీసా సమస్యలతో ఇద్దరు పేసర్లు దూరం?




**న్యూఢిల్లీ:** అస్ట్రేలియాలోజరిగే టి20 ప్రపంచకప్‌కు టీమిండియాకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. గాయాలతో స్టార్‌పేసర్లు జస్‌ప్రీత్‌బుమ్రా, దీపక్‌చాహర్‌లు మెగా టోర్నీకి దూరం కాగా మహ్మద్‌షమీ రాణింపుపై సందేహాలున్నాయి. తాజాగా నెట్‌బౌలర్లుగా ఎంపికైన కశ్మీర్ డైనమైట్ ఉమ్రాన్ మాల్లిక్, కుల్దీప్‌సేన్‌కూడా జట్టుకు దూరం అయ్యారు. వీసా సమస్యలతో ఈ ఇద్దరు బౌలర్లు ఆస్ట్రేలియా విమానం మిస్సయ్యారు. అయితే వారు మళ్లీ వెళతారా లేదా అనేదానిపై స్పష్టతలేదు. ఇప్పటికే ముకేష్ చౌదరి, చేతన్ సకారియాలు నెట్‌బైలర్లుగా భారత జట్టుకు సేవలందిస్తున్నారు. దీపక్ చాహర్‌జట్టునుంచి వైదొలిగినట్లు బిసిసిఐ వెల్లడించింది. ఆతనిస్థానంలో స్పీడ్‌స్టర్ శార్దూల్‌ఠాకూర్‌ను ఎంపికచేసింది. శార్ధూల్ త్వరలో విమానం ఎక్కుతాడు. ప్రస్తుతం పెర్త్‌లో ఉన్న జట్టును కలుస్తాడు. శార్ధూల్‌తోపాటు వెటరన్‌సేస్‌బౌలర్ షమీకూడా ఆసీస్ వెళ్లడం ఖాయమే.

## ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ అదరహో.!



**పెర్త్:** ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌జట్లమధ్య జరిగిన రెండో టి20లో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ బౌండరీ లైన్‌వద్ద సూపర్‌మ్యాన్‌లా గాల్లోకి ఎగిరి తన జట్టుకు నాలుగు పరుగులు ఆదాచేసాడు. బెన్‌స్టోక్స్ విన్యాసం ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. సిక్సర్‌సేవ్‌చేయాలన్న స్టోక్స్ అంకితభావానికి నెటిజన్లు ఫిదాఅయ్యారు. వారెవా స్టోక్స్ అంటూ కితాబునిస్తున్నారు. స్టోక్స్‌పై ప్రశంసలతో సోషల్‌మీడియా హోరెత్తిపోతోంది. నేటితరం క్రికెటర్లలో అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా చెలామణి అవుతున్న బెన్‌స్టోక్స్ బ్యాటింగ్, బౌలింగ్‌లోనే కాకుండా ఫీల్డింగ్‌లోనూ తానే బెస్ట్ అని మరోసారి నిరూపించుకున్నాడు. ఈరోజు ఆసీస్‌తోజరిగిన మ్యాచ్‌లో బ్యాట్‌తోమెప్పించలేకపోయిన స్టోక్స్ 11 బంతుల్లో ఏడు పరుగులు, బౌలింగ్‌లో పది పరుగులకు 1 వికెట్ తీసి అదరగొట్టాడు. స్టోక్స్ ఫీల్డ్‌లో పాదరసంలా కదిలాడు. తానుచేసినపరుగులకంటే ఎక్కువగా సేవ్‌చేసాడు. శామ్‌కరన్‌వేసిన ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో మిచేల్‌మార్ష్‌భారీ షాట్ ఆడాడు. ఆ షాట్ తప్పక బౌండరీ ఆవల పడుతుందని బౌలర్‌తోపాటు అంతా ఫిక్స్ అయ్యారు. క్రీజులో ఉన్న బ్యాటర్లుసైతం ఇలాగే అనుకుని పరుగులుతీసారు. ఈలోపు బౌండరీలైన్‌వద్ద స్టోక్స్ పక్షిలా గాల్లోకి ఎగిరి రోప్‌బయటపడాల్సిన బంతిని లోపలికి నెట్టేసాడు. కళ్లుచెదిరే ఈ విన్యాసంచూసి గ్రౌండ్‌లోని వారంతా నోరెళ్లబెట్టారు.

## రక్తంచిందిన ఫుట్‌బాల్‌మ్యాచ్



**లండన్:** ఫుట్‌బాల్‌మ్యాచ్‌లో ఒక గోల్ ఆటగాడికి రక్తం కారేపరిస్థితి తీవ్రఉత్కంఠకు దారితీసింది. వార్సాలో జరుగుతున్న చాంపియన్‌లీగ్‌లో గ్రూప్ ఎఫ్‌లో రియల్‌మాడ్రిడ్, షాక్తర్ దొనేత్సక్‌లమధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. షాక్తర్‌జట్టు 1:0తో ఆధిక్యంలోనిలిచింది. మరో ఐదునిమిషాలు అదనపు టైమ్ ఇవ్వడంతో రియల్‌మాడ్రిడ్‌గోల్‌కొట్టడానికి ట్రైచేసింది. ఈక్రమంలో 95వ నిమిషంలో రియల్‌మాడ్రిడ్ డిఫెండర్ ఆంటోనియో రూడిగర్ హెడర్‌గోల్‌చేసాడు. అక్కడే ఊహించనిపరిణామం జరిగింది. బంతిని తలతో బలంగా కొట్టేక్రమంలో రూడిగర్ పైకి ఎగరగా అదేసమయంలో షాక్తర్ గోల్‌కీపర్ అనటోలీ ట్రూబిన్ అడ్డుకునే ప్రయత్నంచేసాడు. ఈ ప్రయత్నంలో ట్రూబిన్ తలబాగం రూడిగర్ నుదుటన గట్టిగా గుద్దుకుంది. అయితే అప్పటికే బంతి గోల్‌పోస్టులోకి వెళ్లిపోవడంతో రియల్‌మాడ్రిడ్ షాక్తర్ దొనేత్సక్‌మ్యాచ్‌డ్రాగాముగిసింది. క్వార్టర్స్‌కుచేరామన్న సంతోషంతో రియల్‌మాడ్రిడ్‌సంబరాల్లో ఉంటే జట్టు ఆటగాడు రూడిగర్ మాత్రం తలపగిలి రక్తం కళ్లచూసాడు. అలాగే ట్రూబిన్ తలకి కూడా బలంగానే తగిలింది. దీనితోగ్రౌండ్‌లోనే ఇద్దరూ కాసేపు పడుకున్నారు. తర్వాత రూడిగర్, ట్రూబిన్‌లను ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సచేసారు. ట్రూబిన్ తలచుట్టూ బ్యాండేజి వేసుకోగా రూడిగర్‌మొహానికి 20 కుట్లు పడే ప్రమాదం లేకపోలేదని వైద్యులుతెలిపారు.

# డిసెంబర్‌లోనే ఐఫోన్ 5జి సాఫ్ట్‌వేర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** దేశీయ 5జి సేవలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలనే ఒత్తిడి ఎక్కువైంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని గ్లోబల్ దిగ్గజం ఆపిల్ డిసెంబర్ నాటికి వినియోగదారులకు కావాల్సిన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను అందించనున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇటీవల విడుదలైన ఐఫోన్ 14తో పాటు ఇప్పటికే ఉన్న అన్ని 5జి ఆపిల్ స్మార్ట్‌ఫోన్‌లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అందించనున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుతం జరుగుతున్న 5జి సేవల నాణ్యత, పనితీరు ప్రయోగాలు పూర్తవగానే అప్‌డేట్ చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే బుధవారం ప్రభుత్వం టెలికం కంపెనీలతో పాటు మొబైల్ తయారీ కంపెనీలతో సమావేశం నిర్వహించింది. ఈసమావేశంలో 5జి సేవల కోసం అవసరమైన అప్‌డేట్‌లను వీలైనంత త్వరగా విడుదల చేయాలని



మొబైల్ తయారీ కంపెనీలను ప్రభుత్వం కోరింది. ఇప్పటి వరకు ఆపిల్‌కు చెందిన ఐఫోన్ 12, ఐఫోన్ 13, ఐఫోన్ 14 సిరీస్‌లు, ఐఫోన్ ఎస్‌ఇ ఫోన్‌లు 5జి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఆపిల్ కంపెనీ ఈ ఫోన్‌లను ఎయిర్‌టెల్, జియో 5జి నెట్‌వర్క్ ద్వారా పరీక్షిస్తోంది. టెలికం కంపెనీలు 5జి సేవలను అధికారికంగా ప్రకటించినప్పటికీ, స్మార్ట్‌ఫోన్ తయారీదారులు దేశీయంగా అందుబాటులో ఉన్నటువంటి స్పెక్ట్రమ్ బ్యాండ్‌లలోని తమ పరికరాలు ఎలా పనిచేస్తున్నాయో పరీక్షించాల్సి ఉంటుంది. వినియోగదారులకు అందించే 5జి నెట్‌వర్క్ సేవల్లో ఎలాంటి అంతరాయాలు ఉండవని నిర్ధారించుకోవడానికి సాఫ్ట్‌వేర్‌లలో బగ్‌లను తనిఖీ చేయాల్సి ఉంటుంది. అనంతరం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లో పరిష్కారాలను అందించాలి.

## తగ్గిన ఫేస్‌బుక్ ఫాలోయర్లు

**వాషింగ్టన్, అక్టోబరు 12:** ప్రముఖ సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌లో ఏం జరుగుతోందో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఎన్నడూ లేని విధంగా పలువురు యూజర్లు లక్షలాది మంది ఫాలోయర్లను కోల్పోతున్నారు. సాక్షాత్తు ఫేస్‌బుక్ సిఇఒ ఏకంగా 1.19 కోట్ల ఫాలోయర్లను కోల్పోయారు. ప్రస్తుతం ఆయన ఫాలోయర్ల సంఖ్య 10 వేల కంటే దిగువకు పడిపోయింది.

ప్రముఖ బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ కూడా ఇదే అంశంపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. ఫేక్‌బుక్ సృష్టించిన సునామీలో తనకు చెందిన దాదాపు 9 లక్షల మంది ఫాలోయర్లు కనుమరుగయ్యారని ఆమె అన్నారు. ఒడ్డున




కేవలం 9వేల మంది ఫాలోయర్లు మాత్రమే మిగిలి పోయారని వ్యాఖ్యానించారు. తనకు ఫేస్‌బుక్ కామోడీ అంటే ఇష్టమని అన్నారు. మరోవైపు ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా అధికార ప్రతినిధి దీనిపై స్పందిస్తూ, తమ ఫేస్‌బుక్ ప్రొఫైల్స్‌లో ఫాలోయర్లకు సంబంధించి కొందరు అస్థిరమైన కౌంట్‌ను చవిచూస్తున్నారని చెప్పారు. తాము ఈ సమస్యపై పని చేస్తున్నామని, త్వరలోనే పరిస్థితి సాధారణ స్థితికి వస్తుందని తెలిపారు. జరుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామని అన్నారు.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 124 |
| డ్రెస్డ్ | (Dressed) | 146 |
| విత్ స్కిన్ | (with skin) | 212 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 241 |

## ఇంటెల్‌లో ఉద్యోగాల కోత



**ముంబై, అక్టోబరు 12:** ప్రముఖ సెమీ కండక్టర్ తయారీ సంస్థ ఇంటెల్ ఊహించని నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా పర్సనల్ కంప్యూటర్ మార్కెట్ డిమాండ్ తగ్గడంతో ఆ సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది. బ్లూం బెర్గ్ విడుదల చేసిన జులై రిపోర్ట్‌లో ఇంటెల్ మొత్తం ఉద్యోగులు 1,13,700 మంది పనిచేస్తున్నారు. అయితే తాజాగా పిసి మార్కెట్లో నెలకొన్న ఒడుదుడుకుల కారణంగా ఇంటెల్ 20శాతం మంది ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు, వారిలో సేల్స్, మార్కెటింగ్ బృంద సభ్యులున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఉద్యోగుల తొలగింపుపై ఇంటెల్ నుంచి ఎలాంటి ప్రకటన రాకున్నా, జులై నెలలో ఆ సంస్థ ప్రకటించిన సేల్స్ గణాంకాలే కారణమని మార్కెట్‌నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ దశాబ్ద కాలంలో ఎన్నడూలేని విధంగా ప్రపంచ దేశాల ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్న ద్రవ్యోల్బణం, దీనికితోడు కొనుగోలు సామర్థ్యం తగ్గిపోవడం, స్కూల్స్ ఓపెన్ కావడం, ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోం నుంచి కార్యాలయాల నుంచి విధులు నిర్వహించడం వంటి ఇతర కారణాల వల్ల పిసిల వినియోగం తగ్గిపోయింది.

## వాణిజ్యం

# టెలికం రంగంలోకి అదానీ..

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** భారత కుబేరుడు గౌతమ్ అదానీ మరో రంగంలోకి అడుగు పెడుతున్నారు. దేశంలో పూర్తి స్థాయి టెలికం సర్వీసులు అందించేందుకు అదానీ గ్రూప్ లైసెన్స్ పొందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారంతో జియో, ఎయిర్‌టెల్ కంపెనీల్లో వణుకు పుట్టిస్తోంది. గౌతమ్ అదానీ గ్రూప్ ఇటీవల నిర్వహించిన 5జి స్పెక్ట్రమ్ వేలంలో పాల్గొంది. అదానీ డేటా నెట్‌వర్క్‌లకు యుఎల్ మంజూరు అయిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ సోమవారమే అనుమతి లభించినట్లు వెల్లడించాయి. అయితే జియో, ఎయిర్‌టెల్‌లకు పోటీగా తమ టెలికం నెట్‌వర్క్‌ను పరిచయం చేసే విషయంపై అదానీ గ్రూప్ ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటన చేయకపోవడం విశేషం. తాము రిటైల్ టెలికం సేవలను అందించాలని భావించడం లేదని, తమ ప్రైవేట్ 5జి నెట్‌వర్క్‌ను సెటప్ చేయడానికి స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసినట్లు ఇది వరకు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, ముంబై వంటి ఆరు సర్కిళ్లలో మాత్రమే అదానీ డేటా నెట్‌వర్క్స్, భారత టెలికమ్యూనికేషన్స్ శాఖ నుంచి లైసెన్స్‌ను పొందిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. దాని వల్ల అదానీ కంపెనీ తన నెట్‌వర్క్‌లో సుదూర కాల్స్ చేయడంతో పాటు, ఇంటర్నెట్ సేవలను కూడా అందించడానికి అర్హత పొందింది. అదానీ డేటా నెట్‌వర్క్‌లు యుఎల్ లైసెన్స్ పొందినట్లు టెలికం అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవలి 5జి స్పెక్ట్రమ్ వేలంలో ఎడిఎన్‌ఎల్ 20 యేళ్లకుగాను 400 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను రూ.212 కోట్లకు కొనుగోలు చేసింది. వీటిని కమర్షియల్ యాక్టివిటీస్ కోసం వాడుకుంటామని కంపెనీ అంటోంది. ఇదే సమయంలో రిలయన్స్ జియో 22 సర్కిల్‌ల కోసం 700 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసింది. ఎయిర్‌టెల్ 900 ఎంహెచ్‌జెడ్, 1800 ఎంహెచ్‌జెడ్, 2100 ఎంహెచ్‌జెడ్, 3300



ఎంహెచ్‌జెడ్, 26 జిహెచ్‌జెడ్ ఫ్రీక్వెన్సీలలో వేలంలో 19867.8 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను రూ.88,078 కోట్లకు కొనుగోలు చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై అక్టోబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మాంద్యం అంచనాలు బలపడుతున్న నేపథ్యంలో చమురుకు గిరాకీ తగ్గవచ్చున్న అంచనాలతో బ్రెంట్ బ్యారెల్ క్రూడాయిల్ ధర 94డాలర్లకు దిగివచ్చింది. సెన్సెక్స్ ఉదయం 57,312.49 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 478.59 పాయింట్లు లాభపడి 57,625.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 140.05 పాయింట్లు పెరిగి 17,123.60 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఏసియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డి ఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు పుంజుకున్నాయి. అపోలో మైక్రో సిస్టమ్స్ షేరు ధర ఇంట్రాడేలో 15శాతానికిపైగా పెరిగి 202.95 రూపాయల వద్ద యేడాది గరిష్టానికి చేరింది. భవిష్యత్తులో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలోనే ఈ స్టాక్ పుంజుకుంది. చివరకు 12.96శాతం పెరిగి రూ.200 వద్ద ముగిసింది. ఐడిఎఫ్‌సి లిమిటెడ్, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు షేర్లు ఇంట్రాడేలో ఐదుశాతానికి పైగాపుంజుకుంది. ఐడిఎఫ్‌సి రూ.76.35 వద్ద యేడాది గరిష్టానికి చేరింది. గత మూడు నెలల్లో ఈ స్టాక్ 45 శాతం పెరిగింది. మరోవైపు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు కూడా రూ.55.45 వద్ద యేడాది గరిష్టానికి చేరాయి.



# చైనా నుంచి తయారీ తరలింపుపై ఐఎంఎఫ్ హెచ్చరిక

**చైనా, అక్టోబరు 12:** చైనా నుంచి తయారీని ఇతర దేశాలకు కంపెనీలు తరలిస్తుండడాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) తప్పుబట్టింది. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో చైనా ముఖ్యమైన దేశమని గుర్తు చేసింది. ఇందుకు ఎన్నో సానుకూల కారణాలున్నట్లు తెలిపింది. చైనా సామర్థ్యం, ఉత్పాదకతను తగ్గించే ప్రయత్నాలు ఏవైనా, మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఐఎంఎఫ్‌లో ఆసియా, పసిఫిక్ విభాగం డైరెక్టర్‌గా ఉన్న కృష్ణ శ్రీనివాసన్ పేర్కొన్నారు. చైనాలోని తమ తయారీ వసతులను అమెరికా, యూరప్ దేశాలు ఇతర దేశాలకు తరలిస్తుండడంపై ఎదురైన ప్రశ్నకు శ్రీనివాసన్ ఇలా స్పందించారు. వృద్ధికి వాణిజ్యం అన్నది పెద్ద చోదకం కావచ్చు. కానీ కొంతమంది ప్రజలు వెనకబడి ఉన్నారు. కనుక ప్రజలకు సంబంధించి విధానాల్లో ప్రతి ఒక్కరికీ విజయం అందేలా చేయడం ఎలా? అని ఆలోచించాలి అని సూచించారు. చైనా అనుసరిస్తున్న జీరో కొవిడ్-19 విధానం ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించిందని శ్రీనివాసన్ చెప్పారు. ఈ విధానం నుంచి సురక్షితంగా బయటపడే మార్గాన్ని చైనా గుర్తించాల్సి




ఉంటుందన్నారు. అప్పుడే చైనా ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగాన్ని సంతరించుకుంటుందన్నారు. కరోనా వచ్చిన తర్వాత 2020 నుంచి చైనాలో కఠిన లాక్‌డౌన్‌లు అమలు చేస్తుండడం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.